


మా కలం - సామాన్యుడి బలం

# నంది పత్రిక

జాతీయ తెలుగు దిన పత్రిక

RNI-APTEL/2023/88162


GSTIN 37AMRPM5719R1ZX

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ , ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 4 | సంచిక : 187 | సోమవారం 13- 07 -2026 | పేజీలు : 12 | వెల-3 | No: KNL/3-77(D)/2026-2028


## భారత ఆర్చరీ టీమ్ కు సీఎం చంద్రబాబు అభినందనలు



# విద్యా మాఫియా.. అడ్డేలేదయ్యా..!




ప్రైవేటు స్కూళ్లలో విచ్చలవిడిగా ఫీజుల దందా

కార్పొరేట్ ముసుగులో ముక్కు పిండి వసూళ్లు

జిల్లా లో విచ్చలవిడి దోపిడీ

నంద్యాలబ్యూరో, జులై12(నంది పత్రిక)

ప్రైవేటు, కార్పొరేట్ విద్యా సంస్థలు ఏటా ఫీజులను పెంచుకుంటూ పోతూ నిలువు దోపిడీకి తెరలేపాయి. నంద్యాల జిల్లా కేంద్రం తో పాటు జిల్లా వ్యాప్తంగా లో ఈ విద్యా సంవత్సరం ఫీజుల బాదుడు సామాన్యులకు చుక్కలు చూపిస్తోంది.

జిల్లా లో సుమారు 1000కి పైగా ప్రైవేటు పాఠశాలలు విస్తరించి ఉన్నాయి. వీటిలో దాదాపు లక్ష మందికి పైగా విద్యార్థులు విద్య నభ్యసిస్తున్నారు. పట్టణాల నుంచి గ్రామీణ ప్రాంతాల వరకు విస్తరించిన ఈ పాఠశాలల్లో నాణ్యమైన విద్య, ఏసీ క్లాస్ రూములు, కంప్యూటర్ ల్యాబ్స్ అంటూ రంగురంగుల బ్రోచర్లు, పబ్లిసిటీతో తల్లిదండ్రులను ఆకర్షిస్తున్నాయి. తీరా అడ్మిషన్ కోసం వెళ్తే.. ఫీజుల చార్జ్ చూసి గుండె గుభేల్ మనే పరిస్థితి నెలకొంది.

### తమిళనాడు రాష్ట్రంలో శభాష్

మన రాష్ట్రంలో ఫీజుల దోపిడీకి అడ్డు అదుపూ లేకుండా పోతుంటే, తమిళనాడులో మాత్రం అక్కడి ప్రభుత్వం ప్రైవేటు సంస్థల ఆటకట్టించింది. కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రైవేటు పాఠశా లల్లో అధిక ఫీజుల వసూళ్లకు బ్రేకులు వేస్తూ చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. ప్రతి తరగతికి గరిష్ట ఫీజును ప్రభుత్వమే స్వయం గా ఖరారు చేసింది. ఎల్కేజీ, యూకేజీకి రూ.16,640, 1 నుంచి 5వ తరగతి వరకు రూ. 18,635, 6 నుంచి 8వ తరగతి వరకు

ఎల్కేజీకే రూ. 25 వేలు

హైస్కూల్ కు వస్తే రూ.80 వేల వరకు బాదుడు

పుస్తకాలు, యూనిఫాం పేరిట అదనపు వసూల్

కట్టలేకుంటే ఈఎంఐ ఆంక్షలు.. మధ్య తరగతిపై మోయలేని భారం

అన్నీ తెలిసినా మామూలు నిద్రలో విద్యాశాఖ అధికారులు

మిగతా2లో

## తిరుమల మెట్ల మార్గంలో చిరుత సంచారం



తిరుమల మెట్ల మార్గంలో చిరుత సంచారంపై డిప్యూటీ సీఎం పవన్ సమీక్ష

భక్తుల భద్రతకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశం

చిరుత సంచరించే ప్రాంతాల్లో హనుమాన్ బృందాల మోహరింపు

భక్తులు గుంపులుగా వెళ్లేలా చూడాలని, పొదలు తొలగించాలని సూచన

2లో

## ముంబై వెళ్లి పవన్ కల్యాణ్‌ను పరామర్శించిన సీఎం చంద్రబాబు...



భుజానికి శస్త్రచికిత్స చేయించుకున్న డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

ముంబయి ఆసుపత్రిలో పవన్‌ను పరామర్శించిన సీఎం చంద్రబాబు

పవన్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న ముఖ్యమంత్రి

మూడున్నర గంటల పాటు సాగిన సంక్లిష్టమైన శస్త్రచికిత్స

సినిమా షూటింగుల్లో అయిన పాత గాయాలతో బాధపడుతున్న పవన్

2లో

## ముగిసిన ఎస్.జానకి అంత్యక్రియలు..






ప్రముఖ గాయని, 'గాన కోకిల' ఎస్. జానకి అంతిమ యాత్ర ముగిసింది. ఆదివారం ఆమె అంత్యక్రియలు కర్ణాటక ప్రభుత్వ అధికారిక లాంఛనాలతో జరిగాయి. మైసూరు జిల్లా హెచ్‌డీ కోటె తాలూకాలోని ఆమె వ్యవసాయ క్షేత్రంలో కుటుంబ సభ్యులు, అభిమానుల అశ్రునయనాల మధ్య తుది సంస్కారాలు నిర్వహించారు. జానకమ్మ మనవరాలు అప్సర వైద్యుల తుది కర్మలు జరిపించారు. అంతకుముందు, జానకమ్మ పార్థివదేహాన్ని ప్రజల సందర్శనార్థం మైసూరులోని మహారాజా కాలేజీ గ్రౌండ్స్‌లో ఉంచారు. తమ అభిమాన గాయనిని కడసారి చూసేందుకు అభిమానులు, సినీ, రాజకీయ

మైసూరులో ప్రభుత్వ లాంఛనాలతో ఎస్. జానకి అంత్యక్రియలు

హెచ్‌డీ కోట తాలూకాలోని ఫామ్‌హౌస్‌లో ముగిసిన అంతిమ సంస్కారాలు

మహారాజా కాలేజీ గ్రౌండ్స్‌లో పార్థివదేహానికి నివాళు లర్పించిన ప్రముఖులు

వేలాదిగా తరలివచ్చి కన్నీటి వీడ్కోలు పలికిన అభిమానులు

2లో

## రాష్ట్రంలో కుల, మత చిచ్చుకు వైసీపీ కుట్ర

2లో




రాజకీయ లబ్ధి కోసం వైసీపీ కుల, మత ఘర్షణలు సృష్టిస్తోందని ఆరోపణ

విజయవాడ ఘటన వెనుక ప్రతిపక్షం కుట్ర ఉందన్న జనసేన ఎమ్మెల్యే వంశీ

సనాతన ధర్మంపై నటుడు ప్రకాశ్ రాజ్ వ్యాఖ్యలను ఖండించిన ఎమ్మెల్యే

విభజన రాజకీయాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచన

హిందూ సంప్రదాయాలపై కుట్రల గురించి విచారణ జరపాలని డిమాండ్

## విజయవాడలో ఏడు ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులు అగ్నికి ఆహుతి



విజయవాడ ఆటోనగర్‌లో భారీ అగ్నిప్రమాదం

అగ్నికి ఆహుతైన ఏడు ప్రైవేట్ బస్సులు

మెకానిక్ షెడ్‌లో మొదలైన మంటలు

ప్రాణనష్టం జరగకపోవడంతో ఊపిరి పీల్చుకున్న అధికారులు

ఘటనపై కేసు నమోదు చేసి పోలీసుల దర్యాప్తు

2లో

## సీఎం రేవంత్‌పై వ్యాఖ్యలు.. గుంటూరులో వైసీపీ నేత నాగార్జున యాదవ్ అరెస్ట్

వైసీపీ అధికార ప్రతినిధి నాగార్జున యాదవ్ అరెస్ట్

గుంటూరులోని ఆయన నివాసంలో అదుపులోకి తీసుకున్న తెలంగాణ పోలీసులు

సీఎం రేవంత్‌రెడ్డిపై టీవీ డిబేట్‌లో చేసిన వ్యాఖ్యలే కారణమని సమాచారం

రేవంత్‌ను "జొమాటో డెలివరీ బాయ్" అంటూ తీవ్ర విమర్శలు

2లో



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేశారన్న ఆరోపణల నేపథ్యంలో వైసీపీ అధికార ప్రతినిధి నాగార్జున యాదవ్‌ను తెలంగాణ పోలీసులు అరెస్ట్ చేశారు.

## షాబాద్ ఆరు హత్యల కేసు.. కిరాతకుడు రాజ్‌కుమార్ ఆచూకీపై వీడని సస్పెన్స్!



షాబాద్‌లో ఆరుగురిని హత్య చేసిన నిందితుడు రాజ్‌కుమార్ పరారీ

ఆత్మహత్య చేసుకోలేదని, రైలెక్కి పారిపోయాడని నిర్ధారించిన పోలీసులు

నిందితుడి కోసం 10 ప్రత్యేక బృందాలతో ముమ్మర గాలింపు

ఫిర్యాదులపై నిర్లక్ష్యం వహించినందుకు షాబాద్ ఎస్సై సస్పెన్షన్

పోక్సో కేసులో కక్ష పెంచుకునే ఈ ఘోరానికి పాల్పడినట్లు వెల్లడి

2లో

రంగారెడ్డి జిల్లా షాబాద్‌ను ఉలిక్కిపడేలా చేసిన ఆరుగురి వరుస హత్యల కేసులో నిందితుడు రాజ్‌కుమార్ ఆచూకీ ఇప్పటికీ లభించలేదు. అతను ఆత్మహత్య చేసుకుని ఉంటాడన్న అనుమానాలను పటాపంచలు చేస్తూ, పక్కా ప్రణాళికతోనే రైలెక్కి పారిపోయాడని పోలీసులు ప్రాథమిక నిర్ధారణకు వచ్చారు.

## విశాఖకు జగన్.. గల్లంతైన మత్స్యకారుల కుటుంబాలను పరామర్శించనున్న వైసీపీ అధినేత

ఈ నెల 14న విశాఖకు వెళ్లనున్న జగన్

బోటు ప్రమాదంలో గల్లంతైన మత్స్యకారుల కుటుంబాలకు పరామర్శ

ప్రభుత్వ వైఫల్యంపై తీవ్రస్థాయిలో మండిపడ్డ వైసీపీ నేతలు

సీఎం, డిప్యూటీ సీఎం మౌనంపై వైసీపీ విమర్శలు

ప్రమాదం నుంచి బయటపడిన మత్స్యకారుడితోనూ జగన్ భేటీ



వైసీపీ అధినేత జగన్ విశాఖపట్నంలో పర్యటించనున్నారు. ఇటీవల సముద్రంలో జరిగిన పడవ ప్రమాదంలో గల్లంతైన ఆరుగురు మత్స్యకారుల కుటుంబాలను ఆయన పరామర్శించనున్నారు. ఈ నెల 14వ తేదీన జగన్ పర్యటన ఖరారైంది.

2లో

# విద్యా మాఫియా... అడ్డెలేదయ్యా...!







రూ.20,635, 9 నుంచి 10వ తరగతి వరకు రూ.22,965 లు ఫీజు విధించింది. తమిళనాడు ప్రభుత్వ నిర్ణయంపై అక్కడ ప్రజల నుంచి, తల్లిదండ్రుల నుంచి శభాష్ అంటూ ప్రశంసలు వెల్లువెత్తు తున్నాయి.

**పుస్తకాల రూపంలో మరో దోపిడీ** కేవలం ఫీజులుతోనే ఈ దందా ఆగడం లేదు. పాఠశాల యాజమాన్యాలు నిర్దేశించిన దుకాణాలు లేదా స్కూల్లోనే పుస్తకాలు, నోటు పుస్తకాలు, బెల్టులు, డైరీలు, యూనిఫారం కొనాలనే నిబంధనలు విధి స్తున్నాయి. మార్కెట్లో రూ.2 వేలు పలికే పుస్తకాల సెట్ ను ఇక్కడ రూ.5 వేల నుంచి రూ.20 వేల వరకు విక్రయిస్తూ అదనపు లాభాలు ఆర్జిస్తున్నాయి. రెగ్యులర్ ఫీజులు ఒక ఎత్తయితే, వారు విధించే నిబంధనలు తల్లిదండ్రులను మానసిక క్షోభకు గురిచేస్తున్నాయి. యాజమాన్యాలు చెప్పిన తేదీ లోపు ఫీజులు చెల్లించకుంటే విద్యార్థులను క్లాసుల బయట నిలబెట్టడం, హాల్ టికెట్లు ఆపేయడం వంటి చర్యలకు పాల్పడుతున్నారు.

**ఫీజుల పోరు..** తమిళనాడులో అమలువుతున్న ఫీజుల జీవో ఇప్పుడు మన జిల్లా లో సోషల్ మీడియా వేదికపై ట్రెండ్ అవుతోంది. వాట్సాప్, ఫేస్బుక్, ఎక్స్ వేదికగా తల్లిదండ్రులు, విద్యావంతులు తమిళ నాడు నిర్ణయాన్ని షేర్ చేస్తూ.. 'తమిళనాడు రాష్ట్రంలో సాధ్యమైనప్పుడు మన దగ్గర ఎందుకు సాధ్యం కాదు?' అంటూ పాలకులను సూటిగా ప్రశ్నిస్తు న్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, ఉన్నతాధికారులు స్పందించి ప్రైవేటు పాఠశాలల్లో ఫీజుల దోపిడీని అరికట్టేలా కఠినమైన చట్టాన్ని తీసుకురావాలని సామాన్య ప్రజలు కోరుతున్నారు.

**ఎల్కేజీకే రూ.25 వేలా..?** ప్రైవేటు పాఠశాలల్లో ఫీజుల మాయాజాలం ఏ స్థాయిలో ఉందో క్షేత్రస్థాయి పరిశీలనలో ఈ లెక్కలను చూస్తే అర్ధమవుతుంది. ఎల్కేజీకి నుంచి యూకేజీకి రూ.15,000 నుంచి రూ.25,000లు, 1వ తరగతి నుంచి 5వ తరగతి వరకు 20,000 నుంచి రూ.50,000లు, 6 నుంచి 10వ తరగతి వరకు 5.25,000 నుంచి 5.80,000 వసూళ్లు చేస్తున్నారని తల్లిదండ్రులు వాపోతున్నారు. ఇవి కేవలం ట్యూషన్ ఫీజులు మాత్రమేనంటున్నారు. ఇది కాకుండా స్కూల్ డెవలప్మెంట్ ఫండ్, డిజిటల్ క్లాస్ రూమ్స్ ఫీజు, అడ్మిషన్ ఫీజు, ప్రాక్టికల్ ఫీజు అంటూ రకరకాల పేర్లతో అదనంగా గుంజుతున్నారు.

**చోద్యం చూస్తున్న విద్యాశాఖ** ఫీజుల నియంత్రణకు చట్టాలు, జీవోలు ఉన్నప్ప టికీ విద్యాశాఖ అధికారులు మాత్రం 'మామూలు' నిద్రలో మునిగిపోయారు. ప్రైవేటు స్కూళ్ల నుంచి అందుతున్న అండదండల వల్లే తనిఖీలు చేయడానికి అధికారులు వెనకడుగువేస్తున్నారనే విమర్శలు బలంగా ఉన్నాయి. ప్రైవేటు పాఠశాలల ప్రతినిధులు, అధికారులు సిండికేట్గా మారి ఈ అక్రమ వసూళ్లకు పాల్పడు తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. తల్లిదండ్రులు ఫిర్యాదులు చేసినా పట్టించుకునే నాథుడే కరువయ్యారు.

**ఫీజులు నియంత్రించాల్సిందే.. --బందెల. ఓబులేసు, విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకులు** ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేస్తే ఉపేక్షిం చేది లేదు. దీనిపై విద్యాశాఖా " ధికారులు పర్యవేక్షణ ఎప్పటిక ప్పుడు చేసి నిరుపేద తల్లిదండ్రులకు న్యాయం చేయాల్సిన భాధ్యత ఎంతైనా ఉంది. తమిళనాడు రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటైన అక్కడ ఫీజులపై నియంత్రించింది. ఇక్కడ కూడా అలాంటిదే అమలు చేస్తే తల్లితండ్రులకు పెద్ద శమనం కలుగుతుంది.

**బిడ్డల భవిష్యత్తు కోసం తప్పట్లేదు. -- శేఖర్ విద్యార్థి తండ్రి దేవనగర్, నంద్యాల.**

కుటుంబ పోషణ కోసం ఆటో నడిపి జీవనం సాగిస్తున్నా. ఇంత కష్టపడుతున్నది పిల్లల కోసమే. అందుకే బిడ్డల భవిష్యత్తు కోసం కష్టమైనా అధిక ఫీజులు చెల్లించి ప్రైవేటు స్కూళ్లలో చదివిస్తున్నాం. గడిచిన ఏడాది కన్నా ఈ విద్య సంవత్సరంలో ఫీజులు పెంచారు. కాస్త తగ్గిస్తే భారం తగ్గుతుంది.




## షాబాద్ ఆరు హత్యల కేసు..

నిందితుడిని పట్టుకునేందుకు సుమారు 10 ప్రత్యేక బృందాలను రంగంలోకి దింపి, గాలింపు చర్యలను ముమ్మరం చేశారు. ఘోర హత్యాకాండకు పాల్పడిన తర్వాత రాజ్కుమార్ తన తండ్రికి ఫోన్ చేసి చనిపోతానని చెప్పడంతో అతను ఆత్మహత్య చేసుకుని ఉండవచ్చని మొదట భావించారు. అయితే, నందిగామ సమీపంలో నిందితుడి కారును, మొబైల్ సిగ్నల్ను పోలీసులు గుర్తించారు. అక్కడి సీసీటీవీ ఫుటేజ్ను పరిశీలించగా, అతను కారును వదిలేసి నందిగామ రైల్వే స్టేషన్ వైపు వెళ్లినట్లు స్పష్టమైంది. దీంతో రైల్వే స్టేషన్లోని దృశ్యాలను విశ్లేషిస్తున్న పోలీసులు, అతను ఆత్మహత్య చేసుకోలేదని, తప్పించుకునేందుకే రైలు మార్గాన్ని ఎంచుకున్నాడని తేల్చారు.

**పోలీసుల నిర్లక్ష్యమే కొంపముంచిందా?** ఈ దారుణానికి పోలీసుల నిర్లక్ష్యమే కారణమని బాధితుల కుటుంబ సభ్యులు, స్థానికులు తీవ్రంగా ఆరోపిస్తున్నారు. గతంలో ఓ మైనర్ బాలికను వేధించిన కేసులో పోక్సో చట్టం కింద అరెస్టయిన రాజ్కుమార్, జైలు నుంచి విడుదలయ్యాక కక్ష పెంచుకున్నాడు. 'మీ అంతు చూస్తా' అంటూ బాధితుల కుటుంబాన్ని బెదిరించాడు. ఈ విషయంపై వారు స్థానిక పోలీసులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని కన్నీరుమున్నీరవుతున్నారు. "అతడే భయపడుతున్నాడు. మీరేం కంగారు పడొద్దు" అని కేసు దర్యాప్తు అధికారి అయిన ఎస్సై రమేశ్ తేలిగ్గా తీసిపారేసినట్లు బాధితులు వాపోతున్నారు. వారి ఫిర్యాదులను తీవ్రంగా పరిగణించని కారణంగానే శనివారం ఈ ఘోరం జరిగిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిందితుడు మొదట బాలిక, ఆమె తల్లి, నానమ్మను దారుణంగా నరికి చంపి, ఆ తర్వాత తన భార్య, ఇద్దరు పిల్లలను కూడా హతమార్చాడు. ఈ ఆరోపణల నేపథ్యంలో విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించినందుకు షాబాద్ ఎస్సై రమేశ్ను ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనర్ తరుణ్ జోషి తక్షణమే సస్పెండ్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం నిందితుడు ఏ రైలు ఎక్కాడు, ఎక్కడికి పారిపోయాడనే కోణంలో పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు.

## విశాఖకు జగన్.. గల్లంతైన మత్స్యకారుల కుటుంబాలను పరామర్శించనున్న వైసీపీ అధినేత

ఈ పర్యటన వివరాలను వైసీపీ విశాఖ జిల్లా అధ్యక్షుడు కేకే రాజు ఆదివారం వెల్లడించారు. జూలై 14న ఉదయం 10:30 గంటలకు జగన్ విశాఖపట్నం విమానాశ్రయానికి చేరుకుంటారని, అక్కడి నుంచి నేరుగా దక్షిణ నియోజకవర్గంలోని జబ్బరుపేటకు వెళ్లి గల్లంతైన మత్స్యకారుల కుటుంబాలను ఓదార్చుతారని తెలిపారు. ప్రమాదం నుంచి ప్రాణాలతో బయటపడిన కరి చిన్నాతో పాటు అతని కుటుంబ సభ్యులతోనూ జగన్ మాట్లాడతారని చెప్పారు. ఈ సందర్భంగా కేకే రాజు రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. తీరానికి కేవలం 8 నాటికల్ మైళ్ల దూరంలో ప్రమాదం జరిగినా, సహాయక బృందాలు ఘటనా స్థలానికి చేరడానికి 20 గంటల సమయం పట్టిందని ఆరోపించారు. కోస్ట్ గార్డ్, నేవీ, మెరైన్ పోలీసు, మత్స్య, రెవెన్యూ శాఖల మధ్య సమన్వయ లోపం కారణంగానే ఆరుగురు మత్స్యకారులు గల్లంతయ్యారని అన్నారు.గల్లంతైన వారి ఆచూకీ లభించకముందే రెస్క్యూ ఆపరేషన్ను నిలిపివేయడాన్ని ఆయన తప్పుబట్టారు. జిల్లాకు చెందిన హోం మంత్రి అనిత బాధితులను పరామర్శించకపోవడం దారుణమన్నారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రులు లోకేశ్, అచ్చెన్నాయుడు ఈ విషాదంపై మౌనంగా ఉన్నారంటూ విమర్శించారు. జూలై 4న గంగవరం తీరానికి 10 నాటికల్ మైళ్ల దూరంలో ఏడుగురు మత్స్యకారులతో వెళ్లిన మర పడవ బోల్తా పడిన విషయం తెలిసిందే. వీరిలో ఒకరు ప్రాణాలతో బయటపడగా, ఆరుగురి ఆచూకీ లభించలేదు. నాలుగు రోజుల పాటు నేవీ, కోస్ట్ గార్డ్ గాలింపు చర్యలు చేపట్టినా ఫలితం లేకపోవడంతో ఆపరేషన్ను నిలిపివేశారు. రాష్ట్ర ప్రభుత్వం గల్లంతైన వారి కుటుంబాలకు రూ. 10 లక్షల చొప్పున పరిహారం ప్రకటించింది.

## హైదరాబాద్ జూబ్లీహిల్స్లో ఫెరారీ కారు బీభత్సం

హైదరాబాద్లోని సంపన్నులు నివసించే జూబ్లీహిల్స్ ప్రాంతంలో ఆదివారం తెల్లవారుజామున ఓ లగ్జరీ కారు బీభత్సం సృష్టించింది. వేగంగా దూసుకొచ్చిన ఫెరారీ కారు అదుపుతప్పి ఓ అపార్ట్మెంట్ గేటును బలంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో ఎవరికీ గాయాలు కాలేదని, అయితే కారులో ఉన్నవారు దానిని అక్కడే వదిలేసి పరారయ్యారని అధికారులు తెలిపారు. ఫిలింనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జూబ్లీహిల్స్ రోడ్ నంబర్ 5లో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఫోర్ట్ వ్యూ అపార్ట్మెంట్స్ గేటును కారు ఢీకొట్టడంతో అది పూర్తిగా ధ్వంసమైంది. సుమారు రూ. 3.50 కోట్లకు పైగా విలువ చేసే ఫెరారీ రోమా కారు ముందు భాగం కూడా నుజ్జునుజ్జయింది. ప్రమాదం జరిగిన వెంటనే డ్రైవర్, అందులోని ఇతర వ్యక్తులు అక్కడి నుంచి పారిపోయారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. మద్యం మత్తులో అతివేగంగా, నిర్లక్ష్యంగా నడపడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని ప్రాథమికంగా అనుమానిస్తున్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. కారులో ఎంతమంది ఉన్నారనేది తెలుసుకునేందుకు సమీపంలోని సీసీటీవీ ఫుటేజీని పరిశీలిస్తున్నారు.

## పైసా కొట్టు, డైలాగ్ పట్టు... ప్రకాశ్ రాజ్ వీడియో పోస్ట్ కు బండ్ల గణేశ కౌంటర్

నటుడు ప్రకాశ్ రాజ్పై సినీ నిర్మాత బండ్ల గణేశ్ సోషల్ మీడియా వేదికగా కౌంటర్ ఇచ్చారు. తనపై విమర్శలకు ప్రకాశ్ రాజ్ ఇవాళ ఒక వీడియో పోస్ట్ చేశారు. దీనిపై బండ్ల గణేశ్ తనదైన శైలిలో స్పందించారు. ప్రకాశ్ రాజ్ వ్యాఖ్యల్లో నిజాయతీ లేదని, అవి ఎవరో రాసిచ్చిన స్క్రిప్ట్ లా ఉన్నాయని ఎద్దేవా చేశారు. వివరాల్లోకి వెళితే.. "ప్రశ్నించే గొంతుల మీద తప్పుడు ప్రచారం చేస్తున్న వాళ్ళకి నా సమాధానం" అంటూ ప్రకాశ్ రాజ్ నేడు ఓ వీడియోను ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశారు. తనపై వస్తున్న విమర్శలు, తప్పుడు ప్రచారాలపై ఆయన ఆ వీడియోలో స్పందించారు. ఈ పోస్టుపై బండ్ల గణేశ్ ఘాటుగా స్పందించారు. ప్రకాశ్ రాజ్ను ఉద్దేశిస్తూ, "ఎవరితోనో ట్వీట్ రాయించుకుని వచ్చి పోస్ట్ చేయడం కాదు. మాట్లాడటం అంటే సినిమాల్లో రాసిచ్చిన డైలాగ్ను తెలుగు డబ్బింగ్ చెప్పినట్టుగా కాదు. ప్రజలతో మాట్లాడే మాట హృదయం నుంచి రావాలి. అప్పుడే ప్రజలు నమ్ముతారు. ప్రజల మనసు గెలవాలంటే స్క్రిప్ట్ కాదు... నిజాయతీ కావాలి, తమ్ముడూ!" అని వ్యాఖ్యానించారు. అంతటితో ఆగకుండా, "పైసా కొట్టు... డైలాగ్ పట్టు! ప్రకాశ్ రాయ్ అలియాస్ ప్రకాశ్ రాజ్, ఫ్రమ్: కర్ణాటక" అంటూ మరో వ్యంగ్యాస్త్రం సంధించారు.

## కళ్ల ముందే ఘోరం.. వియత్నాం బోటు ప్రమాదంపై ప్రత్యక్ష సాక్షుల కథనం

వియత్నాంలో జరిగిన ఘోర పడవ ప్రమాదంలో 15 మంది భారతీయులు ప్రాణాలు కోల్పోయారు. ఈ విషాదం నుంచి ప్రాణాలతో బయటపడిన వారు ఆ భయానక క్షణాలను గుర్తుచేసుకున్నారు. కళ్ల ముందే మృత్యువును చూశామని, అసలు ప్రమాదం ఎలా జరిగిందో వివరించారు. శనివారం మధ్యాహ్నం స్థానిక కాలమానం ప్రకారం 1:30 గంటల సమయంలో ఈ దుర్ఘటన జరిగింది. ఫు క్విక్ ద్వీపానికి సమీపంలోని ఓ చిన్న ద్వీపం నుంచి బయల్దేరిన 300-400 మీటర్ల దూరంలోనే స్పీడ్బోట్ బోల్తా పడింది. "ప్రమాదం జరిగినప్పుడు తామంతా ఫొటోలు తీసుకుంటున్నాం. స్పందించేలోపే అంతా జరిగిపోయింది. అందరం ప్రాణభయంతో కేకలు వేశాం" అని ప్రాణాలతో బయటపడ్డ గుంటూరుకు చెందిన ఆశిష్ కుమార్ తెలిపారు. సముద్రంలోకి కొంత దూరం వెళ్లాక ఒక్కసారిగా ఓ పెద్ద కెరటం బోటును బలంగా తాకిందని తమిళనాడుకు చెందిన మురుగరాజ్ అనే బాధితుడు వివరించారు. ఆ దెబ్బకు బోటు కుడివైపునకు పూర్తిగా ఒరిగిపోయింది. దీంతో ప్రయాణికులంతా ఒకరిపై ఒకరు పడిపోయారు. "బోటు వేగంగా మునిగిపోతుండటంతో ఎలాగోలా కిటికీలోంచి బయటపడి, బోటు రెయిలింగ్ను పట్టుకుని ప్రాణాలు కాపాడుకున్నాను" అని ఆయన తెలిపారు. భారీ కెరటాలు, బోటులో పరిమితికి మించి ప్రయాణికులు ఉండటం వల్లే క్షణాల్లో ఈ ఘోరం జరిగిందని మరో బాధితుడు నిర్మల్ కుమార్ అభిప్రాయపడ్డారు.ప్రమాద సమయంలో బోటులో 32 మంది భారతీయ పర్యాటకులు, నలుగురు స్థానిక సిబ్బందితో కలిపి మొత్తం 36 మంది ఉన్నారు. వీరిలో 21 మందిని సహాయక బృందాలు రక్షించాయి. ప్రమాదం జరిగిన 5 నిమిషాల్లోనే రెస్క్యూ బృందాలు అక్కడికి చేరుకున్నాయని బాధితులు తెలిపారు. మృతుల్లో 10 మంది తమిళనాడు, ముగ్గురు ఆంధ్రప్రదేశ్, ఇద్దరు కేరళకు చెందిన వారుగా గుర్తించారు. ప్రముఖ మొబైల్ ఫోన్ల సంస్థ 'లావా' తమ డీలర్లు, డిస్ట్రిబ్యూటర్ల కోసం ఈ ట్రిప్ను ఏర్పాటు చేసింది. సేల్స్ టార్గెట్లు పూర్తి చేసిన వారికి బహుమతిగా ఈ విహారయాత్రను ప్రకటించింది. వియత్నాంలోని ఫు క్విక్ ద్వీపం అందమైన బీచ్లకు, పగడపు దిబ్బలకు ప్రసిద్ధి చెందిన పర్యాటక ప్రాంతం. ఈ ఘటనపై లావా మొబైల్స్ సంస్థ స్పందించింది. వియత్నాంలోని భారత రాయబార కార్యాలయంతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నామని తెలిపింది. మృతుల కుటుంబాలకు అండగా ఉంటామని, మృతదేహాలను వీలైనంత త్వరగా స్వదేశానికి తరలించేందుకు కృషి చేస్తున్నామని ప్రకటించింది. ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళ రాష్ట్ర ప్రభుత్వాలు కూడా కేంద్రంతో సమన్వయం చేసుకుంటూ అవసరమైన చర్యలు తీసుకుంటున్నాయి.



## తిరుమల మెట్ల మార్గంలో చిరుత సంచారం

తిరుమల అలిపిరి నడక మార్గంలో చిరుత సంచరిస్తున్న నేపథ్యంలో, భక్తుల భద్రత విషయంలో అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఏపీ ఉపముఖ్యమంత్రి, అటవీ పర్యావరణ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ అధికారులను ఆదేశించారు. యాత్రికుల ప్రశాంతతకు ఎలాంటి భంగం వాటిల్లకుండా తక్షణమే పటిష్ట చర్యలు చేపట్టాలని ఆయన స్పష్టం చేశారు. అలిపిరి కాలినడక మార్గంలోని దొరసాని మండపం వద్ద చిరుత సంచరించిన విషయాన్ని అధికారులు పవన్ కల్యాణ్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై తక్షణమే స్పందించిన ఆయన, భక్తుల భద్రతకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని నిర్దేశించారు. అటవీ శాఖ, టీటీడీ అటవీ విభాగం, విజిలెన్స్ అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు. చిరుత సంచారం ఉన్న ప్రాంతాల్లో ప్రత్యేక శిక్షణ పొందిన 'హనుమాన్' (ఎ.ఆ.చీ.ఖ.వీ.ఆ.చీ.) బృందాలను అప్రమత్తం చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. "భక్తులను నిరంతరం అప్రమత్తం చేయాలి. సున్నితమైన ప్రాంతాల్లో దట్టంగా పెరిగిన పొదలను తొలగించి, మార్గం స్పష్టంగా కనిపించేలా చర్యలు చేపట్టాలి. యాత్రికులు గుంపులు గుంపులుగా వెళ్లేలా అవగాహన కల్పించాలి. చిరుత సంచారం వార్తలతో భక్తులు ఆందోళనకు గురికాకుండా, వారికి భరోసా కల్పించేలా భద్రతా ఏర్పాట్లు ఉండాలి" అని ఆయన పేర్కొన్నారు.

## ముంబై వెళ్లి పవన్ కల్యాణ్ను పరామర్శించిన సీఎం చంద్రబాబు...

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నేడు ముంబై వెళ్లి ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ను పరామర్శించారు. కుడి భుజానికి శస్త్రచికిత్స చేయించుకున్న పవన్ కల్యాణ్, ప్రస్తుతం ముంబయిలోని కోకిలాబెన్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. కొద్దిసేపటి క్రితం ఆసుపత్రికి చేరుకున్న చంద్రబాబు, పవన్ కల్యాణ్తో మాట్లాడి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ పర్యటనలో మంత్రులు అనగాని సత్యప్రసాద్, నాదెండ్ల మనోహర్, నారాయణ కూడా పాల్గొన్నారు. పవన్ కల్యాణ్ చాలాకాలంగా భుజం నొప్పితో ఇబ్బంది పడుతున్నారు. సినిమా షూటింగుల సమయంలో అయిన పాత గాయాలు ఇప్పుడు తీవ్రం కావడంతో ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారు. ఇటీవలి ఎన్నికల ప్రచార సమయంలో కూడా తీవ్రమైన నొప్పిని భరిస్తూనే ఆయన కూటమి తరఫున ప్రచారం నిర్వహించారు. ముంబయిలోని కోకిలాబెన్ ఆసుపత్రిలో వైద్యుల బృందం పవన్ కల్యాణ్కు సుమారు మూడున్నర గంటల పాటు శస్త్రచికిత్సను విజయవంతంగా పూర్తి చేసింది. ఇటీవలే సైనస్ సమస్యకు కూడా ఆయన ఆపరేషన్ చేయించుకున్న విషయం తెలిసిందే. తాజాగా భుజం శస్త్రచికిత్స అనంతరం పవన్ కల్యాణ్ కోలుకుంటున్నారు.

## రాష్ట్రంలో కుల, మత చిచ్చుకు వైసీపీ కుట్ర

ఆంధ్రప్రదేశ్లో కుల, మతాల మధ్య విద్వేషాలు సృష్టించి రాజకీయ లబ్ధి పొందేందుకు వైసీపీ ప్రయత్నిస్తోందని జనసేన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ధ్వజమెత్తారు. సమాజంలోని వివిధ వర్గాల మధ్య విభజన తీసుకురావడమే లక్ష్యంగా వైసీపీ అడుగులు వేస్తోందని ఆయన విమర్శించారు.విశాఖపట్నం దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యుడు వంశీకృష్ణ మీడియాతో మాట్లాడుతూ.. ఇటీవల విజయవాడలో చోటుచేసుకున్న ఓ ఘటన వెనుక ప్రతిపక్ష పార్టీ కుట్ర దాగి ఉందని ఆరోపించారు. ప్రజా సంక్షేమంతో పాటు సనాతన ధర్మ పరిరక్షణకు జనసేన పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని ఆయన ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు. ఇదే క్రమంలో వైసీపీ నేత అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా తప్పుబట్టారు. సనాతన ధర్మంపై నటుడు ప్రకాశ్ రాజ్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ, ఆయనపై తెలుగు చలనచిత్ర పరిశ్రమ తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. హిందూ సంప్రదాయాలను లక్ష్యంగా చేసుకుని జరుగుతున్న కుట్రలపై సమగ్ర విచారణ చేపట్టాలని కోరారు. విశాఖపట్నంలోని కాలుష్య సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని వంశీకృష్ణ వివరించారు. ఇటువంటి విభజన రాజకీయాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తగిన సమయంలో ప్రజలే వారికి తగిన గుణపాఠం చెబుతారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## ముగిసిన ఎస్.జానకి అంత్యక్రియలు..

ప్రముఖులు వేలాదిగా తరలివచ్చారు. భారతీయ సంగీతానికి ఆమె చేసిన సేవలను గౌరవిస్తూ, పూర్తి ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహిస్తున్నట్లు కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్ ప్రకటించారు.వయో సంబంధిత అనారోగ్యంతో బాధపడుతున్న 88 ఏళ్ల జానకి, శనివారం మైసూరులోని అపోలో ఆసుపత్రిలో గుండెపోటుతో తుదిశ్వాస విడిచిన సంగతి తెలిసిందే. ఆరు దశాబ్దాలకు పైగా సాగిన తన అద్భుత ప్రస్థానంలో తెలుగు, తమిళం, కన్నడ సహా 20కి పైగా భాషల్లో 48,000కు పైగా పాటలు పాడి ఆమె చరిత్ర సృష్టించారు. ఆమె విశిష్ట గాత్రానికి నాలుగు జాతీయ పురస్కారాలు కూడా లభించాయి. జానకి మృతి పట్ల ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, సంగీత దర్శకుడు ఇళయరాజా సహా దేశవ్యాప్తంగా పలువురు ప్రముఖులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఆమె భౌతికంగా దూరమైనా, తన గాత్రంతో ఎప్పటికీ జీవించే ఉంటారని అభిమానులు భావోద్వేగానికి గురయ్యారు.

## విజయవాడలో ఏడు ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులు అగ్నికి ఆహుతి

నగరంలోని ఆటోనగర్లో ఆదివారం మధ్యాహ్నం భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో ఏడు ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులు పూర్తిగా కాలి బూడిదయ్యాయి. మరమ్మతుల కోసం మెకానిక్ షెడ్లో నిలిపి ఉంచిన బస్సులకు మంటలు అంటుకోవడంతో ఈ ప్రమాదం జరిగింది.వివరాల్లోకి వెళితే, ఆటోనగర్లోని ఓ మెకానిక్ షెడ్లో మరమ్మతుల కోసం ఒక బస్సును నిలిపారు. ఆ బస్సులో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. చూస్తుండగానే పక్కన పార్క్ చేసి ఉన్న మిగతా ఆరు బస్సులకు కూడా మంటలు వేగంగా వ్యాపించాయి. పెద్ద ఎత్తున అగ్నికీలలు ఎగిసిపడటాన్ని గమనించిన స్థానికులు వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు.సమాచారం అందుకున్న వెంటనే మూడు ఫైర్ ఇంజన్లు ఘటనా స్థలానికి చేరుకున్నాయి. అగ్నిమాపక సిబ్బంది తీవ్రంగా శ్రమించి మంటలను అదుపులోకి తెచ్చారు. ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం లేదా గాయాలు జరగకపోవడంతో అధికారులు, స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. అయితే, ఏడు బస్సులు పూర్తిగా దగ్ధమవడంతో భారీ ఆస్తి నష్టం వాటిల్లింది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. అగ్నిప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. షార్ట్ సర్క్యూట్ కారణంగా ప్రమాదం జరిగిందా లేక మరేదైనా కారణం ఉందా అనే కోణంలో విచారణ జరుపుతున్నారు.

## సీఎం రేవంత్పై వ్యాఖ్యలు..

ఆదివారం నాడు ఆంధ్రప్రదేశ్లోని గుంటూరులో ఉన్న ఆయన నివాసానికి వెళ్లిన పోలీసులు, ఆయన్ను అదుపులోకి తీసుకున్నారు.వివరాల్లోకి వెళితే, సీఎం రేవంత్ రెడ్డిని ఉద్దేశించి నాగార్జున యాదవ్ చేసిన కొన్ని వ్యాఖ్యలపై కేసు నమోదైంది. ఈ కేసుకు సంబంధించి దర్యాప్తు చేస్తున్న తెలంగాణ పోలీసులు ఆదివారం గుంటూరుకు చేరుకున్నారు. నాగార్జున యాదవ్ను అరెస్ట్ చేస్తున్నట్లు ఆయన కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు.అనంతరం, తమ వివరాలను, అరెస్ట్ సమాచారాన్ని స్థానిక నల్లపాడు పోలీస్ స్టేషన్కు తెలియజేస్తామని చెప్పి ఆయన్ను తమతో తీసుకెళ్లారు. ఒక రాష్ట్రానికి చెందిన రాజకీయ నేతను, మరో రాష్ట్ర పోలీసులు వచ్చి అరెస్ట్ చేయడం చర్చనీయాంశంగా మారింది.. ఇటీవల ఒక టీవీ ఛానల్ చర్చా కార్యక్రమంలో నాగార్జున యాదవ్, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై తీవ్ర విమర్శలు చేశారు. రేవంత్ రెడ్డిని 'జొమాటో డెలివరీ బాయ్' అని సంబోధిస్తూ, ఆయన జీవోలను కూడా సరిగా చదవరని ఆరోపించారు. ఎమ్మెల్యేగా కూడా రేవంత్ సమర్థంగా పనిచేయలేదని వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యల కారణంగానే ఆయనపై కేసు నమోదై, అరెస్ట్ జరిగినట్టు తెలుస్తోంది. ఈ విషయాన్ని తెలంగాణ కాంగ్రెస్ కూడా నిర్ధారించింది.

# నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక



**నంద్యాల బ్యూరో, జులై 11(నంది పత్రిక):-** జిల్లా ప్రజల సమస్యలను సత్వరంగా పరిష్కరించి, ప్రజలకు ప్రభుత్వ సేవలను మరింత సమర్థవంతంగా అందించాలనే లక్ష్యంతో నేడు జిల్లా వ్యాప్తంగా "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం జిల్లా కలెక్టరేట్‌తో పాటు అన్ని రెవెన్యూ డివిజన్ కార్యాలయాలు, మండల పరిషత్ కార్యాలయాలు మరియు మున్సిపల్ కార్యాలయాల్లో ఒకేసారి నిర్వహించబడుతుందని తెలిపారు. కార్యక్రమాన్ని ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం వరకు నిర్వహించనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజలు తమ సమస్యలకు సంబంధించిన వినతిపత్రాలను నేరుగా అధికారులకు సమర్పించవచ్చని, ఆన్‌లైన్‌లో కూడా ఫిర్యాదులు నమోదు చేసుకునే అవకాశం కల్పించబడిందని తెలిపారు. సమర్పించిన అర్జీల పరిష్కార స్థితిని అదే వెబ్‌సైట్‌లో లేదా టోల్ ఫ్రీ నంబర్ 1100 ద్వారా తెలుసుకోవచ్చన్నారు. అర్జీదారులు తమ సమస్యలకు సంబంధించిన వినతులను ముందుగా మండల, డివిజన్ లేదా మున్సిపల్ స్థాయి కార్యాలయాల్లో సమర్పించి, అక్కడ పరిష్కారం కాని అంశాలను మాత్రమే జిల్లా స్థాయి ప్రజా సమస్యల పరిష్కార వేదిక దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ సూచించారు. జిల్లా కేంద్రంలో ఉదయం 9:30 గంటలకు ప్రారంభమయ్యే కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరై ప్రజల వినతులను స్వీకరించి, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.

## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక రద్దు.



**తిరుపతి బ్యూరో చీఫ్ జూలై 12 మంది పత్రి** ప్రత్యేక ఓటర్ల సవరణ ( ఎస్ ఐ ఆర్) ప్రక్రియ నేపథ్యంలో ప్రతి సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించే డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాలను రద్దు చేస్తున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ (ఎఫ్.ఏ. సి) శారదా దేవి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. నగరపాలక సంస్థ అధికారులు, సిబ్బంది ప్రత్యేక ఓటర్ల సవరణ( ఎస్ ఐ ఆర్) ప్రక్రియలో ఉండడం వాపన నగరపాలక సంస్థ కార్యాలయంలో జూలై 13వ తేది సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక, డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమం రద్దు చేశామని తెలిపారు. ప్రజలు సహకరించాలని కమిషనర్ (ఎఫ్.ఏ.సి) శారదా దేవి ఆ ప్రకటనలో తెలియజేశారు.

## నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ చేస్తున్న కర్నూలు పోలీసులు.

### చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండండి.



**కర్నూల్ సిటీ నంది పత్రిక** కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాల మేరకుజిల్లాలోనేరనియంత్రణ , శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసు అధికారులు అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలలో రౌడీ షీటర్లకు , నేరచరిత్ర గలవారికి , చెడు నడత కలిగిన వ్యక్తులకు కౌన్సిలింగ్ నిర్వహించారు.సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. చట్ట వ్యతిరేకకార్య కలాపాలలో పాల్గొంటే తప్పనిసరిగా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీసు అధికారులు హెచ్చరించారు.




## ఇరాన్ లో కీలక పరిణామం...

ఇరాన్ కొత్త సుప్రీం లీడర్ మొజ్తబా ఖమేనీ ఎట్టకేలకు ప్రజల ముందుకు రానున్నారు. తన తండ్రి, దివంగత సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ స్మారకార్థం జులై 23న టెహ్రాన్‌లో నిర్వహించనున్న కార్యక్రమంలో ఆయన పాల్గొంటారని అధికారిక వర్గాలు వెల్లడించాయి. సుప్రీం లీడర్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత మొజ్తబా బహిరంగంగా కనిపించనుండటం ఇదే తొలిసారి కావడంతో ఈ పరిణామంపై ప్రపంచవ్యాప్తంగా తీవ్ర ఆసక్తి నెలకొంది.

## మంగళగిరి పానకాల నరసింహస్వామి హైదరాబాద్ నుంచి వచ్చిన మహిళ మీద. అసభ్యంతరంగా మాట్లాడిన అర్చకుడు.





**నంది ప్రతినిధి, జూన్ 12వ తారీకు, వైఎస్ఆర్ కడప జిల్లా.** . హైదరాబాద్ నగరవాసి పిల్లల యొక్క సురేష్ మరియు జానకి అనే మహిళ. పిల్లల ముక్కు తీర్చుకోడానికి వస్తే లక్ష్మీనరసింహస్వామి మంగళగిరిలో ఉన్నటువంటి. రఘువీర్ శర్మ అనేటువంటి అర్చకుడు ఒక మహిళను దుర్భాషలాడాడు. మనము హిందూ దేవాలయాలకు వెళ్ళినప్పుడు ఒక నడుస్తారు ఒక నడవలేరండి అయితే వారికి ఒక మనిషిని తోడుగా తీసుకో తీసుకొస్తున్నాం ఎందుకురా అంటే వయసు మీరు నటువంటి వృద్ధులు వయోవృద్ధులు అందరు వస్తూ ఉంటారు. ఆ తల్లిదండ్రులు పిల్లల యొక్క మొక్కుబడి తీర్చుకోవడానికి అనేక కష్టములు పడుతూ ప్రయాణాలు చేసి ఇక్కడ బయలుదేరి వచ్చారు కనీసము ఘర్షణానికి రెండు సెకండ్లు కూడా స్వామివారిని చూడనికుండా అర్చకుడు మాట్లాడడం ఇది ఎంతవరకు సమంజసం అండి అని ఆ మహిళ ఆవేదన వ్యక్తపరిచారండి కంప్లైంట్ ఇస్తే మేము తగు చర్యలు తీసుకుంటామని అన్నారు అంటే ఏంటి యొక్క ఎండోమెంట్ డిపార్ట్మెంట్ ఇంత దారుణంగా ఉందా అని నేను అనుకుంటున్నాను. ఏమండీ మహిళా ని చూడకుండా అర్చకులు లాగే పారిపోవడం ఎంతవరకు ధర్మం ఇది ఎండోమెంట్ డిపార్ట్మెంట్ పానకాల నరసింహస్వామి ఆలయ నిర్వాహకులు

## తైక్వాండో బెల్ట్ టెస్ట్ విజయవంతంగా నిర్వహణ.



**బేతంచెర్ల జులై 12 ( నందిపత్రిక ).** బేతంచెర్ల పట్టణంలోని శేషారెడ్డిఉన్నత పాఠశాల నందు ఆదివారం నాడు నిర్వహించిన తైక్వాండో బెల్ట్ టెస్ట్ విజయవంతంగా పూర్తయింది. ఈ పరీక్షలో వివిధ బెల్ట్‌లకు చెందిన విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ నైపుణ్యాలను ప్రదర్శించారు. పరీక్షలో ప్రాథమిక కిక్స్, పంచ్‌లు, పూమ్సే, స్వీయ రక్షణ పద్ధతులు మరియు క్రమశిక్షణను పరిశీలించి విద్యార్థుల ప్రతిభను అంచనా వేశారు. అర్హత సాధించిన

(1).మెహరిన్-ఎల్లోబెల్ట్,
(2).మోహిత్-గ్రీన్, (3 ).అయేషా -గ్రీన్,(4).జితేంద్ర -గ్రీన్-1, (5).శశాంక్ -గ్రీన్-1, (6).జయరామ్ -గ్రీన్-1, (7).ప్రహల్లాధ-బ్లూబెల్ట్, (8).నోయల్-బ్లూబెల్ట్(,9).షైనీ - బ్లూ బెల్ట్,(10).జైప్రతీక్ - బ్లూ బెల్ట్ 1,(11).కుశాల్ - బ్లూ బెల్ట్ 1, (12).ప్రశాంతి వల్లి - బ్లూ బెల్ట్, (13).రుత్విక్ సాయి - రెడ్ బెల్ట్ ఈ విద్యార్థులు సాధించారు.ఈ సందర్భంగా పరీక్షను విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన తల్లిదండ్రులు,విద్యార్థులు మరియు నిర్వాహకులకు మాస్టర్ బి.వెంకటేశ్వర్లు అమచర్ తైక్వాండో సెక్రటరీ మరియు కోచ్ నాగన్న హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. విద్యార్థులు భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. అలగే రాయలసీమ దక్షిణ జోన్ రైల్వే కోడూరులో జరిగే పోటిలలో పాల్గొని పతకాలు సాధించాలని తెలిపారు.ఈ బెల్ట్ టెస్ట్ కి సీనియర్ బి.కీర్తన ఫస్ట్ డాన్ బ్లాక్ బెల్ట్ జాతీయ రిఫరీ బెల్ట్ ఎగ్జామినర్ పాల్గొన్నారు.

# రజకుల సంక్షేమానికి తెలుగుదేశం ప్రభుత్వం కట్టుబడి ఉంది





### గుత్తి పట్టణంలో ఘనంగా నిర్వహించిన రజక ఆకాంక్ష సభలో పాల్గొన్న కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ

**కర్నూల్ సిటీ నందిపత్రిక** అనంతపురం జిల్లా గుత్తి పట్టణంలోని విరూపాక్షి ఫంక్షన్ హాల్‌లో రజక కార్పొరేషన్ చైర్‌పర్సన్ సావిత్రి అధ్యక్షతన రజక ఆకాంక్ష సభ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా గుడిసె ఆది కృష్ణమ్మ మాట్లాడుతూ, రజక సామాజిక వర్గం రాష్ట్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తోందని అన్నారు. వారి సంక్షేమం, ఆర్థిక అభివృద్ధి, సామాజిక పురోగతి కోసం కూటమి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యతతో పనిచేస్తోందని తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ అన్ని వర్గాల ప్రజలకు సమాన న్యాయం అందించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ప్రభుత్వం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు.రజకుల ఉపాధి అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, కార్పొరేషన్ ద్వారా అందించే అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని, ప్రతి అర్హ కుటుంబానికి ప్రభుత్వ ఫలాలు చేరేలా పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు. రజక కార్పొరేషన్ చైర్‌పర్సన్ సావిత్రి మాట్లాడుతూ, రజకుల సమస్యల పరిష్కారం, సంక్షేమం మరియు అభివృద్ధే కార్పొరేషన్ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రతి లబ్ధిదారునికి చేరవేయడానికి నిరంతరం కృషి చేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, రజక సంఘ నాయకులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, యువతతో పాటు పెద్ద సంఖ్యలో రజక సోదరులు పాల్గొని సభను విజయవంతం చేశారు.



# జూలై 14 లోపు ఓటును నమోదు చేసుకోండి

### రెండు చోట్ల ఓటు ఉంటే జైలు శిక్ష తప్పదు
### ఓటరు నమోదు గడువు ముగిస్తోంది : నంద్యాల ఓటర్లకు టిడిపి నాయకుడు ఎన్ఎండి ఫయాజ్ పిలుపు



**నంద్యాల సిటీ బ్యూరో జూలై 12 ( నంది పత్రిక )** నంద్యాల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ మాట్లాడుతూ నంద్యాల నియోజకవర్గ ప్రజలకు ఓటరు నమోదు ప్రక్రియ (ఎస్ఐఆర్ - స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ముగియడానికి కేవలం రెండు రోజులు మాత్రమే సమయం ఉందని అన్నారు.జూలై 14వ తేదీ చివరి రోజు కావడంతో, ఓటర్లు వెంటనే తమ ఓటు నమోదు ప్రక్రియను పూర్తి చేయాలని కోరారు. ఓటర్లు తమ నివాస ప్రాంతంలోని బూత్ లెవల్ ఆఫీసర్లను (బిఎల్ఓ) సంప్రదించి, ఫామ్ నింపి సకాలంలో అప్‌లోడ్ చేయాలని ఆయన సూచించారు. రెండు ఓట్లు కలిగిన వ్యక్తులు పట్టణ లేదా గ్రామీణ ప్రాంతాలలో ఎక్కడ ఓటు నమోదు చేసుకోవాలో ఓటర్లు ముందుగానే నిర్ణయించుకోవాలని, ఒకే వ్యక్తి రెండు చోట్ల ఓట్లు కలిగి ఉండటం చట్టరీత్యా నేరమని, దీనికి ఒక సంవత్సరం జైలు శిక్ష పడే అవకాశం ఉందని హెచ్చరించారు. ఓటరు వివరాల్లో స్పెల్లింగ్ తప్పులు లేదా ఇతర మార్పులు ఏవైనా ఉంటే, చివరి నిమిషం వరకు వేచి చూడకుండా వెంటనే సరిచేసుకోవాలని కోరారు. మరణాలు లేదా ఇతర ప్రాంతాలకు వలస వెళ్లడం వల్ల ఓటర్ల సంఖ్య తగ్గే అవకాశం ఉన్నందున, ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. చివరగా, ప్రజలందరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవడం ప్రజాస్వామ్యంలో అత్యంత ముఖ్యమైనదని, కావున వెంటనే ఈ ప్రక్రియను పూర్తి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# ప్రతి ఒక్కరూ ప్రజా సేవలో భాగస్వాములు కావాలి:





### కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు

**కర్నూల్ సిటీ నంది పత్రిక** ప్రతి ఒక్కరూ ప్రజా సేవలో భాగస్వాములు కావాలని ఎంపీ బస్తిపాటి నాగరాజు సూచించారు.మాంటిస్సోరి విద్యాసంస్థల స్వర్ణోత్సవం సందర్భంగా నగర శివారులోని మాంటిస్సోరి ఇండస్ పాఠశాలలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిభిరం తో పాటు ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎంపీ నాగరాజు మాట్లాడుతూ రక్తదానం చేయడం ద్వారా అత్యవసర పరిస్థితుల్లో ఉన్న ఒకరి ప్రాణాన్ని కాపాడిన వారవుతారన్నారు.. ఇక మాంటిస్సోరి విద్యాసంస్థల వారు 50 ఏళ్లుగా విలువలతో కూడిన విద్యను అందిస్తుందని, తన కుమారుడు ఈ విద్యాసంస్థలలోనే చదువుతున్నాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలు ప్రైవేట్ విద్యా సంస్థల అధినేతలు, రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్.గోవింద రెడ్డి, డి.ఎస్పీ మహబూబ్ బాషా తదితరులు పాల్గొన్నారు...

## బేతంచెర్ల మండల సర్వ సభ్య సమావేశం.

**బేతంచెర్ల జులై 12 ( నంది పత్రిక ).** బేతంచెర్ల మండల సర్వ సభ్య సమావేశము13/7/2026 సోమవారం (నేడే) ఉదయయం 11 గంటలకు మండల పరిషత్ కార్యాలయంనందు మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు ( ఎంపీపీ ) బుగ్గన నాగభూషణం రెడ్డి అధ్యక్షతన నిర్వహించ బడును.కనుక మండల ప్రాదేశిక నియోజక వర్గ సభ్యులు, ప్రజా ప్రతినిధులు,,గ్రామ పంచాయితీ ప్రత్యేక అధికారులు మరియు వివిధ శాఖల మండల స్థాయి అధికారులు తప్పక హాజరు కావలయునని బేతంచెర్ల మండల అభివృద్ధి అధికారి ఎం. ఫజుల్ రహిమాన్ ప్రకటన ద్వారా ఆదివారం నాడు తెలియ జేశారు.





# గానకోకిల ఎస్. జానకి అమరత్వానికి చిత్ర రూపం..

### బ్లాక్ పెన్సిల్‌తో అద్భుత స్కెచ్ గీసిన వెలుగోడు యువకుడు



**వెలుగోడు, జులై 12 (నంది పత్రిక):** భారతీయ సంగీత ప్రపంచంలో తన మధుర గాత్రంతో కోట్లాది మంది అభిమానుల హృదయాల్లో నిలిచిపోయిన 'గానకోకిల' ఎస్. జానకమ్మ (ఎస్. జానకి) మరణం సంగీత లోకానికి తీరని లోటని వెలుగోడు పట్టణానికి చెందిన ప్రముఖ చిత్రకారుడు కళ్యాణ్ అన్నారు. జానకమ్మకు నివాళిగా ఆయన ఒక అద్భుతమైన చిత్రాన్ని గీశారు.కేవలం బ్లాక్ పెన్సిల్ ఉపయోగించి, దాదాపు 3 గంటల పాటు నిరంతరాయంగా శ్రమించి జానకమ్మ నిలువెత్తు రూపాన్ని, ఆమె ముఖంలోని ప్రశాంతతను, చిరునవ్వును కళ్లకు కట్టేలా కళ్యాణ్ ఈ స్కెచ్‌ను రూపొందించారు. ఈ సందర్భంగా చిత్రకారుడు కళ్యాణ్ మాట్లాడుతూ.. "జానకమ్మ పాడిన పాటలు ఎప్పటికీ అమరమైనవి. ఆమె మన భౌతికంగా దూరం కావడం అత్యంత బాధాకరం. ఒక కళాకారుడిగా ఆమెపై ఉన్న గౌరవంతో, అభిమానంతో ఈ చిత్రాన్ని గీసి నా నివాళులు అర్పిస్తున్నాను" అని తెలిపారు. బ్లాక్ పెన్సిల్‌తో ఆయన గీసిన ఈ చిత్రం చూసే వారిని ఎంతగానో ఆకట్టుకుంటోంది. జానకమ్మకు చిత్రరూపంలో నివాళులర్పించిన కళ్యాణ్‌ను పట్టణ ప్రముఖులు, కళాభిమానులు అభినందించారు.

# నేడు కర్నూలు జిల్లా కలెక్టరేట్ లో 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' కార్యక్రమం రద్దు

### కర్నూలు జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి




**నంది పత్రిక కర్నూలు బ్యూరో** జిల్లాలో (సోమవారం) నిర్వహించాల్సిన 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' (పిజిఆర్ఎస్) కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం జిల్లాలో ఓటర్ల జాబితా సవరణకు సంబంధించి ప్రత్యేక నిరంతర పరిశీలన (ా×= – స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ప్రక్రియ కొనసాగుతోందని వివరించారు. ఈ కీలకమైన విధుల్లో జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులు మరియు సిబ్బంది నిమగ్నమై ఉన్నందున ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. ఈ నెల 13న (సోమవారం) జిల్లా కేంద్రంతో పాటు అన్ని డివిజన్, మండల కార్యాలయాల్లోనూ పిజిఆర్ఎస్ కార్యక్రమం జరగదని కలెక్టర్ స్పష్టం చేశారు. అందువల్ల జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రజలు, అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి సోమవారం నాడు కలెక్టరేట్‌కు , ఇతర ప్రభుత్వ కార్యాలయాలకు గానీ అర్జీలు ఇచ్చేందుకు రావద్దని విజ్ఞప్తి చేశారు. ప్రజలు ఈ మార్పును గమనించి అధికారులకు సహకరించాలని కలెక్టర్ కోరారు.

# జూలై 14న తలపెట్టిన ఫ్యాప్టో ధర్నాను విజయవంతం చేయండి:: కర్నూలు జిల్లా ఫ్యాప్టో





**కర్నూల్ సిటీ నందిపత్రిక** జూలై 14న ఉదయం 9 గంటలకు కర్నూలు జిల్లా పరిషత్ కార్యాలయం నుంచి ర్యాలీ మరియు 10 గంటల నుండి కర్నూలు జిల్లా కలెక్టరేట్ ఎదుట పికెటింగ్ జయప్రదం జయ ప్రదం చేయాలి అని రాష్ట్ర ఫ్యాప్టో కో చైర్మన్ మరియు కర్నూలు జిల్లా ఫ్యాప్టో ఇంచార్జి ప్రకాశ్ రావు,కర్నూలు జిల్లా ఫ్యాప్టో చైర్మన్ ఎం. మధుసూదన్ రెడ్డి మరియు కర్నూలు జిల్లా సెక్రటరీ జనరల్ భాస్కర్ ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. ఉదయం 9 గంటలకు కర్నూలు జిల్లా పరిషత్తు నుంచి ర్యాలీగా బయలుదేరి కలెక్టర్ కార్యాలయం చేరుకొని అక్కడ శాంతియుతంగా పికెటింగ్ నిర్వహించాలని, ఈ కార్యక్రమానికి ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునివ్వడమైనది. ఆర్థిక పరమైన డిమాండ్ల పరిష్కారం కొరకు చేసే ఈ ఉద్యమం లో ప్రతి ఒక్క ఉపాధ్యాయులు మరియు ఉద్యోగులు పాల్గొనవలసిన అవసరం ఉంది అని లేని పక్షం లో ఉద్యోగ మరియు ఉపాద్యాయ లోకం నకు పెద్ద ఎత్తున నష్టం వాటిల్లుతుందని వారు తెలియచేశారు.ఈ ఉద్యమం లో ప్రస్తుతం ఫ్యాప్టో సభ్య సంఘాలు ఐన యు టి ఎఫ్, ఎస్ టి యు, ఎ పి టి ఎఫ్ 257, ఎ పి టి ఎఫ్ 1938, ఆప్టా, ప్రధానోపాధ్యాయ సంఘము, డి టి ఎఫ్, ఎస్ సి ఎస్ టి ఉపాధ్యాయ సంఘము, పి ఈ టి అసోసియేషన్ , ఏప్రిటా మొదలైన సంఘాలు పాల్గొంటున్నాయి. ఈ ఉద్యమం లో పాల్గొనవలసిందిగా అన్ని ఉద్యోగ సంఘాలు మరియు ఉపాద్యాయ సంఘాలు ను మనస్పూర్తిగా ఆహ్వానిస్తున్నాము అని వారు తెలియచేశారు .ఈ కార్యక్రమంలో పాల్గొనే వారు ఉదయం 9 గంటలకు కర్నూలు జిల్లా పరిషత్ కార్యాలయం వద్ద కు చేరుకోవాలి అని వారి తెలియచేసారు.

# నేడు కర్నూలు నగరపాలక సంస్థలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం రద్దు

### నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు



**నంది పత్రిక కర్నూలు బ్యూరో :** కర్నూలు నగరపాలక సంస్థలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమాన్ని రేపు (సోమవారం) నిర్వహించడం లేదని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. భారత ఎన్నికల సంఘం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో ఎన్యూమరేషన్ ప్రక్రియ తుది దశకు చేరుకోవడంతో నగరపాలక సంస్థ అధికారులు, సిబ్బంది, స్వర్ణ వార్డు కార్యాలయాల కార్యదర్శులందరూ ఆ ప్రక్రియలో పూర్తిస్థాయిలో నిమగ్నమై ఉన్నందున ఈ నిర్ణయం తీసుకున్నట్లు కమిషనర్ వెల్లడించారు.ప్రజలు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని కమిషనర్ చల్లా ఓబులేసు విజ్ఞప్తి చేశారు.

# టీడీపీ మాజీ జిల్లా కో-ఆప్షన్ మెంబం ‘మత్తు బాబాసాహెబ్’ హఠాన్మరణం



**నంది పత్రిక –ప్యాపిలి** మాజీ జిల్లా కో-ఆప్షన్ సభ్యులు 'మత్తు బాబాసాహెబ్' (83) హఠాన్మరణం చెందారు.ఆయన సుదీర్ఘ కాలంగా ప్రజా జీవితంలో ఉంటూ, నిరుపేదలు, మైనారిటీల హక్కుల కోసం నిరంతరం శ్రమించారు. ఆయన సేవలను గుర్తించి పార్టీ అధిష్ఠానం ఆయనను గతంలో జిల్లా కో-ఆప్షన్ సభ్యునిగా ఎంపిక చేసింది. పదవిలో ఉన్నా లేకున్నా నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ, స్థానిక సమస్యల పరిష్కారంలో తనదైన శైలిలో చొరవ చూపేవారని పలువురు నేతలు గుర్తుచేసుకున్నారు. ఆయన భౌతికకాయాన్ని సందర్శించి పలువురు ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీల నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆయన మరణం ప్రత్యేకించి మైనారిటీ వర్గాలకు తీరని లోటని నేతలు కొనియాడారు.

# పెద్ద దేవళాపురంలో ధ్వజస్తంభ ప్రతిష్ఠ





**బండి ఆత్మకూరు నంది పత్రిక జూలై 12 :** బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న పెద్ద దేవళాపురం గ్రామంలో ఆదివారం ధ్వజస్తంభ ప్రతిష్ఠా కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలోని శ్రీ లక్ష్మీ వరదరాజస్వామి దేవాలయంలో ధ్వజస్తంభ ప్రతిష్ఠకు సంబంధించి ఈ నెల 10 నుండి 12వ తేదీ వరకు పూజా కార్యక్రమాలను చేపట్టారు. ఆదివారం కన్యా లగ్నమందు యంత్ర ప్రతిష్ఠ నిర్వహించిన తగనంతరం ధ్వజస్తంభ ప్రతిష్ఠ ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో అన్నదాన కార్యక్రమాలను చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి నాగప్రసాద్ తోపాటు ధర్మకర్తల మండలి సభ్యులు, పెద్దదేవలాపురం గ్రామస్తులు, వివిధ గ్రామాలకు చెందిన భక్తులు పాల్గొన్నారు.

# ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ, ఏ ఎస్‌డి పరిశీలనలో నిర్లక్ష్యం వద్దు





### కల్లూరు అర్బన్‌లో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ శిబిరాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్

**నంది పత్రిక కర్నూలు బ్యూరో :** ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని వేగవంతంగా, పారదర్శకంగా పూర్తి చేసి అర్హులైన ప్రతి పౌరుడి పేరు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని పాణ్యం నియోజకవర్గ ఎన్నికల అధికారి, జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ ఆదేశించారు.ఆదివారం కల్లూరు అర్బన్ పరిధిలోని అబ్బాస్ నగర్, కృష్ణానగర్, న్యూ కృష్ణానగర్, షరీన్ నగర్ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) శిబిరాలను జాయింట్ కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించి శిబిరాల నిర్వహణ, ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ, నమోదు ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించి అధికారులకు అవసరమైన సూచనలు చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ... ాజు=ాం, దీూాలు ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీని వేగవంతం చేసి ప్రతి ఇంటికి చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కొత్త ఓటరు నమోదులు, పేరు, చిరునామా తదితర సవరణల దరఖాస్తులను సకాలంలో స్వీకరించి త్వరితగతిన పరిశీలించి నిర్ణిత గడువు లోపు సంబంధించిన డిజిటలైజేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు.

అలాగే ాూణ (ూఎంవత్, రాష్ట్రఱట్వం, ఱబజూశ్రీఱష్ఛ్‌వ) పరిశీలనకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, మరణించిన వారు, శాశ్వతంగా వలస వెళ్లిన వారు, డూప్లికేట్ నమోదులను క్షేత్రస్థాయిలో పూర్తిస్థాయిలో ధృవీకరించి ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కల్లూరు తహసీల్దార్ ఆంజనేయులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఎన్యూమరేషన్ పత్రాలు వెంటనే సమర్పించాలి

### కర్నూలు ఈఆర్వో, కమిషనర్ చల్లా ఓబులేసు

### ప్రత్యేక శిబిరాలకు అనూహ్య స్పందన



**నంది పత్రిక కర్నూలు బ్యూరో :** స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా ఎన్యూమరేషన్ ప్రక్రియను ఓటర్లు వెంటనే పూర్తి చేసుకోవాలని కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల నమోదు అధికారి, నగరపాలక కమిషనర్ చల్లా ఓబులేసు కోరారు. ఆదివారం అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో రెండో రోజు నిర్వహించిన ఎస్ఐఆర్ ప్రత్యేక శిబిరాలను ఈఆర్వో పరిశీలించారు.ఈ సందర్భంగా ఈఆర్వో మాట్లాడుతూ.. భారత ఎన్నికల సంఘం చేపట్టిన ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో ప్రతి ఓటరు భాగస్వామ్యం కావాలని, ఎన్యూమరేషన్ ఫాం తప్పనిసరిగా బిఎల్వోకి సమర్పించాలని సూచించారు. శని, ఆదివారాల్లో నిర్వహించిన ప్రత్యేక శిబిరాలకు అనూహ్య స్పందన లభించిందని, ఎన్యూమరేషన్ ప్రక్రియ 14వ తేదీతో ముగియనుందని పేర్కొన్నారు. ఎన్యూమరేషన్ ఫాం అందకపోయినా, అందినా బిఎల్వోకి సమర్పించకపోయిన వెంటనే బిఎల్వోని సంప్రదించి, ఓటును పరిరక్షించుకోవాలని కోరారు.



# మత్తు బాబాసాహెబ్ భౌతికకాయానికి బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి ఘన నివాళి

**నంది పత్రిక –ప్యాపిలి** మాజీ జిల్లా కో ఆప్షన్ మెంబర్ మత్తు బాబాసాహెబ్ భౌతికకాయాన్ని నందికొట్కూరు మాజీ ఎమ్మెల్యే, రాయలసీమ పరిరక్షణ సమితి కన్వీనర్ బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి సందర్శించి ఘన నివాళులర్పించారు.ఆయన నివాసానికి చేరుకున్న బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి, అయన పార్థివదేహంపై పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కష్టసమయంలో కుటుంబ సభ్యులందరికీ భగవంతుడు ధైర్యాన్ని ప్రసాదించాలని ఆయన ఆకాంక్షించారు.ఈ సందర్భంగా బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ మత్తు బాబాసాహెబ్ మరణం ఈ ప్రాంతానికి తీరని లోటని పేర్కొన్నారు. సమాజ సేవలో, ప్రజా సంక్షేమ కార్యక్రమాలలో ఆయన పోషించిన పాత్ర ఎనలేనిదని కొనియాడారు. అందరితో ఎంతో ఆప్యాయంగా ఉండేవారు.ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి అనుచరులు స్థానిక ప్రజాప్రతినిధులు ఉండి బాబాసాహెబ్‌కు నివాళులు అర్పించారు.



# కార్యకర్తలే పార్టీకి ప్రాణం.. మాజీ ఎమ్మెల్యే గంగుల.



**చాగలమర్రి జూలై 12 నంది పత్రిక** కార్యకర్తలే వైయస్సార్సీపికి ప్రాణమని ఆళ్లగడ్డ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే గంగుల బ్రి జేంద్రారెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని గోడిగనూరు గ్రామానికి ఓ శుభకార్యానికి వచ్చిన సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ రానున్న స్థానిక ఎన్నికలకు నాయకులు కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. రాజన్న రాజ్యం మరలా రావాలంటే వైయస్సార్సీపి అధికారంలోకి రాక తప్పదని ఆయన తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వం ఇచ్చిన హామీలను మరచి సంక్షేమ పథకాలు జాప్యం చేస్తుందన్నారు. ప్రజలు పరిపాలన దక్షత కలిగిన వారిని గుర్తించి వైయస్సార్సీపిని అధికారంలోనికి తీసుకుని వస్తారని జోష్యం చెప్పారు. ఈయన వెంట గ్రామ కార్యకర్తలు, నాయకులు పత్తి నారాయణ,తదితరులు ఉన్నారు.

## ఉపాధి కల్పించేందుకే జాబ్‌మేళా

కరస్పాండెంట్ రఘురాం



**చాగలమర్రి జులై 12 నంది పత్రిక** మండలంలోని నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకే జాబ్‌మేళా నిర్వహించామని కళాశాల కరస్పాండెంట్ బడిగెంచుల రఘురాం,ప్రధాన కార్యదర్శి పుల్లారెడ్డిలు స్పష్టం చేశారు.ఆదివారం చాగలమర్రి పట్టణంలోని శ్రీవాసవి డిగ్రీ కళాశాలలో జాబ్‌మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కడప జిల్లాలోని సీసీ కెమెరాలను తయారు చేసే సిపి ప్లస్ ఎయిల్ డిక్షాన్ టెక్నాలజీస్ ఇండియా లిమిటెడ్ కంపెనీలో ఉపాధి కల్పించేందుకు అద్విక ఎంటర్ ప్రైజెస్ ఆధ్వర్యంలో జాబ్‌మేళా నిర్వహించామన్నారు. ఈ జాబ్‌మేళాకు 20 మంది హాజరు కాగ అందులో 8నంది ఎంపిక అయ్యారని వారికి నియామక పత్రాలు అందజేసామన్నారు. వీరికి బస్సు సౌకర్యం,బోజన వసతి కంపేనీనే ఏర్పాటు చేస్తుందన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని జాబ్‌మేళాలు ఏర్పాటు చేసి యువతకు ఉపాధి కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో వాసవి విద్యా సమాజం కమిటీ సభ్యులు మాధవ్,ప్రిన్సిపాల్ షాబుద్దీన్,నిర్వహకులు నవీన్‌కుమార్,తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి సీనియర్ కార్యకర్త బాబా సాహెబ్ మృతి

### నివాళులర్పించిన ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాష్ రెడ్డి



**నందిపత్రిక -ప్యాపిలి** ప్యాపిలి పట్టణానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్యకర్త బాబా సాహెబ్ ఆదివారం మరణించారు. ఆయన మృతి పట్ల డోన్ శాసనసభ్యులు కోట్ల జయసూర్యప్రకాష్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.బాబా సాహెబ్ మరణవార్త తెలిసిన వెంటనే ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాష్ రెడ్డి ప్యాపిలిలోని ఆయన నివాసానికి చేరుకుని ఆయన భౌతికకాయానికి పుష్పాంజలి ఘటించి, ఘన నివాళులు అర్పించారు. పార్టీ కోసం ఆయన చేసిన సేవలను ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు.

**కుటుంబ సభ్యులకు పరామర్శ :** అనంతరం బాబా సాహెబ్ కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామర్శించి, వారిని ఓదార్చారు. ఈ కష్టసమయంలో కుటుంబానికి భగవంతుడు ధైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షిస్తూ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మృతుని ఆత్మకు శాంతి చేకూరాలని ఆయన ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శ్రీనివాసులు, సుదర్శన్, రామ్మోహన్, నాగేంద్ర,దానం మధు,ఎస్ కె వలి, వెంకటేష్, దీపు, అక్బర్, పుల్లయ్య పాల్గొన్నారు.



## వర్షం కోసం పూజలు చేసిన సీతా రామాపురం గ్రామ రైతులు.



**బేతంచెర్ల జులై 12 ( నందిపత్రిక ).** ఆకాశం మేఘావృతమై ఉండి కూడా చాలా రోజుల నుండి వర్షం కురవటం లేదు. అందుకొరకై వానలు కురవాలని బేతంచెర్ల మండలం లోగల సీతారామాపురం గ్రామ రైతులు, ప్రజలు కలిసి, గ్రామ శివాలయం దగ్గర వర్షం కోసం,గంగమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.101 బిందెలు శుద్ధ జలంతో, 101 టెంకాయలు కొట్టి గంగమ్మకు పూజలు చేశారు.అలాగే గ్రామంలో కొలువై ఉన్న దేవతలందరికీ మేళ తాళలతో, డప్పు వాయిద్యాలతో పూజలు చేసి, నైవేద్యాలు సమర్పించారు.గ్రామములో అన్నదాన కార్యక్రమం ఆదివారం నిర్వహించడం జరిగింది



## తిరుపతి మున్సిపల్ కార్యాలయంలో ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ( ఎస్ ఐ ఆర్) పై సమీక్ష నిర్వహించిన భారత ఎన్నికల కమిషన్ కార్యదర్శి శ్రీ నవీన్ కుమార్





### రామకృష్ణ థియేటర్ సర్కిల్, లక్ష్మీపురం, వైకుంఠపురం లలో ఆకస్మిక తనిఖీ చేసిన భారత ఎన్నికల కమిషన్ కార్యదర్శి నవీన్ కుమార్

**తిరుపతి బ్యూరో చీఫ్, జూలై 12: నంది పత్రిక** ఎస్ ఐ ఆర్ ప్రక్రియ లో భాగంగా ఇంటింటి సర్వే కార్యక్రమం చేపట్టాలని భారత ఎన్నికల కమిషన్ కార్యదర్శి శ్రీ నవీన్ కుమార్ ఆదేశించారు. ఎస్ ఐ ఆర్ కార్యక్రమం లో భాగంగా ఆదివారం తిరుపతి పట్టణంలో నిర్వహిస్తున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ విధానం పై స్థానిక మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం లో జేసి ఆర్ గోవిందరావు, నగరపాలక సంస్థ ఇంచార్జి కమిషనర్ శారదా దేవి, స్మార్ట్ సిటీ జిఎం చంద్రమౌళి, తదితరులతో కలసి భారత ఎన్నికల కమిషన్ కార్యదర్శి నవీన్ కుమార్ సమీక్ష నిర్వహించి దశా నిర్దేశం చేశారు.

సమీక్షా సమావేశం అనంతరం మున్సిపల్ భారత ఎలక్షన్ కమిషన్ అధికారులు బృందం సెక్షన్ ఆఫీసర్ అనిత కుక్రేజా, అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ ఉదిత్ కుమార్ లతో కలసి క్షేత్ర స్థాయిలో విస్తృతంగా పర్యటించారు. కేంద్ర ఎన్నికల కమిషన్ బృందం క్షేత్ర స్థాయి పర్యటనలో భాగంగా తిరుపతి పట్టణం లోని రామకృష్ణ థియేటర్ సర్కిల్ 38వ పోలింగ్ స్టేషన్ పరిధిలోని 37 వ వార్డు, లక్ష్మీపురం 12వ వార్డు సచివాలయం పరిధిలోని పోలింగ్ స్టేషన్ ల వారీగా ఉన్న ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. తదుపరి చంద్రగిరి అసెంబ్లీ ఏసి, తిరుపతి రూరల్ మండలం తిరుచానూరు పంచాయతీ, చిన్నగొట్టిగలు మండలం భాకరాపేట, ఎర్రావారిపాలెం మండలం నెరబైలు పరిధిలోని పోలింగ్ స్టేషన్ పరిధిలో క్షేత్ర స్థాయి పరిశీలన చేశారు.

ఈ సందర్భంగా సూపర్వైజర్స్ ను తమ పరిధిలో గల బిఎల్ లు, పోలింగ్ స్టేషన్స్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. బిఎల్ఓ ల పరిధిలో గల ఓటర్ల సంఖ్య, సేకరించిన ఎన్యూమరేషన్ ఫారమ్స్ సంఖ్య ను ఆరా తీశారు. తదుపరి ఎస్ఐఆర్ హెల్ప్ డెస్క్ పరిశీలించి సచివాలయ సిబ్బంది మరియు బిఎల్ఎ లతో మాట్లాడారు. తిరుచానూరు పరిధిలో ఇతర రాష్ట్రాల నుండి వలస వచ్చినవారు ఉండడం తో వారు తిరిగి వెళ్ళిపోయిన నేపథ్యంలో 2002 ఓటర్ల జాబితా తో పోల్చలేకున్నామని వివరించారు. ఎస్ ఐ ఆర్ ప్రక్రియ జరుగుతున్న విధానాన్ని బి ఎల్ ఏ లతో విచారించగా వారు సంతృప్తి వ్యక్తం చేశారు. వైకుంఠపురం లోని 250 పోలింగ్ స్టేషన్ పరిధిలోని 19 వ వార్డు ఇంటింటి సర్వే లో పాల్గొని హౌస్ హోల్డర్స్ తో మాట్లాడారు.ఈ కార్యక్రమంలో తిరుపతి ఆర్ డి ఓ రామ్మోహన్, తిరుపతి అర్బన్ తహసిల్దార్ సురేష్ బాబు, తిరుపతి రూరల్ తాసిల్దార్ జనార్దన్ రాజు, సచివాలయం సిబ్బంది బిఎల్ఓ లు, బి ఎల్ ఏ లు, తదితరులు పాల్గొన్నారు



## ఉల్చాల గ్రామానికి త్రాగునీటి కొరతను తీర్చండి అధికారులను ఆదేశించిన కే డి సి సి చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి



**కర్నూల్ సిటీ నందిపత్రిక** కర్నూలు మండలం ఉల్చాల గ్రామంలో త్రాగునీటి కొరత ఉందని గ్రామస్థులు తెలుపగా నిరూపయోగంగా ఉన్న వాటర్ ట్యాంక్ ని పరిశీలించి వారంలోగా పైప్ లైనలను వేయించి స్టోరేజ్ ట్యాంక్ కి నీరు వచ్చేలా చేసి ఇక్కడున్న స్థానికులకు అందుబాటులోకి పైప్ లైన్ వేయించాలని కేడీసీసీ చైర్మన్ విష్ణు వర్ధన్ రెడ్డి మరియు కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కర్నూలు మండల కన్వీనర్ బుర్ర వెంకటేష్ నాయుడు మరియు బెళగల్ మండల పార్టీ కన్వీనర్ చంద్రశేఖర్ మరియు స్థానిక టీడీపీ నాయకులు కార్యకర్తలు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఇరాన్ ప్రతీకార చర్యలు...

మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు మరోసారి భగ్గుమన్నాయి. తమ దేశ దక్షిణ ప్రాంతాలపై అమెరికా సైన్యం దాడులకు పాల్పడిందని ఆరోపిస్తూ ఇరాన్ తీవ్రంగా స్పందించింది. దీనికి ప్రతీకారంగా జోర్డాన్, ఖతార్, ఒమన్ దేశాల్లోని అమెరికా సైనిక స్థావరాలపై ఆదివారం దాడులు చేసినట్టు ఇరాన్ ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్జీసీ) ప్రకటించింది. అంతటితో ఆగకుండా హర్మూజ్ జలసంధిని తదుపరి ఆదేశాలు జారీ చేసే వరకు మూసివేస్తున్నట్లు స్పష్టం చేసింది. తమ అధికారిక మీడియా సంస్థ సెపాహ్ న్యూస్ ద్వారా ఐఆర్జీసీ ఈ వివరాలు వెల్లడించింది. తమ దక్షిణ తీరప్రాంతాల్లోని పలు సైనిక స్థావరాలు, కమ్యూనికేషన్ టవర్లపై యూఎస్ వైమానిక దాడులు చేసిందని పేర్కొంది. దీనికి ప్రతీకారంగా మూడు దశల్లో దాడులు చేశామని తెలిపింది. మొదటి దశలో జోర్డాన్‌లోని ప్రిన్స్ హసన్ ఎయిర్‌బేస్‌ను లక్ష్యంగా చేసుకుని, అక్కడి కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను, ఎంక్యూ-9 రీపర్ డ్రోన్ల హ్యాంగర్‌ను ధ్వంసం చేశామని వివరించింది.

## వర్షాలు కురవాలని కప్పను ఊరేగింపు

### 101 బిందెలతో గంగమ్మకు జలాభిషేకం





**మహానంది జూలై 12 (నంది పత్రిక):-** వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని తిమ్మాపురం గ్రామంలో ప్రజలు కప్పని వేలాడదీసి నీళ్లు పోస్తూ ఇంటింటికి తిరిగారు. ఆదివారం తెలుగు పేట కాలనీవాసులు కర్రకు వేపాకులు కట్టి మధ్యలో కప్పను వేలాడదీసి నీళ్లు పోస్తూ ఇంటింటికి తిరిగారు.ఇలా పోస్తే వానలు కురుస్తాయని ప్రజలు నమ్ముతారు.ఖరీఫ్ సీజన్లో ఎల్ నినో ప్రభావంతో సరిగ్గా వర్షాలు కురువక రైతన్నలు కష్టాలు ఎదుర్కొంటున్నారు.అనంతరం గ్రామంలో కొలువైన గంగమ్మ తల్లికి 101 బిందెలతో జలాభిషేకం నిర్వహించారు. గంగమ్మ తల్లి మమ్మల్ని కరుణించు అంటూ పూజలు నిర్వహించారు.సకాలంలో వానలు కురిసి పాడి పంటలు అభివృద్ధి చెందాలని వేడుకున్నారు.

## సార్ కార్యక్రమం ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి

### కాంగ్రెస్ మహిళాఅధ్యక్షురాలు మీసాల సుమలత

**కర్నూల్ సిటీ నంది పత్రిక** ఓటు హక్కుతో ప్రభుత్వాన్ని, ప్రజాప్రతినిధినిప్రశ్నించవచ్చు.ఓటు హక్కునిరూపించడం అందరికీ అవసరం. 100% ఓటు హక్కు కలిగిన వారిలో ప్రజలు, కార్మికులు, ఉద్యోగులు ఓటు హక్కును నిరూపించడం ఎంతో అవసరం. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓవైపు మంచి నాయకుడిని మరోవైపు మంచి ప్రభుత్వాన్ని ఎన్నుకోవడానికి ఓటు అందరికీ ఆయుధం లాంటిదని కర్నూలు జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మీసాల సుమలత తెలిపారు. 48 వ వార్డు రోజా వీధిలో జిల్లా అధ్యక్షులు అడ్వకేట్ బోయ క్రాంతి నాయుడు ఆదేశాల మేరకు సార్ పై అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మహిళా జిల్లా అధ్యక్షురాలు మీసాల సుమలత మాట్లాడుతూ ప్రజల తోపాటు ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులు ఓటు హక్కును నిరూపించడం ఎంతో అవసరమని, సమయం లేదని కార్మి కులు ఒక రోజు కూలి లేకపో యినా, ఉద్యోగులు తగిన ప్రాధాన్యత ఉండేందుకు మీ ఓటు హక్కు కలిగి ఉండడం తో పాటు అందరికీ ఆమోదం అని తెలిపారు. ఓటు అనేది ప్రజాస్వామ్యానికి పునాది దేశ భవిష్యత్తును నిర్ణయించే శక్తి ప్రతి భారతీయ పౌరుని ఓటు హక్కు ఉండటం మంచి ప్రభుత్వం నాయకుల్ని ఎన్నుకున్నందుకు సమ్మతి తెలిపేందుకు చాలా అవసరం అన్నారు. ఓటు హక్కును నిరూపించు కోవడం తక్షణమే బిఎల్ఓలను సంప్రదించి 100% ఓటు హక్కు కలిగి ఉండేలా చూసుకోవాలని మీసాల సుమలత కోరారు.



# గూటుపల్లె రెవెన్యూ గ్రామ పరిధిలో 2106 ఎకరాలు వక్ఫ్ భూములు కావు....

# 2026 జూన్ 15 నాడే హై కోర్టు ఫైనల్ తీర్పు.

## మాజీ మంత్రి బుగ్గన సహకారంతోనే న్యాయం.

**బేతంచెర్ల జులై 12 ( నందిపత్రిక )** బేతంచెర్ల మండలం గూటుపల్లె రెవెన్యూ పంచాయతీలోని, గూటు పల్లె రహిమాన్ పురం,తవిసికొండ నాగమల్లకుంట,హుసేనాపురం గ్రామాల పొలాలు 2106 ఎకరాల పట్టా భూములు వక్ఫ్ ఆస్తులు కావని,ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు స్పష్టం చేస్తూ సంచలన తీర్పు వెలువరించింది. ఈ తీర్పు నేపథ్యంలో ఆదివారం బేతంచర్ల వైఎస్ఆర్ సీపీ పార్టీ కార్యాలయ భవనం నందు విలేఖర్ల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బేతంచెర్ల ఎంపీపీ నాగభూషణం రెడ్డి, రాష్ట్ర మాజీ గిడ్డంగుల శాఖ డైరెక్టర్ బాబు రెడ్డి,జిల్లా అధికార ప్రతినిధి పుసులూరు మురళీకృష్ణ, మాట్లాడుతూ ఆర్థిక శాఖ మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి సహకారంతోనే,కోర్టుకు వెళ్లడం జరిగిందని, ఆయన అండ దండల తోనే రైతులకు న్యాయం జరిగిందని తెలిపారు. టీడీపీ నేతలు ఈ తీర్పుపై క్రెడిట్ కొట్టేయాలని చూస్తున్నారని, ముందుగానే కోర్టు తీర్పు ఇచ్చింది. ఇప్పుడు మేమే తొలగించామని చెప్పడం చాలా విడ్డూరంగా ఉందని విమర్శించారు. ఏదైనా పని చేయాలనుకుంటే,టిడిపి కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలు,ఇంటింటికీ ప్రతి మహిళకు 15 వందల రూపాయలు, నిరుద్యోగ భృతి, కొత్త పెన్షన్ లు ఇవ్వాలన్నారు.గూటుపల్లె మాజీ సర్పంచ్ శ్రీరాములు తో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు. 2016లో వక్ఫ్ ఇన్స్పెక్టర్ ఆడిటర్ నంద్యాల రికార్డులు సరిగా పరిశీలించకుండా, గూటుపల్లె గ్రామంలోని 194 పట్టా, 17 సర్వీస్ ఇనాం, 12 ఎండోమెంట్ భూములు కలిపి 223 సర్వే నంబర్లను వక్ఫ్ ఆస్తులుగా రిపోర్ట్ ఇవ్వడంతో, ఆ భూములన్నీ ఐజిఆర్ఎస్ లో 22ఎ (1) (సి ) ప్రొహిబిటరీ జాబితాలోకి వెళ్లాయి. దీంతో రైతులు గత 10 ఏళ్లుగా భూములు అమ్ముకోవడానికి, బ్యాంకు రుణాలు తీసుకోవడానికి, పేరు మార్పులకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయంపై నంద్యాల జిల్లా కలెక్టర్ 01.04.2024 న ఆర్సి .బి 1/203/2024 నెంబర్ తో ఏపీ వక్ఫ్ బోర్డ్ కు కీలక లేఖ రాస్తూ వక్ఫ్ ఆడిటర్ తప్పుగా రిపోర్ట్ ఇచ్చారు. కాబట్టి ఈ 223 సర్వే నంబర్లను వెంటనే ప్రొహిబిటరీ లిస్ట్ నుండి తొలగించాలి. బాధ్యులపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలి" అని స్పష్టంగా పేర్కొన్నారు. ఈ లేఖ కాపీని చీఫ్ కమిషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ కు కూడా పంపినా, దాదాపు 2 ఏళ్లుగా అధికారులు ఆ ఉత్తర్వులు అమలు చేయలేదు. దీంతో గూటుపల్లె రైతు కోడెల శ్రీరాములు హైకోర్టును ఆశ్రయించగా, పిటిషనర్ తరపున న్యాయవాది జి.శేఖర్ రెడ్డి వాదనలు విన్న జస్టిస్ రవి చీమలపాటి ధర్మాసనం సోమవారం 15.06.2026 న డబ్ల్యూ పి నెం.14079/2026 ను పరిష్కరిస్తూ,కలెక్టర్ 01.04.2024 ఉత్తర్వులను పరిగణనలోకి తీసుకుని తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. అలాగే 23.06.2026 న జరిగే వక్ఫ్ బోర్డ్ సమావేశంలో ఈ అంశాన్ని చర్చించాలని కూడా సూచించింది. కోర్టు తీర్పుతో గూటుపల్లె రైతులు హర్షం వ్యక్తం చేస్తూ ఇకనైనా రెవెన్యూ, రిజిస్ట్రేషన్ శాఖలు భూములను ప్రొహిబిటరీ లిస్ట్ నుండి తొలగించి న్యాయం చేస్తారని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.



# జాతీయ,అంతర్జాతీయ సంస్థల్లో ఉద్యోగావకాశాలు కల్పించేందుకు కృషి.

## జులై 14 న కోర్ సాఫ్ట్ ఐటి సొల్యూషన్స్ క్యాంపస్ ప్లేస్మెంట్ డ్రైవ్.

**నంద్యాల సిటీ బ్యూరో జులై 12 ( నంది పత్రిక )** విద్యార్థులకు జాతీయ,అంతర్ జాతీయ సంస్థల్లో ఉద్యోగాలు కల్పించేందుకు కృషిచేస్తున్నారు శ్రీ రామకృష్ణా విద్యాసంస్థల చైర్మెన్ జి.రామకృష్ణా రెడ్డి పేర్కొన్నారు. జూలై 14న శ్రీ రామకృష్ణ డిగ్రీ కళాశాల నంద్యాల లో కోర్ సాఫ్ట్ ఐటీ సొల్యూషన్స్ హైదరాబాద్ వారి క్యాంపస్ ప్లేస్మెంట్ డ్రైవ్ నిర్వహిస్తున్నారు. విద్యార్థులకు మెరుగైన ఉపాధి అవకాశాలను కల్పించే లక్ష్యంతో లిశ్రీ రామకృష్ణ డిగ్రీ కళాశాలలో క్యాంపస్ ప్లేస్మెంట్ డ్రైవ్ నిర్వహించనున్నట్లు కళాశాల యాజమాన్యం తెలిపింది. ఈ ప్లేస్మెంట్ డ్రైవ్ శ్రీ స్వామి వివేకానంద ఆడిటోరియం, శ్రీ రామకృష్ణ డిగ్రీ కళాశాల, శ్రీనివాస నగర్, నంద్యాలలో ఉదయం 9:30 గంటల నుండి ప్రారంభమవుతుంది అన్నారు. ఈ డ్రైవ్ ద్వారా పిడిఎఫ్ అసెస్బిలిటీ స్పెషలిస్ట్,బిజినెస్ మేనేజర్,ప్రాసెస్ ఎక్జిక్యూటివ్ ఉద్యోగాల కోసం నియామకాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు హైదరాబాద్లో ఉద్యోగావకాశంతో పాటు సంవత్సరానికి రూ.2.8 లక్షల నుండి రూ.3.0 లక్షల వరకు వేతన ప్యాకేజీ అందించనున్నట్లు వెల్లడించారు. ఏదైనా డిగ్రీ పూర్తి చేసిన ఫ్రెషర్స్ ఈ అవకాశాన్ని వినియోగించుకోవచ్చని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ డా. జి. రామకృష్ణ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులు చదువుతో పాటు నైపుణ్యాభివృద్ధిపై దృష్టి సారించి ఇటువంటి క్యాంపస్ ప్లేస్మెంట్ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కళాశాల ద్వారా విద్యార్థులకు మరిన్ని జాతీయ, అంతర్జాతీయ సంస్థల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు.

ప్రిన్సిపాల్ కె.బి.వి. సుబ్బయ్య మాట్లాడుతూ, అర్హత కలిగిన విద్యార్థులందరూ ఈ ప్లేస్మెంట్ డ్రైవ్‌కు తప్పనిసరిగా హాజరై తమ ప్రతిభను చాటుకోవాలని కోరారు. కళాశాలలో పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తూ విద్యార్థులను ఉద్యోగాలకు సిద్ధం చేస్తున్నామని తెలిపారు.ట్రైనింగ్ & ప్లేస్మెంట్ ఆఫీసర్లు యు.వి.ఎస్. కుమార్ , సంపత్ కుమార్ మాట్లాడుతూ, ఆసక్తి గల విద్యార్థులు ముందుగా గూగుల్ ఫారమ్ ద్వారా నమోదు చేసుకొని, ప్లేస్మెంట్ రోజున తమ రిజ్యూమ్, పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు, ఆధార్ కార్డు మరియు విద్యార్హతల ధ్రువపత్రాలతో పాటు ఫార్మల్ డ్రెస్‌లో ఉదయం 9:30 గంటలకు హాజరు కావాలని సూచించారు. ఈ ప్లేస్మెంట్ డ్రైవ్‌ను 2023,24,25 మరియు 26 సంవత్సరాల లో ఏదైన డిగ్రీ లేదా డిప్లొమా పూర్తి చేసుకున్న విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకోవాలని కళాశాల యాజమాన్యం విజ్ఞప్తి చేసింది.

# మహానంది క్షేత్రంలో వైభవంగా ప్రదోషకాల నందీశ్వరాభిషేకం

**మహానంది జూలై 12 (నంది పత్రిక):-** మహానంది క్షేత్రంలో వైభవంగా ప్రదోషకాల నందీశ్వరాభిషేకం నిర్వహించారు.ఆదివారం నిజ జ్యేష్ఠ మాస బహుళ త్రయోదశి సందర్భంగా గర్భాలయం ఎదురుగా కొలువైన నందీశ్వరునికి ప్రదోషకాలంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈవో శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో వేదపండితులు,అర్చకులు ముందుగా గణపతి పూజ,ద్రవ్యపూజ,పీఠార్చన, పంచోపచారాలు చేశారు.అనంతరం వివిధ రకాల సుగంధ ద్రవ్యాలతో శాస్త్రోక్తంగా అభిషేకం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు సిబ్బంది,అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.





## తెలుగుదేశం పార్టీ కార్యకర్తను పరామర్శించిన కేడీసీసీ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి



**కర్నూల్ సిటీ నందిపత్రిక** కర్నూలు మండలం ఉల్చాల గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త యుగందర్ (57) పక్షవాతంతో బాధపడుతున్న విషయం స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న కేడీసీసీ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి , కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా యుగందర్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, మెరుగైన వైద్యం అందేలా అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. అలాగే ధైర్యంగా ఉండాలని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ కుటుంబ సభ్యులకు కూడా మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కర్నూలు మండల కన్వీనర్ బుర్ర వెంకటేష్ నాయుడు మరియు బెళగల్ మండల పార్టీ కన్వీనర్ చంద్రశేఖర్ మరియు స్థానిక టీడీపీ నాయకులు కార్యకర్తలు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

# గాయని జానకి మృతి సినీ గేయ లోకానికి తీరని లోటు... బీసి రాజా రెడ్డి

## కేంద్ర ప్రభుత్వం గాయని జానకి కి భారతరత్న ప్రకటించాలి



**బనగానపల్లె జులై 12నందిపత్రిక** గాన కోకిల జానకి స్వరం అజరామరం అని బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచ్, అరుణ భారతి సాంస్కృతిక సంస్థ అధ్యక్షులు బిసి రాజారెడ్డి అన్నారు. వయోభారంలో శ్వాస సంబంధ సమస్యలతో బాధపడుతూ గాయని జానకి శనివారం మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ మేరకు బనగానపల్లె లో ఆదివారం గాయని జానకి మృతికి బిసి రాజారెడ్డి ఘన నివాళి అర్పించారు. బిసి రాజారెడ్డి కార్యాలయం నందు ఆమె చిత్రపటానికి పూలమాలవేసి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా బిసి రాజారెడ్డి మాట్లాడుతూ... 6 ఏళ్ల పసిపాప నుంచి పండు ముసలి వరకు స్వరాలను పలికే గొంతు ఒక జానకి కే ఉందని చెప్పడంలో అతిశయోక్తి లేదన్నారు.గాయని జానకి గొంతే ఓ ప్రయోగశాలని కొనియాడారు. ఆరు దశాబ్దాల కాలంలో 14 భాషల్లో 48 వేల పాటలకు పైగా పాడి సినీ గేయ ప్రపంచంలోనే తనకంటూ ఓ మరపురాని చరిత్రను ఆమె రాసుకున్నారన్నారు. ఆమె మధుర స్వరం నుంచి వెలువడిన పాటలు అజరామరంగా వెలుగొందుతాయన్నారు. పాటకు ప్రాణం పోసిన గొంతు ఆమెకే సొంతమన్నారు. అటువంటి గొప్ప గాయని మన దక్షిణాదిలోని ఆంధ్ర రాష్ట్రంలో జన్మించడం ఇక్కడి ప్రజల అదృష్టం అన్నారు. ఆమె భర్త రామ్ ప్రసాద్ సహకారంతో వేలాది పాటలు పాడి అతిరథ మహారాజుల చేతుల మీద సత్కారాలు, అవార్డులు పొందిన ఘనత ఒక్క గాయని జానకి కే దక్కిందన్నారు. సన్మానాలకు, అవార్డులకు పొంగిపోకుండా నిరాడంబర జీవితం గడిపిన మహోన్నత వ్యక్తి జానకి అని, ఆమె జీవితం అందరికీ ఆదర్శప్రాయమని కొనియాడారు. సప్తపది చిత్రంలో గోవులు తెల్లన... గోపయ్య నల్లనా అనే చిన్న పిల్లవాడి స్వరంతో పాడిన గొంతు చరిత్రలో ఎప్పటికీ చెరగని ముద్రలా నిలిచిపోతుందన్నారు. కార్యక్రమంలో... భగవద్గీత ప్రచారకులు గురూజీ రామ శేషయ్య, జ్యోతిష్యం వెంకటరాముడు, గాలి శేష శయనా రెడ్డి, భరతుడు, బొబ్బల మహేశ్వర్ రెడ్డి, బలరామయ్య, బొబ్బల దివాకర్ రెడ్డి పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా శీనయ్య ప్రమాణ స్వీకారం

### ముఖ్య అతిథిదులుగా బీసి దంపతుల హాజరు



**బనగానపల్లె జూలై 12 నందిపత్రిక** నంద్యాల జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా టంగుటూరి శీనయ్య ఆదివారం ప్రమాణ స్వకారం చేశారు. స్థానిక జి ఎస్ ఎస్ ఫంక్షన్ భవనంలో కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి,ఆయన సతీమణి బీసి ఇందిరమ్మ హాజరుయ్యారు ఈ సందర్భంగా శీనయ్య నంద్యాల జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా ప్రమాణం చేయగా ఆయనతో పాటు పాలకమండలి సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. మంత్రి మాట్లాడుతూ శీనయ్య తమ కుటుంబానికి ఎంతో ఆప్తుడని నా ఐదవ తమ్ముడని అన్నారు ఇందిరమ్మ మాట్లాడుతూ నాకు అన్నగారు లేరని శీనయ్య మా సోదరుడన్నారు.గత 40 సంవత్సరాలుగా శీనయ్య మంత్రి బిసి కుటుంబానికి స్నేహ సంబంధం కలిగి ఉండడంతోనే శీనయ్యపై బీసి ఎంతో నమ్మకం ఉంచిందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో వేలాదిగా ఆర్యవైశ్యులు స్నేహితులు పాల్గొన్నారు.

# కోడుమూరు నియోజక వర్గంలో ప్రతి గ్రామంలో జనసేనా జెండా ఎగరాలి

## సంధ్యా విక్రమ్ కుమార్



**కర్నూల్ సిటీ నంది పత్రిక** కోడుమూరు నియోజవర్గం గూడూరు మండలం ఆర్ కానపురం గ్రామంలో "మన గ్రామం మన జనసేన మన జెండా " కార్యక్రమంలో జనసేనా పార్టీ జెండా ఆవిష్కరించిన సంధ్యా విక్రమ్ కుమార్ అనంతరం సంధ్యా విక్రమ్ కుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి ని పవన్ కళ్యాణ్ పంచాయితీ శాఖ లో చేస్తున్న సంస్కరణలు వివరించి యువత గా ప్రతి గ్రామంలోకి తీసుకొని పోదాం అని పిలుపు నిచ్చాడు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో 100 స్ట్రైక్ రేట్ తో పవన్ కళ్యాణ్ కీ కానుక ఇద్దాము అని తెలిపారు అనంతరం గ్రామస్తులు అడిగిన ప్రతి దానికి ఓపిక తో సమాధానం చెప్పి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని వివరించాడు అంతక ముందు గ్రామంలోకి చేరుకోగానే అభిమానులు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు ఈ కార్యక్రమంలో కానాపురం నాయకులు ధనుష్, దినేష్, అంజి, రేమట ప్రతాప్ రెడ్డి, దిన్నదేవరపాడు జనసేన సీనియర్ నాయకులు మధుసూదన్, చిత్రసేనుడు, తొలిసాపురం మహానంద రెడ్డి, మామీదాలపాడు గోపి, సుంకేసుల లక్ష్మన్న, మరియు భారీగా కార్యకర్తలు గ్రామస్థులు పాల్గొన్ని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## రైలు బోగీ మొత్తం మీరే బుక్ చేసుకోవచ్చు.. రూల్స్ ఇవే!

పెళ్లిళ్లు, విహారయాత్రలు, పుణ్యక్షేత్రాల సందర్శన లేదా కార్పొరేట్ టూర్ల వంటి ప్రత్యేక సందర్భాల్లో సమూహంగా ప్రయాణించేందుకు రైలులో ఏకంగా ఒక కోచ్‌ను లేదా మొత్తం రైలును బుక్ చేసుకునే అవకాశం ఉందని మీకు తెలుసా? ఇటీవల సోషల్ మీడియాలో ఓ జంట ఏసీ కూపేను హనీమూన్ సూట్‌గా అలంకరించిన వీడియో వైరల్ అయిన సంగతి తెలిసిందే. అయితే అది అనధికారిక చర్య కావడంతో రైల్వే శాఖ విచారణకు ఆదేశించింది. ఈ నేపథ్యంలో, చట్టబద్ధంగా, అధికారికంగా రైలు కోచ్‌లను ఎలా బుక్ చేసుకోవాలో చాలామందికి తెలియదు. దీనికోసమే భారతీయ రైల్వే 'ఫుల్ టారిఫ్ రేట్' (ఖీ=) పేరుతో ఒక ప్రత్యేక సేవను అందిస్తోంది. ×=జుజ పోర్టల్ ద్వారా ఈ సేవలను పొందవచ్చు. ఈ సదుపాయాన్ని ఉపయోగించుకోవాలనుకునే వారు ప్రయాణానికి కనీసం 30 రోజుల ముందు, గరిష్ఠంగా 6 నెలల ముందుగా ×=జుజ అధికారిక ఖీ= వెబ్‌సైట్ (ట్‌ఠీ.ఱఠీష్ఠ.ఠశీ.ఱఅ) ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.

# పంచాయతీ అధికార్లకు ఈ నగర సమస్యలు పట్టవా సిపిఐ పట్టణ కార్యదర్శి శేషు కుమార్



**కర్నూల్ సిటీ నందిపత్రిక** కోడుమూరు పట్టణం లక్ష్మి నగర్ లోని సమస్యలు పంచాయితీ అధికార్లు పట్టించుకోవడం లేదని సిపిఐ పట్టణ కార్యదర్శి శేషుకుమార్ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఈశ్వర్ ఆచారి, పట్టణ కార్యదర్శి రామాంజనేయులు ఆదివారం అన్నారు. లక్ష్మీనగర్ కాలనీలో చెత్త మరియు పరిసర ప్రాంతాల్లోని కసువు ఇక్కడగల ఖాళీ ప్రదేశం లో వెయ్యడాన్ని పలుమార్లు పంచాయితీ అధికార్ల దృష్టికి తీసుకెళ్లిన తూతు మంత్రంగానే పనులు చేపడుతున్నారని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఇక్కడ డ్రైనేజి కాలువలు నిండి రోడ్లకు ఇరువైపులా పారుతున్నయని ఈ మురికి కూపంలో పందులు విచ్చల విడిగా తిరుగుతున్నాయని ఈ దుర్గంధ భరితమైన చెత్త చెదారం, మురికి కుపంగా మారినా ఇక్కడి అధికార్లకు పట్టడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వీటి కారణంగా కాలనీలోని ప్రజలు అనారోగ్యాలకు గురవుతున్నారని అన్నారు.డ్రైనేజి కాలువ నీరు కాలీ స్థలంలో నిండి సీసీ రోడ్లపై ఎక్కి పారుతుండడంతో పాదాచరులు ఇక్కడ నడవడానికి అనేక అవస్థలు పడుతున్నారు. ఈ చెత్త చెదారం, డ్రైనేజి మురికి నీటి కారణంగా నివాసానికి ఇక్కడ దగ్గరగా వుండే ప్రజలు పంచాయతీ అధికార్లపై విరుచుకు పడుతున్నారు. ఈ కాలనీలో పంచాయితీ అధికారులు నీటి పన్ను, ఇంటి పన్ను లు వంటివి వసూలు చేయడంలో వున్న శ్రద్ద ఇక్కడి సమస్యలు పరిషరించడంలో చూపడం లేదన్నారు. రోడ్డులో ఒకవైపు చెత్త, కసువు మరో వైపు మురినీరు కుంటను తలపిస్తున్న విధానం నగరం నడిబొడ్డున వున్నా అధికార్లు చూసి చూడనట్లు వ్యవహరించడం, నామ మాత్రపు చర్యలతో ఇక్కడ అధికంగా నివసించే ఉద్యోగులు, వ్యాపారాస్తులు పంచాయితీ అధికార్ల కారణంగా తమ పిల్లలు అనారోగ్యాల పాలవుతున్నారని, ఇక్కడి సమస్యలకు వెంటనే శాశ్వతంగా పరిష్కరించాలని లేకపోతో సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో పంచాయితీ కార్యాలయం ముందు ఆందోళన కార్యక్రమం చేపడతామని వారు హెచ్చరించారు. సిపిఐ పార్టీ నాయకులు శ్రీనివాసులు, దస్తగిరి, విజయ్, నేసే లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.

## 'లెనిన్' దర్శకుడిని ఘనంగా సత్కరించిన టీడీపీ ఎమ్మెల్యే పులివర్తి నాని

అక్కినేని అఖిల్ కథానాయకుడిగా నటించిన తాజా చిత్రం 'లెనిన్' బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని నమోదు చేసింది. గ్రామీణ ప్రతీకార యాక్షన్ డ్రామాగా తెరకెక్కిన ఈ సినిమాకు ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందన లభిస్తోంది. జూలై 10న విడుదలైన ఈ చిత్రం అన్ని వర్గాల వారిని ఆకట్టుకుంటూ విజయవంతంగా ప్రదర్శించబడుతోంది. ఈ నేపథ్యంలో చిత్ర దర్శకుడు మురళీ కిశోర్ అబ్బూరిపై ప్రశంసల వర్షం కురుస్తోంది. తాజాగా, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని దర్శకుడు కిశోర్‌ను ప్రత్యేకంగా అభినందించారు. సినిమా ఘన విజయం సాధించినందుకు గాను పులివర్తి నాని, దర్శకుడు కిశోర్ అబ్బూరిని తన నివాసంలో శాలువాతో సత్కరించారు. ఒక మంచి చిత్రాన్ని తెలుగు ప్రేక్షకులకు అందించారని కొనియాడారు. ఈ భేటీకి సంబంధించిన ఫోటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. 'లెనిన్' చిత్రంలో అఖిల్ అక్కినేని టైటిల్ రోల్‌లో కనిపించగా, ఆయన సరసన భాగ్యశ్రీ బోర్సే కథానాయికగా నటించింది. ఈశ్వరీరావు, ప్రమోద్ పంజు, శివాజీ, బ్రహ్మాజీ, సునీల్, గెటప్ శ్రీను, శత్రు, రాంకీ వంటి ప్రముఖ నటీనటులు కీలక పాత్రలలో అద్భుతమైన నటనను ప్రదర్శించారు.

# ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై మాజీ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి ఆందోళన

**పోరుమామిళ్ల, జూలై 12( నంది పత్రిక)**ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్ )పై మాజీ పంచాయతీరాజ్ & రూరల్ డెవలప్మెంట్ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు.రాష్ట్రంలో ఎస్ఐఆర్ ప్రక్రియను తెలుగుదేశం పార్టీ హైజాక్ చేస్తున్నట్లు పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ పట్టించుకోవడం లేదని, బాధ్యులపై చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా ఫిర్యాదులు వచ్చినా కేంద్ర, రాష్ట్ర ఎన్నికల కమిషన్లు స్పందించడం లేదని విమర్శించారు.మంత్రి నారాయణ టెలికాన్ఫరెన్స్ నిర్వహించిన సమావేశంలో నెల్లూరు మున్సిపల్ కమిషనర్ ప్రత్యక్షంగా పాల్గొనడమే కాకుండా, తెలుగుదేశం పార్టీ అభివృద్ధి చేసిన 'మై టీడీపీ' యాప్ బాగుందని, దానిని వినియోగించుకోవాలని సూచించడంపై కూడా పెద్ద ఎత్తున ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు.రాష్ట్రంలోని నరసరావుపేట, తంబళ్లపల్లి, విశాఖపట్నం భీమిలి తదితర ప్రాంతాల్లో కూడా ఫిర్యాదులు వచ్చినప్పటికీ వాటిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదనే విమర్శలు వస్తున్నాయని అన్నారు.ఈ నెల 15వ



తేదీతో ఎస్ఐఆర్ ప్రక్రియకు చివరి రోజు కావడంతో వైఎస్సార్సీపీ బీఎల్ఓలు, నాయకులు, కార్యకర్తలు ప్రభుత్వ బీఎల్ఓలతో కలిసి ఓటర్ల జాబితాకు సంబంధించిన పూర్తి వివరాలు తెలుసుకోవాలని సూచించారు. ఈ ప్రక్రియ పూర్తయిన వెంటనే సెప్టెంబర్ నెలాఖరులోగానీ, అక్టోబర్ నెలలోగానీ స్థానిక సంస్థల ఎన్నికలు జరిగే అవకాశం ఉందని, స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన పార్టీ కార్యకర్తలకు చెప్పారని పేర్కొన్నారు. అందువల్ల వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని, ఎవ్వరూ భయపడాల్సిన అవసరం లేదని అన్నారు.ప్రజల్లో అధికార పార్టీపై నమ్మకం తగ్గిందని, ఉద్యోగులు, డ్వాక్రా మహిళలు, యువత, విద్యార్థులు, రైతులు అందరూ ప్రభుత్వంపై అసంతృప్తితో ఉన్నారని ఆయన వ్యాఖ్యానించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్సార్సీపీ అత్యధిక స్థానాలు కైవసం చేసుకోవాలని, పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి సూచించిన విధంగా ఒక్క సర్పంచ్ పదవిని కూడా నామినేషన్ ద్వారా అధికార పార్టీకి ఇవ్వకూడదని ఆయన గట్టిగా చెప్పారని పోతిరెడ్డి నాగార్జున రెడ్డి తెలిపారు.

# ఇంగళదహాల్ బిసి హాస్టల్‌కు తొమ్మిది నెలల్లో ముగ్గురు వార్డెన్లను మార్చారు.

### ఈ విషయంపై సమగ్ర విచారణ జరపాలి

**ఆదోని నంది పత్రిక ప్రతినిధి** ఈరోజు పత్రికా విలేకరుల సమావేశంలో డెమోక్రటిక్ స్టూడెంట్ ఫెడరేషన్ (డి ఎస్ ఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు ధనాపురం ఉదయ్ మాట్లాడుతూ ఇంగళదహాల్ బీసీ హాస్టల్‌లో కేవలం ఆరు నెలల వ్యవధిలోనే ముగ్గురు వార్డెన్లను మార్చడం పలు అనుమానాలకు వెలువెత్తుతున్నాయి. హాస్టల్‌లో చదువుతున్న విద్యార్థులు అసలు ఏ వార్డెన్‌ను గుర్తుపెట్టుకోవాలో కూడా తెలియని పరిస్థితి నెలకొంది. విద్యార్థుల సంక్షేమ, హాస్టల్ పరిపాలనపై ఈ తరచూ జరుగుతున్న మార్పులు ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉంది. తరచూ వార్డెన్ల మార్పు ఎందుకు జరుగుతోంది దీని వెనుక ఉన్న కారణాలేమిటి అనే అంశాలపై సంబంధిత అధికారులు పై సమగ్ర విచారణ చేపట్టాలి. ముఖ్యంగా డి బి సి డిస్టిక్ ఆఫీసర్ మరియు ఏ బీసీ డబ్ల్యూ ఓ అధికారుల పాత్రపై కూడా విచారణ జరిపి, వార్డెన్లను తరచూ మార్చడానికి గల కారణాలను విద్యార్థులు కు హాస్టల్



విద్యార్థులు తల్లితండ్రులు కు వెల్లడించాలి. ఒకవేళ ఈ వ్యవహారంలో ఏవైనా అవకతవకలు లేదా అధికారుల నిర్లక్ష్యం జరిగినట్లు తేలితే, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. అలాగే ప్రస్తుతం ఒక్కో వార్డెన్‌కు రెండు, మూడు హాస్టళ్లకు ఇంచార్జ్ బాధ్యతలు అప్పగిస్తున్నారు. ఒక హాస్టల్ వార్డెన్ మరో హాస్టల్‌కు వెళ్లిన సమయంలో విద్యార్థులకు ఏదైనా ప్రమాదవశాత్తు ఘటన జరిగినా లేదా అత్యవసర పరిస్థితి ఏర్పడినా దానికి బాధ్యత ఎవరు వహిస్తారు అనే ప్రశ్న తలెత్తుతోంది.కాబట్టి ప్రభుత్వం ప్రతి హాస్టల్‌కు శాశ్వతంగా ఒక హాస్టల్‌కు ఒకే వార్డెన్ విధానాన్ని అమలు చేసి, విద్యార్థుల భద్రత మరియు సంక్షేమాన్ని కాపాడాలని అధికారులను కోరుతున్నాము. ఈరోజు ఆదివారం ఆదోని లో బీసీ హాస్టల్ లో వార్డెన్ లు లేకపోవడం ప్రభుత్వ నియమాలను తుంగలో తొక్కుతూ ఇష్టం సారంగా విధులకు దుమ్మకొడుతూ హాస్టల్ వార్డెన్ ల పై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని డెమోక్రటిక్ స్టూడెంట్ ఫెడరేషన్ (డి ఎస్ ఎఫ్) విద్యార్థి సంఘం ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము.

# రెచ్చిపోతున్న రేషన్ మాఫియా.

**రేషన్ మాఫియాను అరికట్టడానికి ప్రతి ప్రభుత్వ రేషన్ షాపులో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి.**

**నూర్ అహ్మద్, మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి.**

**ఆదోని నంది పత్రిక ప్రతినిధి** ఆదోని ప్రాంతంలో రేషన్ బియ్యం బహిరంగ మార్కెట్ కు స్మగ్లింగ్ చేస్తున్నట్లు వస్తున్న వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. ప్రభుత్వాలు రేషన్ మాఫియాను పూర్తిగా కట్టడి చేయలేని పరిస్థితులు ఉన్నాయి కాబట్టి ప్రభుత్వం ప్రతి ప్రభుత్వ రేషన్ షాపులోనూ సిసి కెమెరాలను అమర్చి రేషన్ బియ్యం పక్కదారి పట్టకుండా గట్టి నిఘా ఏర్పాటు చేయాలని యం హెచ్ పి యస్ తరపున డిమాండ్ చేస్తున్నాము. రేషన్ బియ్యం మాఫియా ప్రతి సంవత్సరం వేల కోట్ల రూపాయల ప్రజాధనం లూటీ చేస్తున్నందున ప్రభుత్వం రేషన్ మాఫియాను ఉక్కుపాదం మోపి అణచి వేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము. మరోవైపు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలను ఉల్లంఘించి ప్రభుత్వ ఉద్దేశ్యాన్ని తూట్లు పొడుస్తూ గ్రామీణ ప్రజల జీవితాలను చిన్నాభిన్నం చేస్తున బెల్టు షాపులను మూసివేయాలని కూడా ప్రభుత్వాన్ని కోరుతున్నాము. ముఖ్యంగా ఆదోని ప్రాంతంలో గల గ్రామాల్లో ఇబ్బడి ముబ్బడిగా పెరుగుతున్న బెల్టు షాపులు విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు చేస్తున్నాయి. దీంతో గ్రామాల్లో గొడవలు కుటుంబ కలహాలు మరింత పెరుగుతున్నాయి. కాబట్టి బెల్టు షాపులు ఏర్పాటు అయిన చోట ఎక్సైజ్ శాఖ అధికారులను సస్పెండ్ చేయాలని ఆయా గ్రామాలలో బెల్టు షాపులను పూర్తిగా తొలగించి ఆదోని గ్రామీణ ప్రాంతాల్లో శాంతి నెలకొల్పాలని



ప్రభుత్వాన్ని కోరుతున్నాము.

# ప్రపంచంలోనే అతిపెద్ద స్వచ్ఛంద మహిళా సేవా సంస్థల్లో ఇన్నర్ వీల్ క్లబ్ ఒకటి



**ఇన్నర్ వీల్ క్లబ్ డిస్ట్రిక్ 302, 35వ అసెంబ్లీ క్లింకార ప్రారంభం**

**ఇన్నర్ వీల్ క్లబ్ డిస్ట్రిక్ చైర్మన్ గా అరేటి రాణి రత్నకుమారి ప్రమాణ స్వీకారం**

**వివిధ సంస్థలకు అంబులెన్స్ కు రూ లక్ష 30 వేలు సహకారం**

**భీమవరం బ్యూరో చీఫ్ జూలై 12 నంది పత్రిక** ప్రపంచ వ్యాప్తంగా మహిళల సారథ్యంలో నడుస్తున్న అతిపెద్ద స్వచ్ఛంద సేవా సంస్థలలో ఒకటి ఇన్నర్ వీల్ క్లబ్ అని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. భీమవరం ఆనంద పంక్షన్ హాల్లో భీమవరం ఇన్నర్ వీల్ క్లబ్, భీమవరం బ్లోసమ్స్ అధ్వర్యంలో ఆదివారం ఇన్నర్ వీల్ క్లబ్ డిస్ట్రిక్ 302, 35వ అసెంబ్లీ క్లింకార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇన్నర్ వీల్ క్లబ్ డిస్ట్రిక్ చైర్మన్ గా అరేటి రాణి రత్నకుమారి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ నాగరాణి, ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ ఇన్నర్ వీల్ క్లబ్ విద్య, పర్యావరణ పరిరక్షణ, మహిళా సాధికారత, ఆరోగ్య శిబిరాలు, అత్యవసర సహాయం వంటి ఎన్నో అద్భుతమైనసేవాకార్యక్రమాలను నిర్వహించడం అభినంద నీయమన్నారు. ఇంటర్నేషనల్ ఇన్నర్ వీల్ క్లబ్ వైస్ ప్రెసిడెంట్ సరిత లునాని మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద స్వచ్ఛంద మహిళా సేవా సంస్థల్లో ఇన్నర్ వీల్ క్లబ్ ఒకటి అని, 100కు పైగా దేశాల్లో దాదాపు లక్ష మందికి పైగా సభ్యులతో మహిళా సాధికారత అని అన్నారు. డిస్ట్రిక్ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన అరేటి రాణి మాట్లాడుతూ ఇచ్చిన బాధ్యతలను చిత్తశుద్ధితో నిర్వర్తించి క్లబ్ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ బాలికల హాస్టల్ కు రూ 50 వేలు బి కనకదుర్గ సహకారంతోను, అదే విధంగా సెయింట్ మేరీస్ ప్లేలేటివ్ కు రూ 30 వేలు,ఏలూరు అంబులెన్స్ కు రూ 25 వేలు, ఫ్లస్ ఆర్గనైజింగ్



రూ 25 వేలు సహకరాన్నిఅందించామన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే అంజిబాబు సతీమణి సత్యవాణి, భీమవరం ఇన్నర్ వీల్ క్లబ్ చైర్మన్ గంధం శ్రీదేవి, క్లబ్ అడ్వైజర్ బి కనకదుర్గ, కో చైర్మన్ పి ప్రమీల, సెక్రటరీ సిహెచ్ అమ్మాజీ, జాయింట్ సెక్రెటరీ బి ప్రత్యూష, ట్రెజరర్ ఐ రమ్య పాల్గొన్నారు.




# సినిమా థియేటర్లలో "ఎస్ఐఆర్" అవగాహన దృశ్యాలు తప్పక ప్రదర్శించాలి..!!

### థియేటర్ యాజమాన్యాలకు జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ఆదేశాలు

**కడప, బ్యూరో చీఫ్ జూలై 12: నంది పత్రిక** ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు జిల్లాలోని అన్ని సినిమా థియేటర్లలో ఈ నెల 14 వ తేదీ వరకు ప్రచార దృశ్యాలు, చిత్రాలను తప్పకుండా ప్రదర్శించాలని... థియేటర్ యాజమాన్యాలు, అధికారులకు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయ ఆదేశాల మేరకు.. ఇప్పటికే జిల్లా సమాచార, పౌరసంబంధాల శాఖ ద్వారా థియేటర్ యాజమాన్యాలకు అవసరమైన సూచనలు జారీ చేసామని జిల్లా కలెక్టర్ తెలిపారు. అలాగే ఆయా మండలాల పరిధిలోని రెవెన్యూ అధికారులు కూడా సంబంధిత సినిమా థియేటర్ యాజమాన్యాలకు సూచనలు అందించాలన్నారు. ప్రతి సినిమా ప్రారంభానికి ముందు, అలాగే విరామ సమయంలో ఈ నెల 14వ తేదీ వరకు తప్పనిసరిగా ఎస్ఐఆర్ అవగాహన దృశ్యాలు నిరంతరాయంగా ప్రదర్శించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు అన్ని సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేసి ఆదేశాలను కచ్చితంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

# నేడు (జూలై 13న) జిల్లా, డివిజన్, మండల కేంద్రాలలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరం, బ్యూరో చీఫ్ జూలై 12, నంది పత్రిక** జిల్లా ప్రజల సమస్యలను వేగవంతంగా పరిష్కరించేందుకు ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమం జూలై 13వ తేదీన జిల్లా కలెక్టరేట్‌తో పాటు అన్ని డివిజన్ మరియు మండల కేంద్రాలలో నిర్వహించబడుతుందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. అదేవిధంగా రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం కూడా నిర్వహించబడుతుందని పేర్కొన్నారు. ప్రజలు తమ సమస్యలకు సంబంధించిన అర్జీలను సంబంధిత ఆధార పత్రాలతో సమర్పించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. అర్జీల స్వీకరణ, పరిశీలన మరియు పరిష్కార ప్రక్రియను మరింత పారదర్శకంగా నిర్వహించేందుకు జిల్లా మరియు మండల స్థాయి అధికారుల



సమన్వయంతో ప్రత్యేక ఏర్పాట్లు చేయబడినట్లు తెలిపారు. అర్జీదారులు తమ ఫిర్యాదులను అధికారిక వెబ్‌సైట్ ఎవవఎశీయిఎ.ఖజూ.స్త్రశీజ.ఱఅ ద్వారా కూడా నమోదు చేసుకోవచ్చని తెలిపారు. అర్జీల స్థితి, పరిష్కార ప్రక్రియ లేదా ఇతర సమాచారం కోసం "మీకోసం" టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్ నంబర్ 1100 ను సంప్రదించవచ్చని సూచించారు. వేసవి ఎండలు తీవ్రంగా ఉన్న నేపథ్యంలో పిజిఆర్ఎస్‌కు హాజరయ్యే ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ముఖ్యంగా నడవలేని వారు, మంచానికే పరిమితమైన వారు, తీవ్రమైన అనారోగ్యంతో బాధపడుతున్న వారిని పిజిఆర్ఎస్ కేంద్రాలకు తీసుకురావద్దని తెలిపారు. అలాంటి వారి సమస్యలను కుటుంబ సభ్యులు లేదా ప్రతినిధుల ద్వారా తెలియజేయవచ్చని పేర్కొన్నారు. పిజిఆర్ఎస్‌కు హాజరయ్యే ప్రజల కోసం తాగునీరు, అల్పాహారం, భోజనం వంటి సౌకర్యాలతో పాటు వికలాంగులకు ప్రత్యేక ఏర్పాట్లు చేయబడినట్లు తెలిపారు. అందిన అర్జీలపై నిరంతర పర్యవేక్షణ చేపట్టి, సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు. అదేవిధంగా ప్రతి శుక్రవారం నియోజకవర్గ స్థాయిలో నిర్వహిస్తున్న ప్రత్యేక పిజిఆర్ఎస్ కార్యక్రమాలను కూడా ప్రజలు వినియోగించుకొని తమ సమస్యలను పరిష్కరించుకోవాలని కలెక్టర్ కోరారు.

# సీమ ద్రోహి జగన్: నిమ్మల

రాయలసీమకు గొడ్డలి పార్టీ నేత జగన్ ద్రోహం చేశాడని మంత్రి నిమ్మల రామానాయుడు ధ్వజమెత్తారు. ఆయన ఐదేళ్ల పాలనలో ఇరిగేషన్ ప్రాజెక్టుల్లో అరబస్తా సిమెంటు, తట్టెడు మట్టి వేసిన దాఖలాలూ లేవని చెప్పారు. హంద్రీ-నీవా మోటారు, విద్యుత్ బిల్లులు చెల్లించలేదన్నారు. శ్రీసత్యసాయి జిల్లా హిందూపురం మండలం రాచపల్లివద్ద ఆదివారం హంద్రీనీవా మడకశిర



ఉపకాలువ వెడల్పు పనులను ఎమ్మెల్యే బాలకృష్ణతో కలిసి నిమ్మల ప్రారంభించారు. శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఎక్స్‌కవేటర్‌ను బాలకృష్ణ ఆపరేట్ చేయగా.. మంత్రి ఆయన పక్కనే నిలుచున్నారు. అనంతరం నిమ్మల మాట్లాడుతూ కూటమి అధికారం చేపట్టాక ఇరిగేషన్‌కు రూ.25వేల కోట్లు కేటాయించామని, ఇందులో రూ.12వేల కోట్లు రాయలసీమకే ఇచ్చామని తెలిపారు. ఐదేళ్ల గొడ్డలి పార్టీ హయాంలో రూ.2 వేల కోట్లు మాత్రమే కేటాయించారని.. దీనినిబట్టి రాయలసీమపై ఎవరికి ఎంత ప్రేమ ఉందో అర్థమవుతోం దన్నారు. రాయలసీమను రతనాలసీమగా మార్చాలనే దృఢ సంకల్పంతో వెనుకబడిన మడకశిర బ్రాంచ్ కెనాల్‌కు చంద్రబాబు ప్రాధాన్యం ఇస్తున్నారని.. హిందూపురం, పెనుకొండ, మడకశిర నియోజకవర్గాలను సుభిక్షం చేయడానికి రూ.790 కోట్లు కేటాయించారని తెలిపారు.

# డీకే శివకుమార్ జీవిత చరిత్రలో యెజ్డీ బైక్ కథ..

### 40 ఏళ్ల నాటి జ్ఞాపకాలకు కొత్త జీవం!

రాజకీయాల్లో ఎంత ఉన్నత స్థాయికి చేరినా, తమ మూలాలను, పాత జ్ఞాపకాలను కొందరు మర్చిపోలేరు. కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్ కూడా ఆ కోవలోకే వస్తారు. ఆయన రాజకీయ ప్రస్థానంలో, ముఖ్యంగా విద్యార్థి దశలో కీలక పాత్ర పోషించిన ఓ పాత యెజ్డీ రోడ్‌కింగ్ మోటార్‌సైకిల్ కథ ఇప్పుడు ఆయనపై వస్తున్న ఓ జీవిత చరిత్ర పుస్తకం ద్వారా వెలుగులోకి వచ్చింది. అధికారం, బాధ్యతల నడుమ కూడా వ్యక్తిగత జ్ఞాపకాలకు ఆయన ఎంత విలువ ఇస్తారో ఈ కథనం తెలియజేస్తోంది.

సుమారు 1980వ సంవత్సరంలో, కాలేజీ రోజుల్లో శివకుమార్ రూ.10,400 వెచ్చించి యెజ్డీ రోడ్‌కింగ్ 250సీసీ బైక్‌ను కొనుగోలు చేశారు. ఆ బైక్ నెంబరు జజూా 7684. విద్యార్థి రాజకీయాల్లో చురుగ్గా ఉన్న ఆ రోజుల్లో ప్రచారానికి, హాస్టళ్లు, కాలేజీ గ్రౌండ్ల మధ్య తిరగడానికి ఆయన ఈ బైక్‌నే ఎక్కువగా వాడేవారు. అది ఆయన ఉత్సాహభరితమైన యవ్వనానికి ప్రతీకగా నిలిచింది. అయితే, 1989లో ఎమ్మెల్యేగా ఎన్నికై, ఆ తర్వాత అనతికాలంలోనే మంత్రిగా రాజకీయాల్లో వేగంగా ఎదుగుతున్న క్రమంలో ఆ బైక్ వాడకం తగ్గింది. దీంతో బెంగళూరులోని సదాశివనగర్‌లోని ఆయన ఇంటి ఆవరణలో ఓ మూలన పడి తుప్పుపట్టిపోయింది. ఏళ్ల తర్వాత, శివకుమార్ సన్నిహిత మిత్రుడు శ్యామ్ ఆ బైక్‌ను గమనించారు. మరో సహాయకుడు రాజశేఖర్‌తో కలిసి దానిని పునరుద్ధరించాలని నిర్ణయించుకున్నారు. వింటేజ్ బైక్‌ల పునరుద్ధరణలో నిపుణుడైన సుప్రీత్ నాయక్ నేతృత్వంలో ఈ ప్రాజెక్ట్ మొదలైంది. చెన్నై, మైసూరు, ముంబై, చివరకు వియత్నాం నుంచి కూడా అరుదైన విడిభాగాలను తెప్పించారు. దాదాపు ఆరు నెలలకు పైగా శ్రమించి, బైటరాయణపుర, కత్రిగుప్పెలోని మెకానిక్‌ల సహాయంతో ఆ బైక్‌కు పూర్వ వైభవం తీసుకొచ్చారు. దాని ఇంజిన్‌కు ప్రత్యేక గుర్తింపు అయిన "డుగ్ డుగ్ డుగ్" శబ్దాన్ని తిరిగి వినిపించేలా చేశారు.

జూన్ 2024లో, జేపీ నగర్‌లో ఉన్న శివకుమార్‌కు ఈ పునరుద్ధరించిన బైక్‌ను చూపించి ఆశ్చర్యపరిచారు. దాన్ని చూడగానే ఆయన కళ్లలో ఆనందం వెల్లివిరిసింది. వెంటనే కిక్ స్టార్ట్ చేసి, మురిసిపోయారు. 2024 సెప్టెంబరులో పాత, కొత్త ఫొటోలతో సహా దానిని ఆయనకు అందజేశారు. దాన్ని ఒక కుటుంబ వారసత్వ సంపదలా భావించి భద్రపరుచుకున్నారు.

# జిల్లా అభివృద్ధికి అంకితభావంతో పనిచేసిన జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డికి ఘన వీడ్కోలు





## ప్రభుత్వ సంక్షేమఅభివృద్ధి కార్యక్రమాల అమలులో విశేష సేవలు అందించారు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరం బ్యూరో చీఫ్ జూలై 12నంది పత్రిక** పశ్చిమగోదావరి జిల్లా అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తూ ప్రజల మన్ననలు పొందిన జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి సేవలు చిరస్మరణీయమని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి కొనియాడారు. ఆంధ్రప్రదేశ్ క్యాపిటల్ రీజియన్ డెవలప్మెంట్ అథారిటీ( ఏపీ సి ఆర్ డి ఎ) అడిషనల్ కమిషనర్‌గా విజయవాడకు బదిలీ అయిన సందర్భంగా స్థానిక ఆనంద్ ఇన్ ఫంక్షన్ హాల్‌లో శనివారం నిర్వహించిన వీడ్కోలు, సన్మాన కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ, ప్రభుత్వ సంక్షేమ పథకాల సమర్థవంతమైన అమలు, అభివృద్ధి కార్యక్రమాల పర్యవేక్షణ, ప్రజలకు వేగవంతమైన సేవలందించడంలో జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి విశేష ప్రతిభ కనబరిచారని తెలిపారు. జిల్లా పరిపాలనలో పారదర్శకత, బాధ్యతాయుతమైన విధానాలు, ప్రజాకేంద్రీకృత దృక్పథంతో పనిచేస్తూ ప్రభుత్వ లక్ష్యాల సాధనలో కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. జిల్లాలో నిర్వహించిన రీ సర్వే కార్యక్రమం, పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ, ధాన్యం సేకరణ, భూ సమస్యల పరిష్కారం వంటి కీలక కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేయడంలో ఆయన చేసిన కృషి ప్రశంసనీయమని కలెక్టర్ అన్నారు. ప్రజలకు సంబంధిత సేవలు వేగవంతంగా అందేలా క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ చేపట్టారని తెలిపారు. జిల్లాలో ఒక దశలో తలెత్తిన పెట్రోల్, డీజిల్, యూరియా కొరత వంటి క్లిష్ట పరిస్థితుల్లో ప్రణాళికాబద్ధంగా రేయింబవళ్లు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ పరిస్థితులను సమీక్షించి, అత్యంత తక్కువ సమయంలో సమస్యలను పరిష్కరించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకున్నారని కొనియాడారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న పీజీఆర్ఎస్, రీ సర్వే, భూ సమస్యల పరిష్కారం, ప్రజా సానుకూల స్పందన, యోగాంధ్ర వంటి అంశాల్లో ఒకప్పుడు వెనుకబడిన స్థానంలో ఉన్న జిల్లాను రాష్ట్ర స్థాయిలో రెండో, మూడో స్థానాలకు చేర్చడంలో ఆయన నాయకత్వం, కృషి విశేషమని కలెక్టర్ పేర్కొన్నారు. "భవ్య భీమవరం" కార్యక్రమంలో భాగంగా భీమవరం పట్టణ సుందరీకరణ, మౌలిక సదుపాయాల అభివృద్ధి, ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయాన్ని పెంపొందించి మంచి ఫలితాలు సాధించడంలో జాయింట్ కలెక్టర్ కీలక పాత్ర పోషించారని అన్నారు. ఇదే అంకితభావంతో భవిష్యత్తు బాధ్యతలను నిర్వర్తించి ఉన్నత పదవులను అధిరోహించాలని ఆకాంక్షించారు. అంతకుముందు రెవెన్యూ డివిజనల్ అధికారులు, జిల్లా అధికారులు, తహసిల్దారులు, రెవెన్యూ అధికారులు, కలెక్టరేట్ ఉద్యోగులు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ, జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి జిల్లా అభివృద్ధికి అందించిన సేవలను ప్రశంసిస్తూ ఆయనకు ఘనంగా వీడ్కోలు పలికారు. తనకు కల్పించిన సన్మానానికి స్పందించిన జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, జిల్లాలో సాధించిన ప్రతి విజయానికి అధికారుల సమిష్టి కృషి, సమన్వయమే కారణమని అన్నారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో పశ్చిమగోదావరి జిల్లాను రాష్ట్రంలో అగ్రస్థానాల్లో నిలిపేందుకు అందరూ అంకితభావంతో పనిచేశారని తెలిపారు. పశ్చిమగోదావరి జిల్లాలో పనిచేయడం తన పరిపాలనా జీవితంలో ఒక గొప్ప అనుభవమని పేర్కొన్న ఆయన, ఇక్కడ పనిచేసిన కాలంలో ఎన్నో విలువైన అనుభవాలు, పరిపాలనా మెలుకువలు నేర్చుకున్నానని చెప్పారు. రైతు కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తిగా రైతుల సంక్షేమం, వారి ఆర్థికాభివృద్ధి కోసం ప్రత్యేక శ్రద్ధతో పనిచేశానని పేర్కొన్నారు. జిల్లా ప్రజలు, అధికారులు, ఉద్యోగులు అందించిన సహకారానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి దంపతులను దుశ్శాలువలు, పూలమాలలతో ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు. అనంతరం జిల్లా అధికారులు, ఉద్యోగులు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులు కూడా ఆయనను ఘనంగా సన్మానించి జ్ఞాపికలను బహూకరించారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో పి.ప్రభాకర్, రెవెన్యూ డివిజనల్ అధికారులు దాసిరాజు, కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, ఎం.సూర్యరావు, జిల్లాలోని తహసిల్దారులు, ఎంపీడీవోలు, జిల్లా కలెక్టరేట్ అధికారులు, మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది, ఉద్యోగులు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



## రైతు బాంధవుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు....

### ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటనను విజయవంతం చేయాలి...

### పిచ్చుకలంకలో రైతులతో ముఖాముఖిలో పాల్గొనాలి...

**ధవలేశ్వరం బ్యూరో చీఫ్ జూలై 12 నంది పత్రిక** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతు బాంధవుడు ఎమ్మెల్యే బండారు సత్యానందరావు కొనియాడారు. గోదావరి డెల్టాకు జీవనాడి లాంటి సర్ ఆర్థర్ కాటన్ ధవలేశ్వరం ఆనకట్ట గేట్ల మరమ్మత్తులు, ఆధునీకీకరణ పనులను సోమవారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రారంభిస్తారని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా కొత్తపేట నియోజకవర్గంలోని బొబ్బర్లంక గ్రామం వద్ద ఉన్న పిచ్చుక లంకలో రైతులతో ముఖాముఖిలో ముఖ్యమంత్రి పాల్గొంటారని ఎమ్మెల్యే తెలిపారు. రావులపాలెం క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గోదావరి డెల్టా రైతాంగానికి, ఉభయ గోదావరి జిల్లాలోని 10.50 లక్షల ఎకరాలకు సాగునీరు అందించడానికి, మురుగనీరు పారుదల వ్యవస్థ మెరుగదల కోసం ఈ కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందన్నారు. వరదల నియంత్రణ సమయంలో, కాలువలకు నీటి విడుదల సమయంలో బ్యారేజీ ప్రాముఖ్యత అత్యంత కీలకమన్నారు. 2014వ సంవత్సరంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడు 63 గేట్లను ఆధునికీకరించడం జరిగిందన్నారు.2019 తరువాత వైసిపి పాలనలో కనీసం గేట్ల మరమ్మత్తులు కూడా నోచుకోలేదన్నారు. ఆయిల్, గ్రీజు పెట్టడం, బ్యారేజి నిర్వహణ పనులు కూడా చేపట్టకపోవడంతో, ఎప్పటికప్పుడు చేపట్టాల్సిన ఆపరేషనల్ మెయింటెనెన్స్ కార్యక్రమాలు చేపట్టకపోవడంతో బ్యారేజీ ఎక్కువగా నష్టపోయిందన్నారు. దీనితో కాటన్ బ్యారేజీని కాపాడుకోవడంతోపాటు భవిష్యత్తులో ఎటువంటి ఇబ్బందులు రాకుండా ఉండడానికి రూ.150 కోట్లను మంజూరు చేసి 117 గేట్లను ఆధునీకరించడం కోసం ముఖ్యమంత్రి చేతుల మీదుగా సోమవారం పనులు ప్రారంభించనున్నారని తెలిపారు. గోదావరి డెల్టా ప్రజల పట్ల, రైతాంగం పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఉన్న చిత్తశుద్ధికి ఇదే నిదర్శనమన్నారు. 2014లో రూ.31.77 కోట్లతో చంద్రబాబు నాయుడు గేట్ల మరమ్మతులు చేపట్టారని, మరలా ఇప్పుడు రూ.150 కోట్లతో చంద్రబాబు నాయుడు మిగిలిన గేట్లు మరమ్మత్తులు కూడా చేపడుతున్నారని తెలిపారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు కనీసం గేట్లకు గ్రీజు కూడా పూసిన దాఖలాలు లేవన్నారు. గేట్లు ఎలా ఉన్నాయి? రోప్లు ఎలా ఉన్నాయి? అనేది పట్టించుకోకుండా పూర్తిగా కాటన్ బ్యారేజీ ని వైసీపీ ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి గాలికి వదిలేసారని ఆయన దుయ్యబట్టారు. కాటన్ బ్యారేజ్ అస్తిత్వమే ప్రమాదంలో పడిన తరుణంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక చంద్రబాబు నాయుడు వెంటనే ఈ పనులు చేపట్టడానికి నిధులు మంజూరు చేయడం ద్వారా ఆయన అభివృద్ధి ప్రదాత అని మరోసారి నిరూపితమైందన్నారు. కొత్తపేట నియోజకవర్గంలో సెంట్రల్ డెల్టాకు కీలకమైన లొల్ల లాకుల పునర్నిర్మాణానికి నిధులు కోరిన వెంటనే రూ.74.20 కోట్లు మంజూరు చేశారని ఆయన ప్రశంసించారు. గొడ్డలి పార్టీ అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్రంలో సాగునీటి వ్యవస్థను పూర్తిగా గాలికి వదిలేసిందన్నారు. తుంగభద్ర ప్రాజెక్టు గేట్లు కొట్టుకుపోతే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి ఆ ప్రాజెక్టు గేట్లను కొత్తవి ఏర్పాటు చేయించి రాయలసీమ రైతాంగాన్ని ఆదుకున్నారన్నారు. పట్టిసీమ ప్రాజెక్టు ద్వారా కృష్ణ డెల్టా ఆయకట్టును స్థిరీకరించారన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని పరుగులు పెట్టిస్తున్నారన్నారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చే క్రమంలో భాగంగా సాగులో ఆధునిక వ్యవసాయ పద్ధతులు అనుసరణ, డ్రోన్లు, ప్రకృతి సేద్యం,డిమాండ్ ఆధారిత పంటల ప్రోత్సాహం వంటి కార్యక్రమాలతో ముఖ్యమంత్రి ముందడుగు వేస్తున్నారని తెలిపారు. 70 శాతం ప్రజానీకం వ్యవసాయం మీదే ఆధారపడి ఉన్నారని, నీటిపారుదల రంగానికి పెద్దపీట వేస్తూ, వ్యవసాయ రంగాన్ని ముందుకు తీసుకు వెళ్తూ రాష్ట్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అవిశ్రాంతంగా పనిచేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాక వల్ల భవిష్యత్తులో పిచ్చుకలంక ప్రాంతంలో టూరిజం అభివృద్ధి చేయడానికి దోహదపడుతుందని ఆశిస్తున్నానన్నారు. గోదావరి డెల్టా ఆధునికీకరణ పనుల్లో భాగంగా ఏటిగట్ల పటిష్టత, రహదారుల నిర్మాణం, నదీ పాతానికి గురయ్యే ప్రాంతాల్లో గ్రోయిన్ల నిర్మాణం మొదలైన అంశాలను ఆయన దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటనలో భాగంగా కూటమి నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.



# "సీఎం చంద్రబాబు ముందుచూపు వల్లే కృష్ణా డెల్టాకు సాగునీటి జీవనాడి"



- "పట్టిసీమ గోదావరి జలాలకు ఘనంగా జలహారతి ఇచ్చిన దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్..
- పెదవేగి మండలం జానంపేట లోని పోలవరం రైట్ మెన్ కెనాల్ ఆక్విడెక్ట్ దగ్గర గోదావరమ్మకు పసుపు, కుంకుమలతో ఎమ్మెల్యే చింతమనేని ఆత్మీయ పూజలు..
- ఎల్ నినో విపత్కర పరిస్థితుల్లో పట్టిసీమ లేకపోతే గ్రామాలు ఖాళీ చేయాల్సి వచ్చేది..
- సీఎం చంద్రబాబు ఆశీస్సులతో, నా ఈ పదవీ కాలంలోనే పెదవేగి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ పూర్తి చేసి భూమి, ఆకాశం ఉన్నంతవరకు రైతులకు నీటి ఇబ్బంది లేకుండా చేస్తా..:
- దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ వెల్లడి
- గత పాలకులవన్నీ బూటకపు మాటలే.. సిద్ధం సభల వాక్కులు ,క్యాట్ వాక్‌లు ఏమైపోయాయని చింతమనేని ప్రభాకర్ నిలదీత..

**జానంపేట (పెదవేగి), బ్యూరో చీఫ్ జూలై 12: నంది పత్రిక** రైతాంగం సస్యశ్యామలంగా, సుభిక్షంగా ఉండటమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ స్పష్టం చేశారు. పట్టిసీమ ఎత్తిపోతల పథకం ద్వారా గోదావరి జలాలు కృష్ణా డెల్టాకు విడుదలైన సందర్భంగా.. పెదవేగి మండలం జానంపేట వద్ద ఉన్న పోలవరం రైట్ మెన్ కెనాల్ ఆక్విడెక్ట్ వద్ద ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ కూటమి ముఖ్య నాయకులతో కలిసి గోదావరి తల్లికి పసుపు, కుంకుమలు సమర్పించి, కర్పూర నీరాజనాలతో ఘనంగా జలహారతి ఇచ్చారు. పంటలు సమృద్ధిగా పండి, రైతాంగం సుభిక్షంగా ఉండేలా దీవించాలని గోదావరి అమ్మను వేడుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ.. గత పాలకుల నిర్లక్ష్యం, ప్రపంచాన్ని వణికిస్తున్న ఎల్ నినో తీవ్ర ప్రభావం వల్ల నేడు దిగువ ప్రాంత రైతాంగం నారు పోస్తే బ్రతికించుకోవడానికి కూడా దేవుడు కరుణించనటువంటి విపత్కర పరిస్థితుల్లో ఉన్నామన్నారు. ఇలాంటి తీవ్ర వర్షాభావ పరిస్థితుల్లో సైతం ఈనాడు కృష్ణా డెల్టా బ్రతుకుతుందంటే దానికి కారణం ఆనాడు 2014లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీసుకున్న చారిత్రాత్మక పట్టిసీమ నిర్ణయం మరియు ఆయన ముందుచూపేనని కొనియాడారు. ఈ పదేళ్లుగా పట్టిసీమ ద్వారానే ఈ ప్రాంతం పండుతోందని, ఆ మహత్కార్యాన్ని రైతాంగమంతా బలంగా నమ్ముతోందని చెప్పారు.

**పట్టిసీమ లేకపోతే ఊళ్లు ఖాళీ అయ్యేవి:** కృష్ణా డెల్టాకు చివరి ఆయకట్టు అయిన ఏలూరు రూరల్ మండలంలో కనీసం తాగడానికి కూడా సరైన నీరు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవేళ ఈరోజు పట్టిసీమ ప్రాజెక్ట్ గనుక లేకపోయి ఉంటే, ఈ ప్రాంత ప్రజలు ఊళ్లు ఖాళీ చేసి వలస వెళ్లడం తప్ప మరో మార్గం లేకపోయేదన్నారు. ప్రస్తుత ఎల్ నినో పరిస్థితులను ఎదుర్కొని, రైతులకు, కౌలు రైతులకు సాగునీరు అందించి ధైర్యాన్ని కల్పించేందుకు సీఎం చంద్రబాబు నాయుడు , డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ , జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు నిరంతరం చర్చిస్తూ సమీక్షిస్తున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి సోమవారం మధ్యాహ్నం పోలవరం వస్తున్నారని, పెదవేగి మండలంలో సరైన వర్షపాతం లేక ఆయిల్ పామ్, కొబ్బరి తోటలు ఎండిపోయే పరిస్థితి వచ్చిందని, ఈ విపత్కర అంశాన్ని నేరుగా సీఎం దృష్టికి తీసుకువెళతామని స్పష్టం చేశారు.



**బూటకపు మాటల పాలకులకు గట్టి కౌంటర్:** గత గొడ్డలి పార్టీ పాలకుల బూటకపు తీరును ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తీవ్రస్థాయిలో నిలదీశారు. కొందరు బూటకపు మాటలతో తామేదో పేపర్లపై శాంక్షన్లు తెచ్చామని గొప్పలు చెప్పుకున్నారని, కానీ కనీసం ఒక ఇటుక రాయి వేయడం గానీ, పునాదులు తవ్వడం గానీ ఎక్కడైనా చేశారా అని నిలదీశారు. "నేను 2014-19 మధ్య కాలంలో తెచ్చిన మంజూరులనే తాము మళ్లీ తెచ్చామని అబద్ధాలు చెప్పారు. 'సిద్ధం' సభల్లో ఇక్కడే శంకుస్థాపనలు చేశామని ప్రగల్భాలు పలికారు. మరి ఈరోజు వాళ్ల బూటకపు వాక్కులు ఏమైపోయాయి? వాళ్ల క్యాట్ వాక్‌లు ఏమైపోయాయి?" అంటూ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఎద్దేవా చేశారు.

**పెదవేగి లిఫ్ట్ ప్రాజెక్ట్‌తో శాశ్వత పరిష్కారం:** తన ప్రస్తుత 2024-29 ఎమ్మెల్యే పీరియడ్‌లోనే ముఖ్యమంత్రి గ ఆశీస్సులతో పెదవేగి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ ను పూర్తి చేసి తీరుతామని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ సగర్వంగా ప్రకటించారు. ఈ భూమి ఆకాశం ఉన్నంతవరకు పెదవేగి ప్రాంతానికి నీటి ఇబ్బంది లేకుండా, రైతాంగం వెనక్కి తిరిగి చూసుకునే పని లేకుండా నీటితో సస్యశ్యామలం చేయడమే తన ధ్యేయమన్నారు. ప్రస్తుతం పెదవేగి, కూచింపూడి, న్యాయంపల్లి, రాట్నాలకుంట, రాయన్నపాలెం గ్రామాలు సగం నీరు ఉండి, సగం నీరు లేక ఇబ్బందులు పడుతున్నాయని, ఆయా గ్రామాల ప్రజల జీవితాల్లో నీటి లభ్యత ద్వారా వెలుగులు నింపడమే కూటమి ప్రభుత్వ ఆశయమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ జలహారతి కార్యక్రమంలో దెందులూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ గారపాటి రామ సీత, బిజెపి జిల్లా అధ్యక్షులు చౌటపల్లి విక్రమ్ కిషోర్, టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు బొప్పన సుధా, జల వనరుల శాఖ అధికారులు, మండల పార్టీల అధ్యక్షులు, క్లస్టర్ ఇంచార్జిలు సహా పలువురు కూటమి నాయకులు కార్యకర్తలు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..





printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com

నంది పత్రిక

సోమవారం 13 - 07 -2026

# సర్ కార్యక్రమం ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి





## రాష్ట్ర టిడిపి కార్యదర్శి పెనుగొండ నియోజకవర్గ పరిశీలకులు డాక్టర్ గోగిశెట్టి నరసింహారావు

**అనంతపురం బ్యూరో చీఫ్ జూలై 12 నంది పత్రిక** ప్రతి ఒక్కరు ఓటు హక్కును కలిగి ఉండాలని ప్రతి భారతీయ పౌరునికి ఓటు హక్కు చాలా విలువైనదని ఆ ఓటు హక్కును నమోదు చేసుకునే అవకాశం వచ్చిందని అవకాశాన్ని సద్విని చేసుకోవాలని రాష్ట్ర టిడిపి కార్యదర్శి పెనుగొండ నియోజకవర్గం పరిశీలకులు డాక్టర్ గోగిశెట్టి నరసింహారావు అన్నారు. ఈ సందర్భంగా పెనుగొండ నియోజకవర్గం లో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ విధానం స్పెషల్ ఇంటెన్సివ్ (ఎస్ ఐ ఆర్) కార్యక్రమం చురుగ్గా జరుగుతుంది. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రాష్ట్ర మంత్రి సవిత పర్యవేక్షణలో పెనుగొండ నియోజకవర్గం పరిశీలకులు డాక్టర్ గోపిశెట్టి నరసింహారావు గత మూడు రోజుల నుండి సోమందేపల్లి మండల కేంద్రం అలాగే రోద్దం మండల కేంద్రం ,పరిగి మండల కేంద్రం సుడిగాలి పర్యటన చేశారు. ఆదివారం నాడు రోద్దం,పరిగి మండల కేంద్రాలలో ఓటర్సు పెద్ద ఎత్తున తరలివచ్చి వారి ఓట్లను బూతుల వారిగా ఓటర్స్ ను పరిశీలించుకుని నమోదు చేయడం జరుగుతున్నది. అలాగే టిడిపి నియోజకవర్గ పరిశీలకులు గోగిశెట్టి నరసింహారావు, రాష్ట్ర స్వచ్ఛంద కార్పొరేషన్ డైరెక్టర్ మంజునాథ్ ,టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి హనుమప్ప ఓటర్ లిస్ట్ క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్క ఓటరు తమ వివరాలను బిఎల్ఓ లకు ఇచ్చి తమ ఓటులో ఏమైనా లోటుపాట్లు ఉంటే చూసుకొని ప్రతి ఒక్కరు సహకరించాలని వారు తెలిపారు. ఈనెల 14వ తేదీ వరకు ఈ అవకాశం ఉందని అందరూ ఓటు హక్కును నమోదు చేసుకుని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఇన్చార్జి అశ్వర్థప్ప బి ఎల్ వో సుహేబ్ అశ్విని మాజీ సర్పంచ్ రత్నమ్మ పెనుగొండ నియోజకవర్గం పరిగి.రొద్దం, ఎమ్మార్వో, మండల 5 మ్యాన్ కమిటీ సభ్యులు, సూరి కె.వి.రామచంద్ర క్లస్టర్ రామాంజనేయులు 57వ బూత్ వినోద్ 58వ బూత్ రాము ,అనిల్ ,మహేంద్ర, బాలు ,కాల్వపల్లి శ్రీనివాసులు,పాల్గొన్నారు

సీనియర్ నాయకులు పెనుగొండ పట్టణ కన్వీనర్ శ్రీరాములు యాదవ్, లైవ్ స్టాక్ డైరెక్టర్ వెంకటేష్ సీనియర్ నాయకులు నాగభూషణం కాల్వపల్లి శ్రీనివాసులు మాధవనాయుడు మాజీ జెడ్పిటిసి చిన్నప్పయ్య , టైలర్ ఆంజనేయులు , సీనియర్ నాయకులు వెంకటరమణ రెడ్డి రొద్దం మండలం కన్వీనర్ నరహరి ,రొద్దం సొసైటీ సింగిల్ విండో అధ్యక్షులు నీరుగంటి వీరాంజినేయులు , డీలర్ చెన్నకేశవులు రొద్దం మండల ప్రధాన కార్యదర్శి క్రిష్టప్ప పాల్గొన్నారు.





# శస్త్ర చికిత్స అయిపోయింది...

## వెంటనే విధుల్లోకి వచ్చేస్తానంటున్నారు





### శస్త్ర చికిత్స అనంతరం తగిన విశ్రాంతి అవసరం అని పవన్ కళ్యాణ్కి సూచించాను

### మూడు వారాల ఫిజియోథెరపీ ఉంటుందని వైద్యులు తెలిపారు

### ఆరు నెలల తర్వాత రెండో భుజానికి పరీక్షలు చేస్తారు

### పవన్ కళ్యాణ్ ఆరోగ్యం నిలకడగా ఉంది

### ఉప ముఖ్యమంత్రి ఆరోగ్య వివరాలను అన్నా కొణిదలని అడిగి తెలుసుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

### పవన్ కళ్యాణ్ ని ముంబయి ఆస్పత్రిలో పరామర్శించిన ముఖ్యమంత్రి అనంతరం మీడియాకు వివరాలు వెల్లడి

**విజయవాడ బ్యూరో చీఫ్ జూలై 12 నంది పత్రిక** 'ప్రజా క్షేత్రంలోకి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నూతనోత్సాహంతో, సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి వస్తారు. ఆయనకు చాలా కీలకమైన శస్త్ర చికిత్స జరిగింది. మూడున్నర గంటలపాటు అత్యున్నత వైద్యుల బృందం విజయవంతంగా ఆపరేషన్ పూర్తి చేశారు. ఏళ్ల తరబడి ఉన్న తీవ్రమైన గాయాన్ని ఆయన ప్రజాసేవలో నిమగ్నమై నిర్లక్ష్యం చేశారు. ఇప్పుడు శస్త్రచికిత్స విజయవంతం కావడంతో, ఆయన పూర్తిగా కోలుకుంటున్నార'ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చెప్పారు. ఉప ముఖ్యమంత్రి జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ కుడి భుజానికి శస్త్రచికిత్స విజయవంతంగా పూర్తి కావడంతో ముంబయిలోని కోకిలాబెన్ ధీరుబాయ్ అంబానీ ఆస్పత్రిలో వైద్యల పర్యవేక్షణలో ఉన్నారు. పవన్ కళ్యాణ్ ని ఆదివారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంత్రులు నారాయణ అనగాని సత్యప్రసాద్ పరామర్శించారు. ముఖ్యమంత్రి వచ్చే సమయానికి ఆస్పత్రిలోనే ఉన్న మంత్రి, జనసేన పార్టీ పీఏసీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ రాజ్యసభ సభ్యులు లింగమనేని రమేష్ చంద్రబాబు ని వైద్యుల పర్యవేక్షణలో ఉన్న శ్రీ పవన్ కళ్యాణ్ వద్దకు తీసుకొని వెళ్లారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పవన్ కళ్యాణ్ తో, ఆయన సతీమణి అన్నా కొణిదల తో ప్రత్యేకంగా మాట్లాడి ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని సూచించారు. శస్త్రచికిత్స చేసిన వైద్యులతోనూ చంద్రబాబు మాట్లాడి, వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆస్పత్రి వద్దనే మీడియా ప్రతినిధులతో చంద్రబాబు మాట్లాడుతూ... "ఏళ్ల తరబడి రెండు భుజాలకు ఉన్న తీవ్రమైన గాయాలను ప్రజా సేవలో నిమగ్నమై పవన్ కళ్యాణ్ పట్టించుకోలేదు. చిన్న చిన్న విషయాలనుపవన్ కళ్యాణ్ పట్టించుకోరు. ప్రజల్లో ఉన్నపుడు, పర్యటనల సమయంలో ఆయన మీదకు అభిమానులు ఆప్యాయంగా దూసుకురావడం, చేతులు పట్టుకొని పక్కకు లాగడం, తోపులాట వల్ల భుజాలకు ఉన్న సమస్య తీవ్రమైంది. ఇటీవల ఆయన వైద్య పరీక్షలకు వచ్చిన సమయంలోనే సమస్య తీవ్రమైనదిగా గుర్తించి, వెంటనే కుడి భుజానికి శస్త్ర చికిత్స అవసరం అని డాక్టర్లు చెప్పారు. కుడి భుజానికి ఆపరేషన్ విజయవంతం అయింది. దాని తర్వాత వైద్యుల పర్యవేక్షణ, ఫిజియోథెరపీ వంటివి ఉంటాయి. 3 వారాలపాటు వైద్యుల పర్యవేక్షణలో, ఫిజియోథెరపీ చేయడం వల్ల భుజానికి ఉన్న సమస్య పరిష్కారం అవుతుంది. రెండో భుజానికి కూడా సమస్య ఉందని వైద్యులు తెలిపారు. కుడి భుజానికి ఉన్న సమస్య తీరిన తర్వాత 6 నెలలు వేచి చూసి, మళ్లీ వైద్యులు పరీక్షలు చేస్తారు. అప్పుడు ఎడమ భుజానికి ఆపరేషన్ అవసరం అవుతుందా..? లేక ఫిజియోథెరపీతో పరిష్కారం అవుతుందా అన్నది తెలుతుంది. పవన్ కళ్యాణ్ మునుపటి ఉత్సాహంతో, పూర్తి ఆరోగ్యంతో మళ్లీ ప్రజాసేవలోకి తిరిగి వస్తారు. ఆయన ఆరోగ్యం ప్రస్తుతం చాలా నిలకడగా ఉంది. వైద్యుల పర్యవేక్షణ కొనసాగుతోంది" అని చెప్పారు.



# సర్ ఆర్థర్ కాటన్ బ్యారేజీకి నూతన జీవం

### 117 వరద గేట్ల మార్పిడికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా శ్రీకారం

### గోదావరి డెల్టా భద్రత, సాగునీటి భవిష్యత్తుకు చారిత్రాత్మక అడుగు



**ధవలేశ్వరం బ్యూరో చీఫ్ జూలై 12 నంది పత్రిక** ఉభయ గోదావరి జిల్లాల వ్యవసాయ, తాగునీటి అవసరాలకు దాదాపు రెండు శతాబ్దాలుగా జీవనాడిగా నిలిచిన ధవళేశ్వరం సర్ ఆర్థర్ కాటన్ బ్యారేజీ మరో చారిత్రాత్మక ఘట్టానికి వేదిక కానుంది. సుమారు ₹152.95 కోట్ల వ్యయంతో 117 పాత వరద గేట్ల స్థానంలో అత్యాధునిక వరద గేట్ల ఏర్పాటు పనులకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోమవారం డా బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పరిధిలో పిచ్చుకలంక గేట్ నెంబర్ ఒకటి వద్ద శంకుస్థాపన చేయనున్నారు. గోదావరి డెల్టా సాగునీటి భద్రత, ఆనకట్ట దీర్ఘకాలిక సంరక్షణ దిశగా ఇది అత్యంత కీలకమైన మైలురాయిగా అధికారులు పేర్కొంటున్నారు1847లో ప్రారంభమై 1852లో పూర్తయిన ధవళేశ్వరం ఆనకట్టతో గోదావరి జలాలను సక్రమంగా వినియోగించేందుకు మార్గం సుగమమైంది. అప్పటి వరకు సముద్రంలో కలిసిపోయే వరద జలాలను వ్యవసాయానికి మళ్లించి, గోదావరి డెల్టాను దేశంలోనే అత్యంత సారవంతమైన ప్రాంతాల్లో ఒకటిగా తీర్చిదిద్దడంలో సర్ ఆర్థర్ కాటన్ పాత్ర చారిత్రాత్మకంగా నిలిచింది. ఈ కృషికి గుర్తింపుగా గోదావరి ప్రాంత రైతులు నేటికీ ఆయనను కృతజ్ఞతాభావంతో స్మరిస్తుంటారు.కాలక్రమేణా పాత ఆనకట్ట వయోభారానికి లోనవడంతో, 1963 వరదల అనంతరం ఆధునిక బ్యారేజీ నిర్మాణ అవసరం ఏర్పడింది. 1969లో ప్రారంభమైన సర్ ఆర్థర్ కాటన్ బ్యారేజీ నిర్మాణం 1984లో పూర్తయింది. దాదాపు 5.837 కిలోమీటర్ల పొడవున్న ఈ బ్యారేజీ ప్రస్తుతం 10.13 లక్షల ఎకరాలకు సాగునీటిని అందించడంతో పాటు లక్షలాది మంది ప్రజలకు తాగునీటి ప్రధాన ఆధారంగా కొనసాగుతోంది. వరద నియంత్రణ, డెల్టా వ్యవసాయ పరిరక్షణలోనూ ఇది కీలక పాత్ర పోషిస్తోంది. నాలుగు దశాబ్దాలుగా నిరంతర వినియోగం, భారీ వరదల ఒత్తిడి, యాంత్రిక భాగాల సహజ శిథిలీకరణ నేపథ్యంలో బ్యారేజీ భద్రతపై కేంద్ర జల సంఘం( సి డబ్ల్యూ సి), డ్యామ్ సేఫ్టీ రివ్యూ ప్యానెల్ (డి.ఎస్.ఆర్.పి) హైడ్రో-మెకానికల్ నిపుణుల కమిటీలు పలు దఫాలు పరిశీలనలు నిర్వహించాయి. వాటి సూచనల మేరకు రాష్ట్ర ప్రభుత్వం బ్యారేజీ ఆధునీకరణకు శ్రీకారం చుట్టింది. 2014-15లో తొలి దశలో 175 వరద గేట్లలో 58 గేట్లను రూ.31.77 కోట్లతో మార్చగా, ఇప్పుడు మిగిలిన 117 గేట్ల మార్పిడి, అన్ని 175 గేట్లకు కొత్త రబ్బర్ సీల్స్, రోలర్ అసెంబ్లీలు, వైర్ రోపులు, మాస్టర్ కంట్రోల్ ప్యానెల్స్, విద్యుత్ కేబుళ్ల మార్పిడి, శాండ్ బ్లాస్టింగ్, పెయింటింగ్ వంటి సమగ్ర పనులు చేపట్టనున్నారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే బ్యారేజీ భద్రత, వరద నిర్వహణ సామర్థ్యం మరింత మెరుగుపడుతుందని ఇరిగేషన్ అధికారులు తెలిపారు. ప్రభుత్వం 2025లో ఈ పనులకు పరిపాలనా అనుమతి మంజూరు చేయగా, సాంకేతిక ఆమోదం అనంతరం వీ/ం దీజుఖజువీ ×అటతీఘ్రాతీశీయవష్ఠింగ్రాజ్. హ్రా., హైదరాబాద్ సంస్థకు పనులు అప్పగించారు. రెండు సంవత్సరాల్లో పనులు పూర్తి చేయాలనే లక్ష్యంతో ప్రాజెక్టు అమలవుతోంది.ఈ కార్యక్రమం కేవలం గేట్ల మార్పిడితో పరిమితం కాకుండా, గోదావరి డెల్టా భవిష్యత్తుకు భద్రత కల్పించే దీర్ఘకాలిక పెట్టుబడిగా భావిస్తున్నారు. ముఖ్యంగా తూర్పు, పశ్చిమ గోదావరి, కోనసీమ జిల్లాల రైతాంగంతో పాటు మత్స్యకారులు, గ్రామీణ ప్రజల జీవనోపాధి మరింత స్థిరపడే అవకాశం ఉందని అధికారులు పేర్కొంటున్నారు.ఇటీవల ఐక్యరాజ్య సమితి గుర్తింపు పొందిన గోదావరి ప్రాంత వారసత్వ సంపద సంరక్షణ దిశగా కూడా ఈ ఆధునీకరణ కార్యక్రమం ప్రాధాన్యం సంతరించుకుంది. చారిత్రక విలువ కలిగిన బ్యారేజీ నిర్మాణ వారసత్వాన్ని పరిరక్షిస్తూనే, ఆధునిక సాంకేతికతతో భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దే ప్రయత్నంగా దీనిని భావిస్తున్నారు. సర్ ఆర్థర్ కాటన్ సృష్టించిన జలవనరుల వారసత్వాన్ని సంరక్షిస్తూ, భవిష్యత్ తరాలకు సురక్షితమైన సాగునీటి వ్యవస్థను అందించాలనే లక్ష్యంతో చేపడుతున్న ఈ కార్యక్రమం గోదావరి డెల్టా చరిత్రలో మరో సువర్ణ అధ్యాయంగా నిలవనుందని అధికారులు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు

## సినిమా థియేటర్లలో "ఎస్ఐఆర్" అవగాహన దృశ్యాలు తప్పక ప్రదర్శించాలి..!!

### థియేటర్ యాజమాన్యాలకు జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ఆదేశాలు

**కడప, బ్యూరో చీఫ్ జూలై 12: నంది పత్రిక** ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు జిల్లాలోని అన్ని సినిమా థియేటర్లలో ఈ నెల 14 వ తేదీ వరకు ప్రచార దృశ్యాలు, చిత్రాలను తప్పకుండా ప్రదర్శించాలని... థియేటర్ యాజమాన్యాలు, అధికారులకు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయ ఆదేశాల మేరకు.. ఇప్పటికే జిల్లా సమాచార, పౌరసంబంధాల శాఖ ద్వారా థియేటర్ యాజమాన్యాలకు అవసరమైన సూచనలు జారీ చేసామని జిల్లా కలెక్టర్ తెలిపారు. అలాగే ఆయా మండలాల పరిధిలోని రెవెన్యూ అధికారులు కూడా సంబంధిత సినిమా థియేటర్ యాజమాన్యాలకు సూచనలు అందించాలన్నారు. ప్రతి సినిమా ప్రారంభానికి ముందు, అలాగే విరామ సమయంలో ఈ నెల 14వ తేదీ వరకు తప్పనిసరిగా ఎస్ఐఆర్ అవగాహన దృశ్యాలు నిరంతరాయంగా ప్రదర్శించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు అన్ని సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేసి ఆదేశాలను కచ్చితంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

# ఖమేనీ అంత్యక్రియల్లో మాస్కుతో ఉన్న వ్యక్తి ఎవరో తెలిసింది!

ఇరాన్ దివంగత సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ అంత్యక్రియల సమయంలో ఓ ముసుగు ధరించిన వ్యక్తిపై నెలకొన్న ఉత్కంఠకు తెరపడింది. ఆ వ్యక్తి ఖొమైనీ కుమారుడు మొజ్తబా కాదని, ఆయన పెద్ద మనవడు మహ్మద్ జావాద్ ఖమేనీ అని ఇరాన్ మీడియా గుర్తించింది. గురువారం మషద్‌లో జరిగిన అంత్యక్రియల ప్రార్థనల్లో ముందు వరుసలో ఈయన కనిపించడంతో, వారసత్వ బాధ్యతలు చేపట్టిన మొజ్తబానే అయి ఉంటారని అంతా భావించారు.ఫిబ్రవరి 28న ఖమేనీ నివాసంపై అమెరికా-ఇజ్రాయెల్ జరిపిన సంయుక్త వైమానిక దాడిలో ఆయన మరణించిన విషయం తెలిసిందే. ఇదే దాడిలో ఖమేనీ కుటుంబ సభ్యులు కూడా గాయపడ్డారు. ఖమేనీ పెద్ద కుమారుడు ముస్తఫా కొడుకైన మహ్మద్ జావాద్‌కు ఈ దాడిలో ముఖంపై తీవ్రమైన కాలిన గాయాలయ్యాయి. ఈ కారణంగానే ఆయన అంత్యక్రియల్లో మాస్క్, టోపీ ధరించి కనిపించినట్లు ఇరాన్ మీడియా సంస్థలు రోక్నా, ఇరాన్ ఇంటర్నేషనల్ తమ కథనాల్లో పేర్కొన్నాయి.ఖమేనీ వారసుడిగా భావిస్తున్న ఆయన కుమారుడు మొజ్తబా ఖమేనీ కూడా ఇదే దాడిలో గాయపడినట్టు వార్తలు వచ్చాయి. ఆయన ముఖం, కాళ్లు, చేతికి గాయాలైనట్లు గతంలో అమెరికా నిఘా వర్గాలు తెలిపాయి. దాడి జరిగినప్పటి నుంచి మొజ్తబా బయట కనిపించడం లేదు. సైనిక, మత పెద్దలతో కేవలం లిఖితపూర్వక సందేశాల ద్వారానే సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలుస్తోంది. ఖమేనీ మరణించిన నాలుగు నెలలకు పైగా ఆలస్యంగా ఆయన స్వస్థలమైన మషద్‌లోని ఇమామ్ రెజా పుణ్యక్షేత్రంలో అంత్యక్రియలు నిర్వహించారు. ప్రాంతీయ ఉద్రిక్తతల కారణంగానే మృతదేహాన్ని కోల్డ్ స్టోరేజ్‌లో ఉంచినట్లు అధికారులు తెలిపారు. అయితే, ఖమేనీ కుటుంబ సభ్యుల గాయాలపై ఇరాన్ ప్రభుత్వం ఇప్పటివరకు అధికారికంగా ఎలాంటి ప్రకటన చేయలేదు.

# దేవాలయ అభివృద్ధిలో కాలనీవాసుల భాగస్వామ్యం అభినందనీయం : బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్





ఆదివారం 131 - కుత్బుల్లాపూర్ డివిజన్ బాల్ రెడ్డి నగర్ లోని శ్రీ మారుతి సాయి ఉమాసంగమేశ్వర ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ముఖ్యఅతిధిగా హాజరై "దేవాలయ అభివృద్ధి భాగస్వామ్యులై ఆలయ అభివృద్ధికి విరాళాలు అందజేసిన దాతలను ఎమ్మెల్యే చేతుల మీదుగా సత్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....దేవాలయ అభివృద్ధిలో కాలనీ వాసులతో పాటు భాగస్వాములైన ప్రతీ ఒక్కరికీ నా అభినందనలు. కాలనీ వాసులంతా ఒక్కతాటిపై ఉంటే అభివృద్ధి మరింత వేగవంతమన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు పి. దుర్గా రెడ్డి, దేవాలయ చైర్మన్ పి. సుధాకర్ రెడ్డి, కమిటీ సభ్యులు లక్ష్మణ్, కార్తీక్, కోటి రెడ్డి, భాను, క్రిష్ణ, వెంకటయ్య, అప్పల నాయుడు, మోహన్ రావు, శ్రీనివాస్, రామా రావు, మాజీ కౌన్సిలర్ కిషన్ రావు, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేశ్ యాదవ్, డివిజన్ ప్రధాన కార్యదర్శి సత్తిరెడ్డి, సీనియర్ నాయకుల కిశోర్ చారి, పోతురాజు వెంకటేష్, చింతల మల్లేశం యాదవ్, రమణారెడ్డి, ఎండి. నసీరుద్దీన్, రాకేశ్ జాలిగం, బ్రిజేష్, నాగేష్, జయం చారి, కొత్త నర్సింహా రెడ్డి, వైద్యనాథ్, శివ తదితరులు పాల్గొన్నారు.

# గత ప్రభుత్వం పాలనా వైఫల్యం వల్లే రాష్ట్రంపై 8లక్షల కోట్ల అప్పు భారం మోపారని ప్రభుత్వ విప్



అద్దంకి ద యాక ర్ అన్నారు. నీటిపారుదల ప్రాజెక్టులు బ్యారేజీలు కూలిపోతుంటే నీళ్లు ఎత్తిపోయాల ని దీ=హా నాయకులు మాట్లాడటం వారి అవివేకమని ఆరోపించారు. కేసీఆర్ ఒప్పుకుంటే ప్రత్యేక అసెంబ్లీ స మావేశాలు పెట్టి కాళేశ్వరంపైన చ ర్చించడానికి మేం సిద్ధంగా ఉన్నామని సవాల్ విసిరారు. దీ=హా నాయ కులు ఓడిపోయారనే అస హ నంతోనే ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ విమర్శించారు. సీఎం కాళేశ్వరంపై స్పష్టమైన స మాచారం ఇస్తుంటే దీ=హా నాయ కులు అబ ద్దాలు పారిస్తున్నారని మండిపడ్డారు. క న్నెప ల్లిలో మీట నొక్కితే ఎల్లంప ల్లిలో నీళ్లు ఎలా వ చ్చి ప డ తాయని ప్రశ్నించారు. ఊర్లు కొట్టుకుపోతాయని తెలిసినా రాజకీయాల కోసం BRS నేతలు మాట్లాడటం సరికాదన్నారు. ఇకనైనా కాళేశ్వరంపై త ప్పుడు ప్రచారం మానుకోవాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సూచించారు..

# ప్రత్యామ్నాయ రాజకీయ వేదిక ద్వారానే సకలజనుల సమస్యలకు పరిష్కారం

దేశంలో రాష్ట్రంలో ప్రత్యామ్నాయ రాజకీయ వేదిక ద్వారానే సకలజనులు సమస్యలకు పరిష్కార మార్గం లభిస్తుందని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఆదివారం స్థానిక హోటల్ శ్రీధర్ కాన్ఫరెన్స్ హాల్లో తెలంగాణ సర్వజన ఫోరం(టీఎస్ డిఎఫ్)ఆధ్వర్యంలో సుదీర్ఘ సమాలోచన చర్చ వేదిక పేరుతో జరిగిన కార్యక్రమంలో పలువురు వక్తలు పాల్గొని ప్రసంగించారు. తొలుత మహనీయులైన పలువురు నాయకుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు టిఎస్ డిఎఫ్ సమన్వయకర్త ఎం.సంగమేశ్వర రావు అధ్యక్షతన జరిగిన చర్చ వేదికలో మరో సమన్వయకర్త ధారావత్ ప్రేమ్ చంద్ నాయక్ మాట్లాడుతూ...ప్రస్తుత రాజకీయ స్థితిగతుల కారణంగా ప్రజల ఆకాంక్షలు ఫలితంగా సామాజిక అసమానతలు నిరుద్యోగం అవినీతి తాండవిస్తున్నయని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ నేపథ్యంలో నైతిక విలువలతో కూడిన ప్రత్యామ్నాయ రాజకీయ వేదిక ఏర్పాటుకు శ్రీకారం చుట్టామన్నారు.పూలే సామాజిక అధ్యయన వేదిక కన్వీనర్ ప్రసాద్ పటేల్ మాట్లాడుతూ రాబోయే కాలంలో మన అందరి లక్ష్యాన్ని ఈ సుదీర్ఘ చర్చా వేదిక నిర్దేశిస్తుంది అన్నారు ఇంకో సమన్వయకర్త సూరి మాట్లాడుతూ స్వతంత్ర భారతదేశంలో అంతకుముందు బహుజనుల బ్రతుకు పుస్తకాల ఎలాంటి చరిత్ర తో తెలిసిందే అన్నారు నేడు స్వాతంత్రం వచ్చి 79 సంవత్సరాలు గడిచిపోయినప్పటికీ పరిస్థితిని గమనిస్తుంటే బహుజనులకు నిజంగానే స్వాతంత్ర్యం వచ్చిందా అనే అనుమానాలు కలుగుతున్నాయన్నారు లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు భానోత్ బద్రు నాయక్ మాట్లాడుతూ...సమాజంలో ఎటువంటి అసమానతలు లేకుండా సామాన్య ప్రజలందరి



జీవితాలు మారాలంటే ఎవరి దామాషాను అనుసరించి,వారికి తగిన వాటాలు లభించాలని కోరుకునే వాళ్లందరూ ప్రత్యామ్నాయ రాజకీయ వేదిక అవసరాన్ని అవశ్యకతను గుర్తించి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. వీరనారీమణుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్య ఉపేంద్ర భాయ్,దళిత సంక్షేమ సంఘం నాయకులు నకిరికంటి సంజీవరావు,ఎంపీజే జిల్లా అధ్యక్షుడు షేక్ కాసిం, నాయిబ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు యలమందల జగదీష్, మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు దాసరి శ్రీను,ఎస్సీ ఉపకులాల నాయకులు ఆంతోని సురేష్ తదితరులు ప్రసంగించగా..ఈ కార్యక్రమంలో గిరిజన జేఏసీ నాయకులు కేశవ నాయక్,రాజేష్ నాయక్,కిషన్ నాయక్,కృష్ణా నాయక్,రవీంద్ర నాయక్,దశరథ నాయక్,రమేష్ నాయక్, నాగేశ్వరరావు నాయక్,అనిల్ నాయక్,వీరన్న నాయక్, బాబురావు నాయక్,రజక సంఘం నాయకులు పగిడిపల్లి నాగేశ్వరరావు,వీరభద్రం కోటయ్య,తే ంగళ్ల సీతారాములు, బహుజన జేఏసీ నాయకులు వీరప్రసాద్, లక్ష్మణ్, కొమ్ము ప్రసాద్, వెంకటేశ్వర్లు, యోనా శేషయ్య, సేవలాల్ సేన నాయకులు రాంబాబు,నాయక్ నెహ్రూ నాయక్, బంజారా ఉద్యోగ సంఘం నాయకులు శోభన్ నాయక్,ఎల్ హెచ్ పిఎస్ న్యాయ సలహాదారులు వీరన్న నాయక్,వీరనారీమణుల ఆశయ సాధన సమితి నాయకులు త్రివేణి, భవాని, జ్యోతి, కళావతి, లక్ష్మి,కల్పన, శ్రీదేవి,సుధా తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా వ్యాప్తంగా జాతీయ లోక్ అదాలత్ లో 7910 కేసుల పరిష్కారం.

## ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి యస్.శ్రీదేవి వెల్లడి ...



**ఏలూరు బ్యూరో చీఫ్ జులై, 12; నంది పత్రిక** జాతీయ న్యాయ సేవాధికార సంస్థ న్యూఢిల్లీ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ అమరావతి మరియు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి జస్టిస్ కె.శ్రీనివాస రెడ్డి ఆదేశానుసారం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఏలూరు వారి ఆధ్వర్యంలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా వ్యాప్తంగా ఈనెల 11వ తేదీన నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ కు జిల్లా వ్యాప్తంగా 36 బెంచీలు ఏర్పాటు చేయడం జరిగిందని ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. వీటిలో ఏలూరు లో 10 బెంచీలు, భీమవరం 5, కొవ్వూరు 2 నరసాపురం 4, తణుకు 5 తాడేపల్లిగూడెం 3, పాలకొల్లు 2, నిడదవోలు 1, జంగారెడ్డిగూడెం 2, చింతలపూడి 1 మరియు భీమడోలు 1 చొప్పున బెంచీలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ప్రధాన యస్.శ్రీదేవి తెలియజేశారు. జాతీయ లోక్ అదాలత్ నందు జిల్లావ్యాప్తంగా 7857 పెండింగు కేసులు 53 ప్రీ లిటిగేషన్ కేసులుగా రాజీ చేయడం జరిగిందని, పెండింగు కేసులలో 7454 క్రిమినల్ కేసులు,185 మోటార్ వాహన ప్రమాద భీమా కేసులు, 215 సివిల్ కేసులను రాజీ చేయడం జరిగిందని అన్నారు. వీటితోపాటుగా 53 ప్రీ లిటిగేషన్ కేసులు పరిష్కారించ బడ్డాయని తెలిపారు. వీటిలో ఏలూరు 2328, భీమవరం 478, చింతలపూడి 404 జంగారెడ్డిగూడెం 906 కొవ్వూరు 756,నర్సాపురం 335 పాలకొల్లు 448, తాడేపల్లిగూడెం 711, తణుకు 1197 నిడదవోలు 228 మరియు భీమడోలు 66 కేసులను ఈ జాతీయ లోక్ అదాలత్ నందు పరిష్కరించామని తెలిపారు.ఈ జాతీయ లోక్ అదాలత్ నందు కేసులు పరిష్కారానికి తోడ్పడిన న్యాయవాదులకు, పోలీసు అధికారులకు, రెవెన్యూ సిబ్బందికి, ఇన్సూరెన్స్ అధికారులకు, బ్యాంకు అధికారులకు, చిట్ ఫండ్ ప్రతినిధులకు, లేబరు డిపార్ట్మెంటు అధికారులకు, మున్సిపల్ సిబ్బందికి, బిఎస్ఎన్ఎల్ వారికి, జిల్లా పంచాయతీ శాఖ వారికి, పత్రిక విలేకరులకు, రవాణాశాఖ అధికారులకు, ఎక్సైజ్ అధికారులకు, రైల్వే శాఖ అధికారులకు, అడ్వకేటు గుమస్తాలకు, అగ్రికల్చరల్ అధికారులకు మరియు మిగతా శాఖల అందరికీ ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్- కం-జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ యస్.శ్రీదేవి మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రెటరీ-కం-సీనియర్ సివిల్ జడ్జి యన్. శ్రీలక్ష్మి కృతజ్ఞతలు తెలిపారు

# కేంద్ర ఎన్నికల సంఘానికి టిఆర్ఎస్ పార్టీ అధినేత కవిత లేఖ!

తెలంగాణ రక్షణ సేన పార్టీ రిజిస్ట్రేషన్‌ను తక్షణమే ఆమోదించి, గుర్తింపు ఇవ్వాలని కేంద్ర ఎన్నికల సంఘా న్ని ఆపార్టీ అధ్యక్షురా లు కల్వకుంట్ల కవిత కోరారు. ఈ మేరకు కేంద్ర ఎన్నికల సంఘానికి తెలంగాణ రక్షణ సేన ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్, లేఖ రాశారు. పార్టీ రిజిస్ట్రే షన్ ను వ్యతిరేకిస్తూ వచ్చిన వెయ్యి అభ్యం తరాలను తమకు పంపాలని కోరారు. అభ్యంతరాల కాపీలు ఇవ్వకుండా సమాధా నం ఎలా చెప్పగల మని ప్రశ్నించారు. దేశంలో ఒకే రకమైన పేర్లతో వందలాది పార్టీలు ఉన్నప్పుడు.. తమ పార్టీ విషయం లోనే అభ్యంతరాలు వ్యక్తం చేయడం సరి కాదన్నారు. ప్రజాప్రాతి నిధ్య చట్టం, 1951 లోని సెక్షన్ 29ఏ కింద ప్రతిపాదిత తెలంగాణ రక్షణ సేన పార్టీ గుర్తిం పు దరఖాస్తును ఆమో దించి, నిష్పాక్షికమైన ఉత్తర్వులు జారీ చేయాలని కేంద్ర ఎన్నికల సంఘాన్ని విజ్ఞప్తి చేశారు. కేంద్ర ఎన్నికల సంఘం తొలుత కేటాయించిన పేరుతోనే 105 నియోజకవర్గంలో పార్టీ జెండాలు ఎగర వేశామని ఇప్పుడు పేరు మార్చమంటే అన్యాయమన్నారు. తెలంగాణలో ఒకే రకమైన పేరుతో పలు పార్టీలకు గుర్తింపు ఇచ్చారని, తెలంగాణ రక్షణ సేన పార్టీ పైనే అభ్యంతరాలు ఎందుకని వారు ప్రశ్నించారు.

# వాన దేవుడా కరుణించు తెలంగాణ పల్లెల్లో కప్ప తల్లి ఆటలు ప్రత్యేకమైన పూజలు

వర్షాకాలం ప్రారంభమై నెల రోజులకు పైగా గడుస్తున్నా ఆశించిన స్థాయిలో వానలు పడకపోవడంతో తెలంగాణవ్యాప్తంగా రైతాంగం తీవ్ర ఆందోళనలో ఉంది. విత్తనాలు మొలకెత్తక, నాట్లు వేయలేక చేను గట్లపై నిలబడి మబ్బుల వైపు దీనంగా ఎదురుచూస్తున్నారు. ఈ కరవు పరిస్థితుల నుంచి గట్టెక్కించాలని, రాష్ట్రంలో సమృద్ధిగా వానలు కురవాలని తెలంగాణ ప్రజలు సాంప్రదాయ పద్ధతుల్లో వరుణ దేవుణ్ణి వేడుకుంటున్నారు. అందులో భాగంగానే పల్లెపల్లెనా ప్రత్యేక పూజలు, సాంప్రదాయ ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. గ్రామాల్లో వానలు పడాలని కోరుకుంటూ చిన్నపిల్లలు, మహిళలు ఒక కప్పను కర్రకు కట్టి లేదా చేటలో ఉంచి, దానికి పసుపు, కుంకుమలు పెట్టి ఇంటింటికీ తిరుగుతూ కప్పతల్లి ఆటలు ఆడుతున్నారు. "కప్ప తల్లికి నీళ్లు పోయండి.. కడుపు చల్లగా దీవించండి" అంటూ పాటలు పాడుతూ ఇళ్ల ముందు నీళ్లు చల్లించుకుంటున్నారు. మరికొన్ని ప్రాంతాల్లో వాన దేవుడిని ప్రసన్నం చేసుకోవడానికి రెండు కప్పలను పట్టుకొచ్చి, వాటికి పసుపు, కుంకుమలు రాసి, వాయిద్యాల నడుమ శాస్త్రోక్తంగా కప్పలకు పెండ్లిళ్లు జరిపిస్తున్నారు. కప్పలు బెకబెకలాడితే వానలు పడతాయనే నమ్మకంతో గ్రామస్తులంతా కలిసి ఈ వేడుకను ఘనంగా నిర్వహిస్తున్నారు. దీనితో పాటు గ్రామ దేవతలైన మైసమ్మ, పోచమ్మ, ఎల్లమ్మ తల్లికి మహిళలు ఘటాలతో బోనాలు తీసుకెళ్లి ప్రత్యేక పూజలు చేస్తున్నారు. వానలు సమృద్ధిగా కురిసి, పంటలు బాగా పండాలని మొక్కుకుంటున్నారు. కొన్ని ప్రాంతాలలో ఆలయాల్లో వరుణ దేవుడికి అభిషేకాలు, వరుణ జపాలు, హోమాలు వంటి వరుణ ప్రత్యేకమైన పూజలు నిర్వహిస్తూ ప్రకృతి కరుణించాలని వేడుకుంటున్నారు. గ్రామస్తులంతా దేవుడికి నైవేద్యాలు సమర్పించి, వర్ష దేవుడు శాంతించి త్వరగా పలకరించాలని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నారు.



# బిజినెస్

## రష్యా చమురు కొంటే 500 శాతం సుంకం.. అమెరికాలో బిల్లు సిద్ధం!



రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్న దేశాలకు అమెరికా గట్టి హెచ్చరిక పంపే దిశగా అడుగులు వేస్తోంది. ఇందుకోసం కొత్త ఆంక్షల బిల్లును తీసుకురానుంది. ట్రంప్ ప్రభుత్వంతో నలుగురు అమెరికా సెనెటర్లు ఇప్పటికే ఒప్పందానికి వచ్చినట్లు ప్రకటించారు. రష్యా యుద్ధానికి ఆర్థికంగా అండగా నిలుస్తున్న దేశాలపై కఠిన చర్యలు తీసుకోవడమే ఈ బిల్లు ఉద్దేశమని తెలిపారు. రష్యా నుంచి చమురు, సహజ వాయువు, యురేనియం, పెట్రోలియం ఉత్పత్తులు కొనుగోలు చేసే దేశాలే లక్ష్యంగా చేసుకున్నారు. ఆయా దేశాల నుంచి అమెరికాకు వెళ్లే వస్తువులపై 500 శాతం వరకు సుంకం విధించే ప్రతిపాదనను బిల్లులో పొందుపర్చారు. ఈ బిల్లు అమల్లోకి వస్తే భారత్‌పై కూడా ప్రభావం పడే అవకాశం ఉంది. ఎందుకంటే రష్యా నుంచి అత్యధికంగా చమురు దిగుమతి చేసుకుంటున్న దేశాల్లో భారత్ ఒకటి. గతంలోనూ అమెరికా సెనెటర్ లిండ్సే గ్రాహమ్ భారత్, చైనాలను ఉద్దేశించి హెచ్చరికలు చేశారు. రష్యా చమురు కొనుగోళ్లు కొనసాగిస్తే పరిణామాలకు మీరే బాధ్యత వహించాల్సి ఉంటుందని వ్యాఖ్యానించారు. అయితే అమెరికా జాతీయ భద్రతకు అవసరమైతే ఏదైనా దేశానికి 180 రోజుల మినహాయింపు ఇచ్చే అవకాశం బిల్లులో ఉంచారు. ఈ బిల్లుకు అమెరికా సెనెట్‌లో ఇప్పటికే 84 మంది సభ్యులు మద్దతు ప్రకటించారు. ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగించేందుకు రష్యాపై మరింత ఒత్తిడి తీసుకురావడమే దీని లక్ష్యమని సెనెటర్లు చెబుతున్నారు. మరోవైపు అమెరికా–ఇరాన్ ఉద్రిక్తతలతో ప్రపంచవ్యాప్తంగా ముడి చమురు ధరలు పెరుగుతున్నాయి. ఇలాంటి సమయంలో ఈ బిల్లు ఆమోదం పొందితే భారత్ వంటి దేశాల ఇంధన దిగుమతులు, వాణిజ్యంపై ప్రభావం పడే అవకాశం ఉందని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## ఒక్క చుక్క మద్యం ముట్టకుండా భారత్ గర్వించేలా 'రమ్' సామ్రాజ్యాన్ని ఏలాడు!

భారతదేశంలో 'ఓల్డ్ మాంక్' రమ్‌కు ఉన్న క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. కొన్ని తరాలుగా ఇది కేవలం ఒక పానీయంలా కాకుండా, స్నేహానికి, జ్ఞాపకాలకు ప్రతీకగా నిలిచిపోయింది. ఎలాంటి ఆర్భాటమైన ప్రకటనలు, సెలబ్రిటీ ప్రచారాలు లేకుండానే కోట్లాది మంది అభిమానులను సంపాదించుకున్న ఈ కల్ట్ క్లాసిక్ బ్రాండ్ వెనుక ఆసక్తికరమైన, ఆశ్చర్యపరిచే నిజాలు ఉన్నాయి. ముఖ్యంగా, ఈ రమ్ సామ్రాజ్యాన్ని శిఖరాగ్రానికి చేర్చిన వ్యక్తి జీవితంలో ఒక్క చుక్క కూడా మద్యం ముట్టని వ్యక్తి కావడం ఈ కథలోని అసలైన విశేషం.

**-ఓల్డ్ మాంక్ పుట్టుక.. సృష్టికర్త ఎవరు?**

చాలామంది ఓల్డ్ మాంక్ సృష్టికర్త బ్రిగేడియర్ కపిల్ మోహన్ అని భావిస్తారు. కానీ, నిజానికి ఈ డార్క్ రమ్‌ను ప్రపంచానికి పరిచయం చేసింది ఆయన అన్నగారైన కల్నల్ వేద్ రతన్ మోహన్. 1954లో ఐరోపా పర్యటనకు వెళ్లిన ఆయన, అక్కడి బెనెడిక్టైన్ సన్యాసులు (వీశీఅనెం) ప్రత్యేక పద్ధతిలో తయారుచేసే లిక్కర్ల పట్ల ఆకర్షితులయ్యారు. వారి నైపుణ్యానికి, నిరాడంబరతకు నివాళిగా, ఓక్ చెక్క పీపాలలో ఏడేళ్ల పాటు నిల్వ ఉంచిన డార్క్ రమ్‌ను సృష్టించారు. ఆ సన్యాసుల స్ఫూర్తితోనే దీనికి 'ఓల్డ్ మాంక్' అని పేరు పెట్టారు. ఇక బాటిల్‌పై కనిపించే నవ్వు ముఖం, కంపెనీ పూర్వ యజమాని హెచ్.జి. మీకిన్‌ది అని చెబుతారు.

**-మద్యం ముట్టని సామ్రాట్.. కపిల్ మోహన్**

1973లో వేద్ రతన్ మోహన్ ఆకస్మికంగా మరణించడంతో, ఆయన తమ్ముడు, ఆర్మీ అధికారి అయిన బ్రిగేడియర్ కపిల్ మోహన్ 'మోహన్ మీకిన్ లిమిటెడ్' బాధ్యతలు స్వీకరించారు. భారత సైన్యంలో విశిష్ట సేవా మెడల్ అందుకున్న ఆయన, పూర్తి క్రమశిక్షణతో వ్యాపారంలోకి అడుగుపెట్టారు. ఆయన నాయకత్వంలోనే ఓల్డ్ మాంక్ దేశవ్యాప్తంగానే కాకుండా అంతర్జాతీయంగానూ ఖ్యాతి గడించింది. ఆశ్చర్యకరంగా, కపిల్ మోహన్ జీవితాంతం మద్యం




ముట్టలేదు. ఆయన వ్యక్తిగతంగా టీ ప్రియుడు. ప్రకటనలు లేకుండానే అప్రతిహత విజయం కపిల్ మోహన్ అనుసరించిన వ్యాపార వ్యూహం ఇప్పటికీ కార్పొరేట్ ప్రపంచానికి ఒక పాఠం లాంటిది. ఆయన ఓల్డ్ మాంక్ కోసం ఒక్క ప్రకటన కూడా ఇవ్వలేదు. ఉత్పత్తి నాణ్యతగా ఉంటే, దాని రుచే వినియోగదారులను ఆకర్షిస్తుందని, ప్రత్యేకంగా ప్రచారం అవసరం లేదని ఆయన బలంగా నమ్మేవారు. 'మౌత్ టాక్' (ఒకరి నుంచి ఒకరికి తెలియడం) ద్వారానే ఈ బ్రాండ్ విజయవంతమైంది. ముఖ్యంగా, ఆర్మీ క్యాంటీన్ల ద్వారా సైనికులకు చేరువైన ఓల్డ్ మాంక్, వారి ద్వారా దేశంలోని ప్రతీ మూలకు పాకింది. ముఖ్యంగా యువతకు ఇది ఒక కల్ట్‌గా మారిపోయింది. ఒక ఎమోషన్.. ఒక లెగసీ 2000వ దశకంలో బకార్డీ వంటి విదేశీ బ్రాండ్ల పోటీ పెరిగినా, ఓల్డ్ మాంక్ తన స్థానాన్ని పదిలంగా కాపాడుకుంది. చాలా మంది భారతీయులకు ఇది కేవలం ఒక డ్రింక్ కాదు. అదొక ఎమోషన్. స్నేహితులతో గడిపిన క్షణాలు, కబుర్లు, పాత జ్ఞాపకాలను గుర్తుచేసే ఒక మధురమైన అనుభూతి. మద్యం వ్యాపారాన్ని అత్యంత నైతిక విలువలతో నడిపిన కపిల్ మోహన్‌ను భారత ప్రభుత్వం 2010లో 'పద్మశ్రీ' పురస్కారంతో గౌరవించింది. ఆయన 2018లో కన్నుమూసేనాటికి, ఓల్డ్ మాంక్ బ్రాండ్‌ను అమెరికా, రష్యా, జపాన్ సహా 50కి పైగా దేశాలకు విస్తరింపజేశారు. ఒక ఉత్పత్తికి నాణ్యతే అసలైన ప్రచారం అని నిరూపించిన ఆయన, ఓల్డ్ మాంక్ రూపంలో చిరస్థాయిగా నిలిచిపోయారు.

## జట్టుకు హర్షిత్- వరుణ్ చక్రవర్తి దూరం- వారి స్థానంలో ఆ ఇద్దర

వరుస పరాజయాలతో సతమతమవుతున్న భారత జట్టును గాయాల బెడద వెంటాడుతోంది. ఇంగ్లండ్‌తో టీ20 సిరీస్‌లో భాగంగా స్టార్ ప్లేయర్లు హర్షిత్ రాణా, వరుణ్ చక్రవర్తి గాయపడిన సంగతి తెలిసిందే. వారు రానున్న ఇంగ్లండ్‌తో వన్డే, జింబాబ్వేతో టీ20 సిరీస్‌లకు దూరమవ్వనున్నట్లు బీసీసీఐ ధ్రువీకరించింది. వారిద్దరి స్థానంలో ప్రిన్స్ యాదవ్, రవి బిష్ణోయ్‌లను రీప్లేస్‌మెంట్‌గా ప్రకటించింది. ఇంగ్లండ్‌తో జరిగిన మూడో టీ20 సందర్భంగా హర్షిత్ రాణా కుడి తొడ వెనుక భాగంలో తీవ్రమైన నొప్పి ఉందంటూ ఫిర్యాదు చేశాడు. అనంతరం నిర్వహించిన స్కానింగ్‌లో అతడికి కండరాల గాయం ఉన్నట్లు తేలింది. దీంతో ఇంగ్లండ్‌తో జరగనున్న వన్డే సిరీస్‌కు అతడిని దూరమయ్యాడు. అతడి స్థానంలో యువ పేసర్ ప్రిన్స్ యాదవ్‌కు అవకాశం లభించింది. ఐపీఎల్–2026లో లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ తరపున ఆకట్టుకున్న ప్రిన్స్, ఇటీవల ఇంగ్లండ్‌తో టీ20 సిరీస్‌లోనూ మెరుగైన



బౌలింగ్‌తో సెలెక్టర్లను మెప్పించాడు. సిరీస్‌లో భారత్ ఒక్క మ్యాచ్ కూడా గెలవకపోయినా, అతడి ప్రదర్శన సెలక్టర్లను ఆకట్టుకుంది. కాగా మంగళవారం నుంచి ఇంగ్లండ్‌తో వన్డే సిరీస్ ప్రారంభం కానుంది. మరోవైపు జులై 23 నుంచి జింబాబ్వేతో టీ20 సిరీస్‌కు భారత జట్టు సిద్ధమవుతోంది.

## వైభవ్‌ను అందుకే తప్పించాం-మౌనం వీడిన శ్రేయస్ అయ్యర్

ఇంగ్లండ్‌తో జరిగిన ఐదు టీ20ల సిరీస్‌లో భారత్ వైట్ వాష్ అయిన సంగతి తెలిసిందే. ఒక మ్యాచ్ వర్షం కారణంగా రద్దు కాగా, మిగిలిన నాలుగింట్లో భారత్ ఓటమిపాలైంది. అయితే ఐదో టీ20లో యువ బ్యాటర్ వైభవ్ సూర్యవంశీని జట్టు నుంచి తప్పించడంపై చర్చ కొనసాగుతోంది. ఆడిన మూడు మ్యాచుల్లోనూ తక్కువ స్కోరుకే ఔట్ అవ్వడంతో జట్టు నుంచి తప్పించారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ క్రమంలో అతడికి ఇంకో అవకాశం ఇచ్చి ఉండాల్సిందంటూ మాజీ క్రికెటర్లు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ పరిణామాల నేపథ్యంలో వైభవ్ సూర్యవంశీని తప్పించడంపై భారత టీ20 కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ స్పందించాడు.పిచ్ పరిస్థితులకు అనువైన అత్యుత్తమ కాంబినేషన్‌ను ఎంచుకోవాలని నిర్ణయించాం. అభిషేక్ శర్మతో కలిసి ఓపెనింగ్‌కు కుడిచేతి వాటం బ్యాటర్ అవసరమని భావించాం. అందుకే సంజు శాంసన్‌ను తిరిగి జట్టులోకి తీసుకున్నాం. వైభవ్ సూర్యవంశీని జట్టు నుంచి తప్పించడానికి అతడి ఫామ్ కారణం కాదు. సోషల్ మీడియాలో అనవసరమైన ప్రచారాలు చేయకండి. సంజు శాంసన్ అద్భుతమైన బ్యాటర్. ఎన్నో సిరీస్‌లను ఒంటిచేత్తో గెలిపించాడు. అందుకే ఈ మ్యాచ్‌కు అతడే సరైన ఎంపికగా భావించాం' అని శ్రేయస్ పేర్కొన్నాడు.

**-మా ఓటమికి కారణం అదే..**

ఐర్లాండ్, ఇంగ్లండ్ పర్యటనల్లో ఒక్క మ్యాచ్ కూడా గెలవలేకపోవడంపై శ్రేయస్ స్పందించాడు. 'ఒక




వేదిక నుంచి మరో వేదికకు మారుతూ ఆడాల్సి వచ్చింది. మైదానాల పరిమాణం, పరిస్థితులకు అనుగుణంగా మేము ఆశించినంత వేగంగా అలవాటు పడలేకపోయాం. అదే సమయంలో ప్రత్యర్థి జట్టు బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్.. మూడు విభాగాల్లోనూ మాపై పూర్తి ఆధిపత్యం చెలాయి ంచింది. ఇవన్నీ కలిసి ఈ ఫలితానికి దారితీశాయి. విదేశీ పర్యటనకు వచ్చామంటే సిరీస్ సులభంగా గెలుస్తామనే ఆలోచన ఉంటే సరిపోదు. పరిస్థితులకు తగ్గట్టు మరింత కష్టపడాలి. ఒత్తిడిని ఎదుర్కొంటూ నేర్చుకోవడం నన్ను మరింత మెరుగైన ఆటగాడిగా, కెప్టెన్‌గా తీర్చిదిద్దుతుంది. విదేశీ పరిస్థితులకు తగ్గట్టు జట్టును సిద్ధం చేయడం, ఆటగాళ్ల మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేయడం మా ప్రధాన లక్ష్యం. అదే దిశగా ముందుకు సాగుతాం' అని అయ్యర్ స్పష్టం చేశాడు.

# స్పోర్ట్స్

## టీ20ల్లో వరుస ఓటములు- గంభీర్‌పై బీసీసీఐ అసంతృప్తి



ఇటీవల కాలంలో అభిమానులను టీమిండియా నిరాశ పరుస్తోంది. పసికూన ఐర్లాండ్‌తో టోర్నీలో ఓటమి తరువాత ఇంగ్లండ్‌తో టోర్నీలో కూడా దారుణ ఓటమిని ఎదుర్కొంది. ఈ నేపథ్యంలో హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌తో పాటు ఇతర సభ్యులపై బీసీసీఐ అసంతృప్తితో ఉన్నట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. మంగళవారం నుంచి ఇంగ్లండ్‌తో వన్డే సిరీస్ ప్రారంభం కానున్న నేపథ్యంలో టీమ్ మేనేజ్‌మెంట్‌పై ఒత్తిడి మరింత పెరిగింది. ఈ నేపథ్యంలో గంభీర్ అసిస్టెంట్ టెన్ దస్కతే, బౌలింగ్ కోచ్ మోర్నే మోర్కెల్ తమ బాధ్యతల నుంచి తప్పుకోవాలని భావిస్తున్నట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. బీసీసీఐతో కాంట్రాక్ట్ ముగిసిన తరువాత తప్పుకోవాలని అనుకుంటున్నట్టు సమాచారం. టీమ్‌తో కొనసాగే విషయంలో దస్కతే అంత సుముఖంగా లేదని తెలుస్తోంది. మోర్కెల్ కూడా సందిగ్ధంలోనే ఉన్నాడు. తనకున్న ప్రత్యామ్నాయాలపై ఆలోచిస్తున్నాడు. బీసీసీఐ కూడా ఈ విషయమై దృష్టిసారించినట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. దస్కతే ఇప్పటికే ఒక ఐపీఎల్ ఫ్రాంఛైజీతో చర్చలు జరుపుతున్నట్టు సమాచారం. 2024లో టీమిండియా కోచింగ్ బాధ్యతలు స్వీకరించాక గంభీర్ ఈ ఇద్దరినీ ఏరికోరి ఎంపిక చేసిన విషయం తెలిసిందే. టీమిండియా ఘోర ఓటముల నేపథ్యంలో ఫీల్డింగ్ కోచ్ టీ దిలీప్ కూడా తప్పుకోవాల్సి రావచ్చని సమాచారం. ఫీల్డింగ్ ప్రమాణాలు అంతకంతకూ పడిపోతున్న నేపథ్యంలో ఫీల్డింగ్ కోచ్‌పై బోర్డు అసంతృప్తితో ఉన్నట్టు తెలుస్తోంది.

## రష్మిక ఆసక్తికర పోస్ట్ 'రణబాలి'పై అంచనాలు పెంచేసింది!



టాలీవుడ్ స్టార్ కపుల్ విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న జంటగా నటిస్తున్న కొత్త చిత్రం 'రణబబాలి'. తాజాగా ఈ చిత్రం గురించి రష్మిక ఆసక్తికరమైన పోస్ట్ చేశారు. ఈ సినిమాలోని కొన్ని సన్నివేశాలు చూసిన ఆమె, తన ఉత్సాహాన్ని ఆపుకోలేక సోషల్ మీడియా వేదికగా పంచుకున్నారు. రష్మిక చేసిన ఈ వ్యాఖ్యలతో సినిమాపై అంచనాలు అమాంతం పెరిగాయి. ఇందులో రణబాలిగా విజయ్, జయమ్మ పాత్రలో రష్మిక అలరించనున్నారు. ఎక్స్ వేదికగా రష్మిక స్పందిస్తూ.. "ఈ విషయం నేను మీతో పంచుకోవచ్చో లేదో తెలియదు. గతంలో చాలాసార్లు జరిగినట్లు దీన్ని డిలీట్ చేయమని అడగరని ఆశిస్తున్నా. కానీ, ఈ కుర్రాళ్లు చాలా బీభత్సం చేస్తున్నారు. ఆ సీన్లు అద్భుతం. నేను కంట్రోల్ చేసుకోలేకపోయా. దీన్ని పెద్ద తెరపై చూడటానికి అస్సలు ఆగలేకపోతున్నా" అని రాసుకొచ్చారు. ఈ పోస్ట్‌లో విజయ్ దేవరకొండతో పాటు దర్శకుడు రాహుల్ సంకృత్యాన్‌ను కూడా ఆమె ట్యాగ్ చేశారు. పీరియాడిక్ చిత్రంగా రూపుదిద్దుకుంటున్న రణబాలి చిత్రానికి రాహుల్ సాంకృత్యన్ దర్శకుడు. రియల్ లైఫ్ జోడీ విజయ్, రష్మిక ఈ సినిమాలోనూ జంటగా నటిస్తున్నారు. గతంలో వీరిద్దరి కాంబినేషన్‌లో వచ్చిన గీతగోవిందం, డియర్ కామ్రేడ్ చిత్రాలు బాక్సాఫీస్ వద్ద భారీ విజయం సాధించాయి.

## టాలీవుడ్‌లో సమంత కొత్త చరిత్ర.. 100 కోట్ల క్లబ్‌లో 'మా ఇంటి బంగారం'

స్టార్ హీరోయిన్ సమంత రూత్ ప్రభు నటించిన 'మా ఇంటి బంగారం' తెలుగు చిత్ర పరిశ్రమలో సరికొత్త చరిత్ర సృష్టించింది. విడుదలైన 24 రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా రూ.100 కోట్ల గ్రాస్ వసూళ్లను అధిగమించి, టాలీవుడ్‌లో ఈ మైలురాయిని చేరుకున్న తొలి లేడీ ఓరియెంటెడ్ చిత్రంగా అరుదైన రికార్డును నెలకొల్పింది. ఈ చారిత్రాత్మక విజయంతో సమంత తన స్టార్‌డమ్‌ను, మార్కెట్ స్టామినాను మరోసారి బలంగా నిరూపించుకున్నారు. తెలుగు చిత్ర పరిశ్రమ చరిత్రలో ఒక కథానాయిక ప్రధాన పాత్ర పోషించిన సినిమా రూ. 100 కోట్ల క్లబ్‌లో చేరడం ఇదే తొలిసారి. ఇప్పటివరకు ఈ ఘనత కేవలం అగ్ర హీరోల చిత్రాలకే పరిమితం కాగా, సమంత ఆ ముద్రను చెరిపివేశారు. తన అద్భుతమైన నటనతో, బాక్సాఫీస్ వద్ద తనకున్న బలమైన పట్టుతో ఒక సినిమాను ఏ స్థాయికి తీసుకెళ్లగలరో ఆమె నిరూపించారు. ఈ విజయం సమంత కెరీర్‌లోనే కాకుండా, తెలుగు సినిమా చరిత్రలోనే ఒక ప్రత్యేక అధ్యాయంగా నిలిచిపోనుంది. ఈ చిత్రానికి ప్రతిభావంతురాలైన నందిని రెడ్డి దర్శకత్వం వహించారు. గతంలో సమంత, నందిని రెడ్డి కాంబినేషన్‌లో వచ్చిన "ఓ బేబీ" చిత్రం ఘన విజయం సాధించిన సంగతి తెలిసిందే. ఇప్పుడు "మా ఇంటి బంగారం"తో ఈ విజయవంతమైన జోడీ మరోసారి తమ మ్యాజిక్‌ను పునరావృతం చేసింది. సమంత తన సొంత నిర్మాణ సంస్థ 'ట్రలాలా మూవింగ్ పిక్చర్స్' బ్యానర్‌పై ఈ చిత్రాన్ని నిర్మించడం మరో విశేషం. నిర్మాతగా ఆమె తొలి ప్రయత్నమే ఇంతటి భారీ విజయాన్ని అందుకోవడం పట్ల సర్వత్రా ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. ప్రముఖ దర్శక ద్వయం రాజ్ నిడిమోరు ఈ చిత్రానికి క్రియేటర్‌గా వ్యవహరించగా, సంతోష్ నారాయణన్ అందించిన సంగీతం సినిమా విజయంలో కీలక పాత్ర పోషించింది. విడుదలైన మొదటి రోజు నుంచే పాజిటివ్ టాక్‌తో దూసుకుపోయిన "మా ఇంటి బంగారం", ప్రేక్షకుల మద్దతుతో నిలకడగా వసూళ్లు రాబట్టింది. ఈ విజయం భవిష్యత్తులో రాబోయే మహిళా-ప్రధాన చిత్రాలకు ఒక స్ఫూర్తిగా నిలవడమే కాకుండా, వాటిపై అంచనాలను భారీగా పెంచేసింది. ఇకపై ఇలాంటి కథాంశాలతో వచ్చే చిత్రాలు విజయం సాధించాలంటే, "మా ఇంటి బంగారం" సృష్టించిన బెంచ్‌మార్క్‌ను అందుకోవాల్సిన సవాలు ముందుంది. ఈ చారిత్రాత్మక విజయంతో సమంత టాలీవుడ్‌లో తన స్థానాన్ని మరింత పదిలం చేసుకున్నారు.





## రెండు రోజుల్లో రికార్డు వసూళు దూసుకుపోతున్న అఖిల్ 'లెనిన్'

అక్కినేని అఖిల్ హీరోగా నటించిన తాజా చిత్రం 'లెనిన్' బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల సునామీ సృష్టిస్తోంది. ఈ మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ విడుదలైన కేవలం రెండు రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా రూ. 37.2 కోట్లకు పైగా గ్రాస్ వసూలు చేసినట్లు చిత్ర నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ అధికారికంగా ప్రకటించింది. థియేటర్లలో అఖిల్ ఊరమాస్ నటనకు ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందన లభిస్తోంది.మంచి మౌత్ టాక్ రావడంతో సినిమా వసూళ్లు రోజురోజుకు పెరుగుతున్నాయి. "ప్రేక్షకుల మౌత్ టాక్ అద్భుతంగా పనిచేస్తోంది. రెండు రోజు ల్లోనే ప్రపంచవ్యాప్తంగా 37.2 కోట్ల గ్రాస్ సాధించి 'లెనిన్' దూసుకుపోతోంది" అంటూ నిర్మాణ సంస్థ ఓ ప్రత్యేక పోస్టర్‌ను విడుదల చేసింది. చాలా కాలంగా సరైన కమర్షియల్ హిట్ కోసం ఎదురు చూస్తున్న అఖిల్‌కు ఈ సినిమా రూపంలో అది లభించడంతో అక్కినేని అభిమానులు సంబరాలు చేసుకుంటున్నారు. మురళీ కిషోర్ అబ్బూరి దర్శకత్వంలో గ్రామీణ నేపథ్యంలో ఈ చిత్రం తెరకెక్కింది. ఇందులో అఖిల్ సరసన భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా నటించింది. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్‌తో పాటు అన్నపూర్ణ స్టూడియోస్, మనం ఎంటర్‌ప్రైజెస్ ఈ చిత్రాన్ని సంయుక్తంగా నిర్మించాయి. ఎస్ఎస్ తమన్ అందించిన నేపథ్య సంగీతం సినిమాకు ప్రధాన బలంగా నిలిచిందని ప్రేక్షకులు చెబుతున్నారు. వీకెండ్ ముగిసే నాటికి ఈ వసూళ్లు మరింత పెరిగే అవకాశం ఉందని ట్రేడ్ నిపుణులు అంచనా వేస్తున్నారు.

## ఎస్. జానకి మృతితో మళ్లీ తెరపైకి- పద్మభూషణ్‌ను గానకోకిల ఎందుకు వద్దన్నారంటే ?

భారత సినీ సంగీత ప్రపంచంలో తన గానంతో ఆరు దశాబ్దాల పాటు చెరగని ముద్ర వేసిన గానకోకిల ఎస్. జానకి (88) ఇకలేరన్న వార్త సంగీతాభిమానులను తీవ్ర విషాదంలో ముంచెత్తింది. ఆమె మధుర గీతాలను స్మరించుకుంటూ కోట్లాది మంది నివాళులు అర్పిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆమె ఆత్మగౌరవానికి, కళ పట్ల ఆమెకున్న నిబద్ధతకు ప్రతీకగా నిలిచిన ఒక ముఖ్యమైన సంఘటనను అభిమానులు, విశ్లేషకులు గుర్తు చేసుకుంటున్నారు. అదే 2013లో కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన దేశ మూడో అత్యున్నత పౌర పురస్కారం 'పద్మభూషణ్'ను ఆమె సున్నితంగా తిరస్కరించడం. ఈ ఘటన వెనుక ఉన్న కారణాలు ఆమె వ్యక్తిత్వాన్ని మరోసారి ఆవిష్కరిస్తున్నాయి. అభిమానుల ప్రేమే గొప్ప పురస్కారం 2013లో, నాటి యూపీఏ ప్రభుత్వం ఎస్. జానకిని పద్మభూషణ్ పురస్కారానికి ఎంపిక చేసింది. ఈ వార్త వెలువడగానే ఆమె అభిమానులు ఆనందం వ్యక్తం చేశారు. అయితే, ఆ సమయంలో కేరళలో ఒక వివాహ కార్యక్రమానికి హాజరైన జానకి, ఈ పురస్కారాన్ని స్వీకరించబోనని ప్రకటించి అందరినీ ఆశ్చర్యపరిచారు. "గత 55 ఏళ్లుగా పాడుతున్నాను. నా అభిమానులు నా పాటలను ఎంతగానో ఆదరించారు. వారి ప్రేమ కంటే నాకు పెద్ద పురస్కారం లేదు. ప్రభుత్వం నన్ను గుర్తించినందుకు సంతోషం. కానీ, ఈ అవార్డును నేను స్వీకరించడం లేదు" అని ఆమె మీడియాకు స్పష్టం చేశారు. ప్రభుత్వం తప్పు చేసిందని తాను భావించడం లేదని, వారిపై తనకు ఎలాంటి అసంతృప్తి లేదని కూడా ఆమె వివరించారు.తిరస్కరణ వెనుక అసలు కారణం ఇదే! అభిమానుల ఆదరణే కారణమని తొలుత చెప్పినప్పటికీ, ఈ తిరస్కరణ వెనుక బలమైన కారణం ఉందని తర్వాత స్పష్టమైంది. మరో ఇంటర్వ్యూలో ఆమె తన ఆవేదనను నిర్మొహమాటంగా వెల్లడించారు. ముఖ్యంగా, దక్షిణ భారత కళాకారుల పట్ల కేంద్ర ప్రభుత్వాలు చూపిస్తున్న నిర్లక్ష్యం, గుర్తింపులో జరుగుతున్న తీవ్ర జాప్యంపై ఆమె అసంతృప్తి వ్యక్తం చేశారు. "నాకు 80 ఏళు వస్తున్నాయి. ఇన్నేళ్ల సుదీర్ఘ ప్రస్థానం తర్వాత ఇప్పుడు ఈ పురస్కారం ప్రకటించారు. ఇది చాలా ఆలస్యంగా వచ్చిన గౌరవం. ఉత్తరాది కళాకారులకు తక్కువ వయసులోనే పెద్ద పురస్కారాలు లభిస్తున్నాయి, కానీ దక్షిణాది వారిని గుర్తించడానికి చాలా సమయం తీసుకుంటున్నారు. ఈ ఆలస్యమైన గౌరవాన్ని స్వీకరించాలని నా మనస్సాక్షి అంగీకరించడం లేదు" అని ఆమె పేర్కొన్నారు. ఆ సమయంలో జానకి భారతరత్నకు అర్హురాలని, అందుకే పద్మభూషణ్‌ను వద్దన్నారని కొన్ని కథనాలు కూడా ప్రచారంలోకి వచ్చాయి. అయితే ఈ వ్యాఖ్యలను ఆమె అధికారికంగా ఎప్పుడూ ధ్రువీకరించలేదు. కేవలం పురస్కారం ఆలస్యం కావడమే తన నిరాకరణకు ప్రధాన కారణమని ఆమె స్పష్టం చేశారు. కుటుంబ సభ్యుల మద్దతు జానకి గారి నిర్ణయాన్ని ఆమె కుమారుడు మురళీకృష్ణ కూడా పూర్తిగా సమర్థించారు. ఈ పురస్కారం తన తల్లికి ఎప్పుడో 20, 25 ఏళ్ల క్రితమే రావాల్సిందని ఆయన అభిప్రాయపడ్డారు. అంతేకాకుండా, పురస్కారానికి ఎంపిక చేసిన విషయాన్ని ప్రకటనకు ముందు కనీసం తమ కుటుంబానికి తెలియజేయలేదని, మీడియా ద్వారానే తెలిసిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇంత ఆలస్యంగా వచ్చిన గౌరవాన్ని వద్దనుకోవాలన్నది అమ్మ తీసుకున్న ఆత్మగౌరవంతో కూడిన నిర్ణయమని ఆయన వివరించారు. మొత్తం మీద పద్మభూషణ్ తిరస్కరణ ఘటన ఎస్. జానకి సంగీత ప్రతిభకు మాత్రమే కాదు, ఆమె ఉన్నతమైన వ్యక్తిత్వానికి, కళాకారుల ఆత్మగౌరవం పట్ల ఆమెకున్న నిబద్ధతకు నిలువుటద్దంగా నిలిచింది. కేవలం గాయనిగానే కాకుండా తన విలువల విషయంలో ఎక్కడా రాజీపడని ఒక గొప్ప స్ఫూర్తిప్రదాతగా ఆమె ఎప్పటికీ గుర్తుండిపోతారు.



printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com